Crime News
ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం, ఆగస్టు 18, 2026 | సంపుటి - 20 | సంచిక 320 | వెల - 4రూ | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## బెంగాల్ తారాపీఠ్ హోటల్‌లో మంటలు

### మంటు క్షణాల్లో వ్యాపించడంతో ఏడుగురు మృతి

### నిద్రలో ఉండగా తెల్లవారు జామున ప్రమాదం




కోల్‌కతా : పశ్చిమ బెంగాల్ లోని బీర్‌భూమ్ జిల్లా తారాపీఠ్‌లో ఒక హోటల్‌లో మంటలు చెలరేగడంతో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. సోమవారం తెల్లవారు జామున గ్రౌండ్‌ఫ్లోర్‌లోని హోటల్ రిసెప్షన్‌లో ఈ మంటలు మొదలయ్యాయి. క్షణాల్లోనే భవనమంతా వ్యాపించాయి. అప్పుడు అతిథులంతా నిద్రలో ఉన్నారు. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. ఓ నాలుగు అంతస్తుల హోటల్ భవనంలో

# 22ఎ భూములపై ఆందోళన వద్దు

### అధికారుల తప్పిదం వల్లనే ఇలా జరిగింది

- అందుకు ప్రజలను క్షమాపణలు కోరుతున్నాం
- నిషేధిత జాబితా నుంచి భూములను తొలగిస్తాం
- టోల్‌ఫ్రీ నంబర్ 18005994788కు సంప్రదించాలి
- ప్రజలను ఆఫీసులకు తిప్పే అధికారులపై చర్యలు తీసుకుంటాం
- మీడియా సమావేశంలో రెవెన్యూమంత్రి పొంగులేటి వివరణ



**ప్రైవేటు వ్యక్తుల ఆస్తికి ఆటంకం కలిగించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రైవేటు భూమిని 22ఏలో పెట్టారంటూ మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల నుంచి 750 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో పొంగులేటి మాట్లాడుతూ.. అధికారుల పొరపాటు వల్ల ఇలా జరిగిందన్నారు. 22ఏ భూములపై నాలుగు జిల్లాల్లోని అధికారులతో కలిసి చర్చించాం.**

హైదరాబాద్ : గతంలో ఆ భూములు యూఎల్‌సీ జాబితాలో ఉన్నాయి. నిషేధిత జాబితాను అప్‌డేట్ చేయడంలో పొరపాటు జరిగిందన్నారు. అధికారుల తరఫున క్షమాపణలు కోరుతున్నానని మంత్రి అన్నారు. ప్రైవేట్ ఆస్తుల్ని 22ఏ జాబితా నుంచి త్వరలోనే తొలగిస్తాం. దీనికి సంబంధించి ఫిర్యాదులు ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 1800599 4788కు సంప్రదించా లన్నారు. భూములకు సంబంధించి అన్నీ సక్రమంగా ఉన్నవారు ఆందోళన చెందవద్దని పొంగులేటి అన్నారు. 22ఎ వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షమాపణలు చెప్పారు. దీన్ని బూచిగా చూపి ప్రజలను ఆఫీస్‌ల చుట్టూ తిప్పితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వ్యవహారంలో సత్వర కేసుల పరిష్కారం కోసం ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. జెన్యూన్ కేసుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 18005- 994788కి ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. మేడ్చల్ జిల్లాలో అత్యధికంగా 511 అప్లికేషన్లు, రంగారెడ్డి జిల్లాలో 146 అప్లికేషన్లు వచ్చాయి.

తరువాయి 2లో



## ఎన్‌టిఏ తప్పులకు విద్యార్థుల మూల్యం

### సోషియాలజీ, ఇంగ్లీష్ పరీక్షల రద్దు దారుణం

### మండిపడ్డ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తీరుపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు ఆగ్రహం వ్యక్తం చేశారు. యూజీసీ-నెట్ పరీక్షలో సోషియాలజీ, ఇంగ్లిష్, కామర్స్ పరీక్షలను రద్దు చేసి సెప్టెంబర్‌లో మళ్లీ నిర్వహించాలని ఎన్‌టీఏ నిర్ణయించడంపై రాహుల్ గాంధీ ఫైర్ అయ్యారు. ఎన్‌టీఏ తప్పులకు వేలాది మంది విద్యార్థులు మూల్యం చెల్లించాల్సి వస్తోందని విమర్శించారు. ఎక్స్ వేదికగా స్పందించిన రాహుల్ గాంధీ.. 'మోదీజీ.. మీ ఎన్‌టీఏ ఏం చేసిందో చూడండి. జూన్ 22 నుంచి 30 వరకు సోషియాలజీ, ఇంగ్లిష్, కామర్స్ యూజీసీ-నెట్ పరీక్షలు జరిగాయి. దాదాపు రెండు నెలల తర్వాత ప్రశ్నపత్రాల్లో లోపాలు, గత ప్రశ్నల పునరావృతం కారణంగా ఈ మూడు పరీక్షలను ఎన్‌టీఏ రద్దు చేసింది. ఎన్‌టీఏ నిర్ణయం వల్ల ఏళ్ల తరబడి పరీక్షకు సిద్ధమైన

2లో




## తెలంగాణలో సర్ జాబితా విడుదల

### 78.30 శాతం ఎన్యూమరేషన్ పత్రాలు స్వీకరణ

- 2.73 శాతం మంది చనిపోయినవారిగా గుర్తింపు
- సుమారు 60 లక్షల మంది అనామలీస్ ఓటర్లు
- ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాల స్వీకరణ
- అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను విడుదల

హైదరాబాద్ : తెలంగాణలో రాష్ట్ర ఎన్నికల సంఘం సర్ ముసాయిదా ఓటర్ల జాబి తాను విడుదల చేసింది. సర్ ప్రక్రియలో మొదటి భాగం పూర్తయిం దని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 78.30 శాతం ఎన్యూమ రేషన్ పత్రాలు అందినట్లు తెలిపారు. 2.73 శాతం మంది చనిపోయినవారిగా గుర్తించినట్లు సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. మరోవైపు సుమారు 60 లక్షల మంది అనామలీస్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే 32 లక్షల మంది ఓటర్లు మ్యాపింగ్ చేసుకోలేదని గుర్తించారు.

తరువాయి 2లో



## ఇక మండలస్థాయిలోనే ప్రజావాణి ఫిర్యాదులు

### గోవిందరావుపేటలో ప్రారంభించిన సీతక్క

ములుగు : ప్రజల సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని గోవిందరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మంత్రి సీతక్క సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. గతంలో ప్రజలు తమ సమస్య లను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రతి సోమవారం ములుగు జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేదని మంత్రి తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి మండల కేంద్రంలో ప్రతి సోమవారం ప్రజావాణి

తరువాయి 2లో

## డబ్బులు దండుకోవడానికే నిషేధిత జాబితా

- ప్రజల్లో గందరగోళం రేపిన 22ఎ జాబితా
- సీలింగ్ చట్టం ఎత్తేశాక మళ్లీ ఎందుకొచ్చింది
- సిఎం రేవంత్ ఇల్లు జాబితాలో వచ్చాకనే చురుకు
- పాలనపై పట్టు లేదనడానికి ఇదే పెద్ద నిదర్శనం
- మీడియా సమావేశంలో ప్రభుత్వ తీరుపై హరీష్ ఆగ్రహం

హైదరాబాద్ : రాష్ట్రంలో 22ఎ సెక్షన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా భూములను నిషేధిత జాబితాలో పెట్టి ప్రజలను తీవ్ర గందరగోళానికి, అయోమయానికి గురిచేస్తోందని.. బిఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే హరీష్ రావు ఆరో పించారు. ఎవరి భూమి 22ఎలో ఉందో, ఎవరిది లేదో తెలియక రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారని మాజీ హరీశ్ రావు తెలిపారు. తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా 1999లోనే అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని రద్దు చేశారు. మన రాష్ట్రంలో 2008లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆ చట్టాన్ని పూర్తిగా ఎత్తేశారు. కానీ సీలింగ్ పరిధి నుంచి బయటపడి, క్లియర్ అయిన భూములను కూడా

2లో



## డీఎస్సీ నియామకాల్లో డీవియేషన్ లేదు

### నియామక ప్రక్రియ వివరాలన్నీ ఆన్ లైన్‌లోనే

- ఒడిశా కూలీలు, 90 ఏళ్ల జగన్ జెన్జీలతో ఫేక్ ప్రదర్శనలు
- ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని వైసీపికి సవాల్
- మెగా డీఎస్సీ నియామకాలపై సీఎం చంద్రబాబు ప్రసంగం



అమరావతి : మెగా డీఎస్సీ నియామకాల్లో ఎక్కడా డీవియేషన్ లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నియా మక ప్రక్రియకు సంబంధించిన వివరాలన్నీ పారదర్శకంగా ఆన్ లైన్‌లోనే ఉంచామన్నారు. వైసీపీ నేతలు హిట్ అండ్ రన్ చర్యలతో దీనిపై దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం ఆక్షేపించారు. డీఎస్సీ నియామకాల అంశంపై శాసనసభలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "మంచి విద్య, నైపుణ్యాలు అందిస్తే అత్యుత్తమ మానవ వనరులుగా విద్యార్థులు తయారవుతారని మేం విశ్వసించాం.

తరువాయి 2లో

## రూ.500 కోట్లతో ఎంజేపీలకు శాశ్వత భవనాలు

- 6 బాలికల బీసీ గురుకులాలను జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్
- బీసీ బాలికల డ్రాపౌట్ల నివారణే లక్ష్యంగా అప్ గ్రేడ్
- కొత్తగా 10 బీసీ గురుకులాలు ఏర్పాటు
- సీఎస్ఆర్, డీఎంఎఫ్ ఫండ్స్ తో బీసీ హాస్టళ్ల అభివృద్ధి
- శిథిలమైన హాస్టళ్లను వేరే భవనాల్లో షిఫ్ట్ చేస్తున్నాం : మంత్రి సవిత



# బెంగాల్ తారాపీఠ్ హోటల్‌లో మంటలు

ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగి ఏడుగురు సజీవ దహనం కాగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈరోజు తెల్లవారుజామున సుమారు 4 గంటల ప్రాంతంలో హోటల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఏసీ యూనిట్లలో సాంకేతిక లోపం కారణంగా మంటలు వ్యాపించాయి. భారీగా మంటలు చెలరేగడంతో గ్రౌండ్ ఎ÷–లోర్ మొత్తం క్షణాల్లోనే పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న సహాయక బృందాలు.. స్థానికులతో కలిసి రక్షణ చర్యలు చేపట్టారు. ÷ర్ ఇంజిన్లతో మంటలను అదుపు చేసి మృతులను, గాయపడిన వారిని రాంపూర్‌హాట్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, బాధితులంతా ప్రసిద్ధ కాళీ ఆలయాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులుగా తెలుస్తోంది. అగ్నిప్రమాద ఘటనపై కోల్‌కతాకు చెందిన ఓ బాధిత మహిళ అతిథి స్పందించారు. హోటల్ మొత్తం పొగతో నిండిపోయిందని, దాని వల్ల చాలా మంది తప్పించుకోలేక పోయారని తెలిపారు. అలాగే, పలువురు శ్వాస తీసుకోవడంలోనూ ఇబ్బంది పడ్డారని వెల్లడించారు. బయటకు వచ్చేందుకు దారీ కనిపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు, ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హోటల్‌లో కనీస అగ్నిమాపక భద్రతా చర్యలు లేవని ప్రాథమిక దర్యాప్తులో తేల్చారు. ÷ర్ అలారం కూడా పనిచేయలేదని పేర్కొన్నారు. బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఇక మండలస్థాయిలోనే ప్రజావాణి ఫిర్యాదులు

కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇకపై గోవిందరావుపేట మండల ప్రజలు సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానిక అధికారులకు దరఖాస్తులు అందజేయవచ్చని తెలిపారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల సమస్యలను స్వీకరించి, పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని మంత్రి సీతక్క సూచించారు. ఎమ్మార్వో సృజన్‌కుమార్, ఎంపీడీవో వరుణ్‌కుమార్‌లు ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో సృజన్‌కుమార్, ఎంపీడీవో వరుణ్‌కుమార్, వ్యవసాయ అధికారి జితేందర్, మండల విద్యాధికారి దివాకర్, మార్కెట్ చైర్మన్ కళ్యాణి, గ్రంథాలయ చైర్మన్ రవిచందర్, గోవిందరావుపేట మండల సహకార సంఘం చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, పస్రా సర్పంచ్ సుమలతతో పాటు వివిధ శాఖల అధికారులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# బీహార్ ఆలయ తొక్కిసలాట ఘటన

### తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ఆగస్ట్17 : బిహార్ లఖిసరాయ్‌లోని అశోక్ ధామ్ ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతికి గురయ్యారు. తొక్కిసలాటలో ఏడుగురు మృతి చెందడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని పోస్టు చేశారు. బిహార్‌లోని లఖిసరాయ్‌లో జరిగిన తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసింది. ఈ దుఃఖ సమయంలో మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను. బాధితులకు స్థానిక యంత్రాంగం సహాయం అందిస్తోంది' అని ప్రధాని మోదీ అన్నారు. మరోవైపు, బాధితులకు బిహార్ ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదం గురించిన వివరాలను లఖిసరాయ్ జిల్లా మేజిస్ట్రేట్ శైలేంద్ర కుమార్ వెల్లడించారు. శ్రావణ మాసం సందర్భంగా జలాభిషేకం చేసేందుకు వేలాది మంది భక్తులు అశోక్ ధామ్ ఆలయానికి చేరుకున్నట్లు తెలిపారు. దర్శనం కోసం మహిళలు, పురుషులు రెండు క్యూ లైన్లలో నిలబడి ఉండగా.. పురుషుల క్యూ లైన్‌కు సమీపంలో విద్యుత్ స్తంభం అకస్మాత్తుగా కూలిపోయిందన్నారు. స్తంభానికి ఉన్నది కేబుల్ వైర్ అయినప్పటికీ.. విద్యుత్ వైర్ అనే పుకారు క్షణాల్లో వ్యాపించిందని పేర్కొన్నారు. దీంతో తొక్కిసలాట జరిగిందని తెలిపారు. రెండు నిమిషాల వ్యవధిలో ఏడుగురు మృతి చెందగా.. దాదాపు 12 మందికి పైగా గాయపడినట్లు జిల్లా మేజిస్ట్రేట్ పేర్కొన్నారు. బాధితులను వెంటనే చికిత్స నిమిత్తం సదర్ ఆస్పత్రికి తరలించినట్లు వెల్లడించారు. మృతులు, గాయపడిన వారి వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు.

# సుప్రీంలో రాహుల్‌కు ఊరట

### ఆదాయిని మించిన ఆస్తుల కేసులో విచారణ నిలిపివేత

న్యూఢిల్లీ,ఆగస్ట్17 : కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంపై అలహాబాద్ హైకోర్టులో కొనసాగుతున్న విచారణను తదుపరి ఆదేశాలు వచ్చే వరకు నిలిపివేయాలని ఆదేశించింది. అలాగే ఈ కేసులో సీబీఐ, ఈడీ ఎలాంటి నివేదికను ప్రస్తుతం అలహాబాద్ హైకోర్టుకు సమర్పించకూడదని స్పష్టం చేసింది. రరాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జాయ్‌మాల్య బాగ్చి, వి. మోహనాలతో కూడిన ధర్మాసనం విచారించింది. అలహాబాద్ హైకోర్టు ఇప్పటికే ఈ కేసులో తదుపరి విచారణను ఆగస్టు 20న చేపట్టనుంది. అయితే హైకోర్టు విచారణను తదుపరి ఆదేశాల వరకు వాయిదా వేయాలని తాజాగా సుప్రీంకోర్టు ఆదేశించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తమ దర్యాప్తు లేదా పరిశీలనకు సంబంధించిన ఎలాంటి నివేదికను హైకోర్టుకు సమర్పించకుండదని పేర్కొంది. రాహుల్ గాంధీ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారని కర్ణాటకకు చెందిన బీజేపీ కార్యకర్త విఘ్నేశ్ శిశిర్ చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈ వ్యవహారం అలహాబాద్ హైకోర్టుకు వెళ్లింది. రాహుల్ గాంధీ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలను పరిశీలించాలని సీబీఐ, ఈడీకి హైకోర్టు గతంలో సూచించింది. ఈ ఆదేశాలను రాహుల్ గాంధీ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అంతేకాకుండా ఈ కేసు విచారణను అలహాబాద్ హైకోర్టు నుంచి ఢిల్లీ హైకోర్టుకు బదిలీ చేయాలని ప్రత్యేక పిటిషన్ కూడా దాఖలు చేశారు.

నాలుగురోజుల పాటు ఎపి అసెంబ్లీ సమావేశాలు

# 19న గ్రూప్-1 అక్రమాలపై చర్చ

అమరావతి,ఆగస్ట్17 : నాలుగు రోజుల పాటు ఏపీ అసెంబ్లీ సమావేశాలను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. సోమవారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశం జరిగింది. ఇందులో సమావేశాల షెడ్యూల్‌ను ఖరారు చేశారు. మంగళవారం బీసీ రిజర్వేషన్ నివేదిక ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. మొత్తం 9 ఆర్డినెన్స్‌లను బిల్లుల రూపంలో ప్రవేశపెట్టాలని బీఏసీలో తీర్మానించారు. 19న గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్ 1పై అసెంబ్లీలో చర్చ పెట్టాలని బీఏసీలో నిశ్చయించారు. సమయంతో సంబంధం లేకుండా అన్ని అంశాలపై పూర్తి స్థాయిలో చర్చ జరపాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి సీఎం చంద్రబాబు, మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, చీఫ్ విప్ ఆంజనేయులు హాజరయ్యారు.

# 22ఎ భూములపై ఆందోళన వద్దు

హైదరాబాద్‌లో 49, సంగారెడ్డిలో 38 అప్లికేషన్లు వచ్చాయి. ప్రైవేటు భూమిని 22-ఎ కింద పెట్టారని 757 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇవన్నీ 22-ఎ జాబితాలోకి ఎందుకు వచ్చాయనే అంశంపై చర్చించాం. ప్రైవేటు ఆస్తుల యజమానులను ఇబ్బందిపెట్టాలనే ఉద్దేశం మాకు లేదు. గ్రౌండ్ రియాలిటీ ఎలా ఉందనే అంశంపై సమీక్షించాం. న్యాయంగా ఉన్నవాటిని త్వరలోనే నిషేధిత జాబితా నుంచి తొలగిస్తాం'.. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు. కోర్టులకు వెళ్లాల్సిన పనిలేదు. అధికారులకు అప్లికేషన్స్ ఇస్తే చాలని మంత్రి వివరించారు. న్యాయబద్ధమైన మీ ఆస్తులకు తొందరగా క్లియరెన్స్ అభిస్తుంది. ప్రజలు ఆందోళన చెందవద్దు. కొన్ని ప్రాంతాల్లో అధికారుల తప్పిదాలను గుర్తించాం. కోర్టు ఆదేశాలను ఆన్‌లైన్‌లో సబ్‌మిట్ చేయకపోవడం వల్లే సమస్య ఏర్పడింది. అధికారుల తప్పిదాలను సవరణ చేస్తున్నాం. నిజమైన కేసులు త్వరలోనే పరిష్కారం అవుతాయని అన్నారు.

# ఎన్‌టిఎ తప్పులకు విద్యార్థుల మూల్యం

వేలాది మంది అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేసుకోవడం, ఫీజులు చెల్లించడం, దూర ప్రాంతాల్లోని పరీక్ష కేంద్రాలకు ప్రయాణించాల్సి వస్తోంది. తప్పు చేసింది ఎన్‌టీఏ.. కానీ, శిక్ష అనుభవించేది మాత్రం విద్యార్థులా?' అని రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పరీక్షా వ్యవస్థ విద్యార్థులను దోపిడీ చేసే వ్యవస్థగా మారిందని రాహుల్ ఆరోపించారు. దేశంలో సరైన పరీక్షా వ్యవస్థ లేదంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను కోటా, డెహ్రాడూన్, ప్రయాగ్‌రాజ్‌లలో ఇదే విషయాన్ని ప్రస్తావించానన్నారు. 'ఇది విద్యా వ్యవస్థ కాదు.. డబ్బు, కాలం, మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసాన్ని తీసుకుని చివరికి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వని వ్యవస్థగా మారింది' అని రాహుల్ విమర్శలు గుప్పించారు. యూజీసీ-నెట్ ప్రశ్నపత్రాలు పరీక్షకు ముందే లీకయ్యాయా? అని రాహుల్ గాంధీ సందేహం వ్యక్తం చేశారు. ఈ ప్రశ్నకు ఎన్‌టీఏ ఎందుకు సమాధానం చెప్పడం లేదని ప్రశ్నించారాయన. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా మొదటి అడుగు మాత్రమేనన్న రాహుల్ గాంధీ.. ఎన్‌టీఏ అధికారులపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 'సెప్టెంబర్‌లో మళ్లీ పరీక్ష రాయనున్న ప్రతి విద్యార్థికి చెబుతున్నా.. మీరు సమస్య కాదు. పరీక్షను నిర్వహించలేని వ్యవస్థను ప్రధాని మోదీ ప్రభుత్వం నిర్మించింది. ఆ వ్యవస్థ చేసిన తప్పులకు ఇప్పుడు విద్యార్థులనే బాధ్యులుగా చేస్తోంది. మీ విలువైన సంవత్సరాలు వృథా అవుతున్నాయి. దీనిపై మోదీ సమాధానం చెప్పే వరకు మేము ప్రశ్నిస్తూనే ఉంటాం' అని రాహుల్ గాంధీ అన్నారు.

# డీఎస్సీ నియామకాల్లో డీవియేషన్ లేదు

దానికి అనుగుణంగానే చర్యలు తీసుకున్నాం. ఐటీని ప్రోత్సహించటం ద్వారా టెక్నాలజీలో ప్రపంచంలోనే అత్యుత్తమ మానవ వనరుల్ని తయారు చేశాం. విద్య రంగాన్ని తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రోత్సహించింది. రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా నాడు ఎన్టీఆర్ సంస్కరణలు తెచ్చారు. మహిళలకు ఉన్నత విద్యావకాశాలు కల్పించేందుకు మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేసింది మొదట ఎన్టీఆరే. నేను సీఎం అయిన తొలినాళ్లలోనే ఉమ్మడి రాష్ట్రంలో పాఠశాల లేకపోవటంపై తక్షణ చర్యలు తీసుకున్నాం. ప్రతీ కిలోమీటరుకు ఓ ప్రాథమిక పాఠశాల, ప్రతీ మండలానికి ఓ జూనియర్ కాలేజి, ఇంజనీరింగ్ కాలేజీ, జిల్లాకు మెడికల్ కాలేజిని ఏర్పాటు చేశాం. విద్యా ప్రమాణాలు పెంచితేనే అభివృద్ధి సాధ్యం అవుతుంది. ఉపాధ్యాయుల నియామకాలు చేయని 2019-24 మధ్య ఉన్న పాలకులు విద్యారంగంపై డబ్బాలు కొట్టుకున్నారు. ఇప్పటి వరకూ 14 డీఎస్సీలు జరిగితే, టీడీపీ, ఎన్డీయే హయాంలో 11 డీఎస్సీల ద్వారా ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాం. ఇంత వరకూ అవినీతి జరిగిందని ఒక్కరు కూడా ఫిర్యాదు చేయలేదు. పాఠశాలలకు విద్యార్థుల హాజరు పెంచాలనే లక్ష్యంతో గతంలో డ్రై రేషన్ కూడా అందించాం. మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా రాష్ట్రంలో నాడు టీడీపీనే ప్రవేశపెట్టింది. ఇంటర్ విద్య వరకూ ఈ పథకాన్ని విస్తరించాం. మహిళలకు విద్యలో కూడా రిజర్వేషన్ కల్పించేలా నిర్ణయం తీసుకున్నాం. ఉపాధ్యాయుల బదిలీని పారదర్శకంగా చేసేందుకు ప్రత్యేకంగా ఓ చట్టమే తీసుకువచ్చాం. గడచిన 30 ఏళ్లుగా విద్యారంగంలో వినూత్న సంస్కరణల ద్వారా మార్పులు తెచ్చాం. ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్లలో ఐఐటీ, ఐఐఎం లాంటి విద్యా సంస్థలు సహా పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నాం. 2019-24 మధ్య 10-12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్లకు రావటం మానేశారు. అందుకే తల్లికి వందనం పేరిట పిల్లలందరికీ ఆర్థికసాయం అందించేలా మేం నిర్ణయం తీసుకుని అమలు చేశాం. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంచటంతో 1 లక్ష మందికి పైగా విద్యార్థులు ప్రైవేటు స్కూళ్ల నుంచి ప్రభుత్వ స్కూళ్లకు వచ్చారు. "అని ముఖ్యమంత్రి అన్నారు. డీఎస్సీ నియామక ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే "గత పాలకులు 5 ఏళ్ల పాటు ఒక్క టీచర్ నియామకాన్ని కూడా చేపట్టలేదు. మేం అధికారంలోకి వస్తూనే తొలి సంతకం చేసి మెగా డీఎస్సీతో 15,941 ఉద్యోగాలను భర్తీ చేశాం. కేవలం 148 రోజుల్లోనే ప్రక్రియ అంతా పారదర్శకంగా పూర్తి చేసి నియామకాలు పూర్తి చేశాం. టెట్, డీఎస్సీ నోటిఫికేషన్లు సహా హారిజాంటల్, వర్టికల్ రిజర్వేషన్ల ప్రక్రియను కట్టుదిట్టంగా చేపట్టాం. 13 సబ్జెక్టుల్లో 42 వేల ప్రశ్నల్ని ఎంపిక చేసి అత్యుత్తమ విధానంలో పరీక్ష నిర్వహించాం. 154 సెంటర్లలో పరీక్షలు సీబీటీ విధానంలో చేపట్టి ఫలితాలను కూడా పారదర్శకంగా విడుదల చేశాం. పూర్తి ప్రతిభ ప్రకారం 15,941 మందిని ఎంపిక చేసి నియామకాలు చేశాం. జోనల్, రాష్ట్రస్థాయి కమిటీతో పాటు అప్పిలేట్ అథారిటినీ కూడా పెట్టి ఫిర్యాదులను పరిష్కరించాం. స్పోర్ట్స్ కోటా కింద కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నిబంధనల్నే అమలు చేశాం. ఉద్యోగాలు వచ్చిన వారంతా అత్యుత్తమ ప్రతిభ కలిగిన వ్యక్తులు, ఎంతో కష్టపడి ఉద్యోగం సంపాదించుకున్నారు. మెగా డీఎస్సీ ద్వారా తమ కష్టానికి ఫలితం దక్కిందని టీచర్లు చెప్పారు. మెరిట్ కమ్ రోస్టర్ విధానంలోనే రిజల్ట్స్ ఇచ్చాం. ఎంపిక ప్రక్రియ అంతా ఆన్ లైన్‌లోనే ఉంది. ఇంతకంటే పారదర్శకత ఎక్కడ ఉంటుంది.? ప్రభుత్వంలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన ఓ ఐఏఎస్ అధికారి, ఓ మాజీ మంత్రి ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. నోటిఫికేషన్‌లో నియామక ప్రక్రియలో ఒక్క డీవియేషన్ కూడా లేదు. లిటిగెంట్ పార్టీకి చెందిన వ్యక్తులు వందల కేసులు వేసి అడ్డంకులు సృష్టించారు. అధికారికంగా వివరణ ఇచ్చినా రోజుకో కుట్ర చేస్తూనే ఉన్నారు. డీఎస్సీపై గొడ్డలిపార్టీ ఒడిశా కూలీలతో ,90 ఏళ్ల జగన్ జెన్ జీ వ్యక్తులతో ధర్నాలు చేయించింది. ఈ ఆరోపణల్ని ఇక సహించలేక ఇప్పుడు టీచర్లే రోడ్డుపైకి వచ్చారు. మొన్న కర్నూలులో, నిన్న విజయవాడలో పెద్ద ఎత్తున టీచర్లు ఆందోళన చేశారు. పిల్లలకు పాఠాలు చెబుతాం, ప్రతిభను కించ పరిస్తే గుణపాఠం కూడా చెబుతామని వారు నినదించారు"అని ముఖ్యమంత్రి అన్నారు. అసెంబ్లీకి రాకుండా పబ్జీలు" మా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీ, కుట్రలు చేసే పార్టీలకు, వ్యక్తులకు కాదు. ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని సవాల్ విసురుతున్నాను. అసెంబ్లీకి వస్తే అడ్డంగా దొరికిపోతారనే వాళ్లు రావటం లేదు. రోడ్డుపై హిట్ అండ్ రన్ తరహాలో వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో ఏ కుట్రలూ పనిచేయవని డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించిన వారికి చెబుతున్నాను. పూర్తి పారదర్శకతతో బాధ్యతతో, పూర్తి జవాబు దారీతనంతో నియామకాలు జరిగాయి. విద్యావిధానంలో సంస్కరణలతో పాటు పరీక్షల్లోనూ మరింత పారదర్శకత తీసుకువస్తాం. సిగ్గులేని ఆ పార్టీ అసెంబ్లీకి రాకుండా బయట పబ్జీలు ఆడుకుంటున్నారు. బాధ్యత కలిగిన వ్యక్తులు శాసనసభకు వచ్చి డిమాండ్ చేయాలి. రెండున్నర ఏళ్ల నుంచి అసెంబ్లీకి రాని పార్టీని చూడటం నా జీవితంలో ఇదే తొలిసారి. అసెంబ్లీకి రాకుండానే జీతాలు, ప్రివిలేజెస్ తీసుకుంటున్నారు. అనే నేనుగా నాకు ప్రజలపై పూర్తి బాధ్యత ఉంది. వారికి ఏముందో ప్రజలే చెప్పాలి."అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు

# రూ.500 కోట్లతో ఎంజేపీలకు శాశ్వత భవనాలు

అమరావతి : రూ.500 కోట్ల సాస్కి నిధులతో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మించాలని నిర్ణయించామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, మరమ్మతులకు నిధులు కేటాయించామని తెలిపారు. వర్షా కాల అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మొదటిరోజు సోమవారం శాసనసభలో ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి సవిత సమాధానాలిచ్చారు. నాణ్యమైన విద్యను అందిస్తున్న బీసీ గురుకులాలకు విపరీతమైన డిమాండ్ ఉందన్నారు. రూ.500 కోట్ల సాస్కి నిధులతో ఎంజేపీ బీసీ గురుకులాల భవనాలు నిర్మించాలని నిర్ణయించామన్నారు. ఈ ఏడాది కొత్తగా 10 బీసీ గురుకులాలు స్థాపించామని, వాటిలో 5 రాయలసీమలో, మరో 5 ఉత్తరాంధ్రలో నెలకొల్పామని తెలిపారు. ఆరు బీసీ బాలికల గురుకులాలను జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేశామన్నారు. బీసీ బాలికల డ్రాపౌట్ల నివారణకు జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేశామన్నారు. 50 మంది విద్యార్థుల కంటే తక్కువగా ఉన్న బీసీ హాస్టళ్లను గురుకులాల్లో విలీనం చేస్తున్నామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తరవాత ఏపీలో 32 బీసీ గురుకులాలు మాత్రం ఉన్నాయని, 2014-19 మధ్య 75 బీసీ గురుకులాలను సీఎం చంద్రబాబు ఏర్పాటు చేశారని మంత్రి సవిత గుర్తు చేశారు. వాటిలో 25 ఎంజేపీలకు శాశ్వత భవనాల కోసం రూ.40 కోట్లను ఆనాడు మంజూరుచేయగా, 70 నుంచి 80 శాతం మేర పనులు సైతం పూర్తయ్యాయని అన్నారు. తరవాత వచ్చిన ప్రభుత్వం బీసీ గురుకులాలను పట్టించుకోకుండా గాలి కొదిలేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అసంపూర్తి గా నిలిచిపోయిన భవనాలకు నిధులు మంజూరు చేసిందన్నారు.గోనబావి, మడకశిర, రొద్దం, పులివెందుల సహా పలు ప్రాంతాల్లో ఉన్న గురుకులాల పనులు పున:ప్రారంభించామని, త్వరలోనే వాటిని పూర్తి చేసి బీసీ బిడ్డలకు అంకితం చేస్తామని తెలిపారు. బీసీ హాస్టళ్లలో 90,676 మంది విద్యార్థులు చదువుతున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే హాస్టళ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి సవిత తెలిపారు. సీఎస్ఆర్, డిస్ట్రిక్ మినరల్ ఫండ్స్ ద్వారా హాస్టళ్ల మరమ్మతులు చేపట్టామన్నారు. పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న హాస్టళ్లను వేరే భవనాల్లోకి షిఫ్ట్ చేశామన్నారు. మరికొన్నింటిని గుర్తించామని, వాటిని కూడా త్వరలో షిఫ్ట్ చేస్తామని తెలిపారు. హాస్టళ్లలో మౌలిక వసతులకు అధిక ప్రాధాన్య ఇస్తున్నామని, సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు, ఇనర్వర్టర్లు, దోమ తెరలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎఫ్ఆర్ఎస్ విధానం ప్రవేశపెట్టి వార్డెన్లు, విద్యార్థుల హాజరు శాతాన్ని మెరుగు పరిచామన్నారు. హాస్టళ్లలో పారిశుధ్య నిర్వహణకు 1,291 మంది పారిశుధ్య సిబ్బందిని, 142 మంది కుక్, కమాటీలను నియమించామని తెలిపారు. 2026-27 బడ్జెట్ లో హాస్టళ్ల మరమ్మతులకు రూ.20 కోట్లు కేటాయించామన్నారు. 2019-24 మధ్య ఆనాటి ప్రభుత్వం హాస్టళ్ల కనీస మరమ్మతులకు, వసతులకు నిధులు కూడా కల్పించలేదని మంత్రి సవిత తెలిపారు. రూ,.9.75 కోట్లతో భీమిలి బీసీ గురుకుల పాఠశాలకు అదనపు భవనం నిర్మిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. ఈ భవనానికి సంబంధించి అంచనాలు కూడా ఇప్పటికే రూపొందించామని, అనుమతులు రాగానే నిర్మాణం ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలో భీమిలి ఎంజేపీ సహా 70 నుంచి 80 శాతం మేర అసంపూర్తి గా నిలిచిపోయిన ఎంజేపీ భవనాల నిర్మాణాల పూర్తికి కూటమి ప్రభుత్వం రూ.80 కోట్లు కేటాయించిందన్నారు. ఆరు నెలల్లో ఈ ఎంజేపీ భవనాలను బీసీ బిడ్డలకు అంకితం చేస్తామని మంత్రి సవిత తెలిపారు.

# దృష్టి మళ్లించి బంగారు ఆభరణాల చోరీ

### దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా గుట్టురట్టు

### ఆరుగురు నిందితుల అరెస్ట్..భారీగా ఆభరణాలు స్వాధీనం

హైదరాబాద్,ఆగస్ట్17 : హైదరాబాద్ నగరంలో గత కొంత కాలంగా అమాయకుల దృష్టి మళ్లించి బంగారు ఆభరణాల చోరీలకు పాల్పడుతున్న ముఠా గుట్టును లంగర్‌హౌస్ పోలీసులు ఛేదించారు. ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి నుంచి భారీగా బంగారు ఆభరణాలు, నగదు, వాహనాలు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిందితులు అమాయకులను టా÷–గ్గ్÷ట్ చేసుకొని వారి దృష్టిని మళ్లించి విలువైన వస్తువులు, బంగారు ఆభరణాలను అపహరిస్తున్నారు. వరుసగా జరుగుతున్న చోరీలపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. సీసీటీవీ టీవీ ఫుటేజీలను పరిశీలించి, నిందితుల కదలికలను గుర్తించారు. ఆధారాలను సేకరించిన అనంతరం ఆరుగురిని అదుపులోకి తీసుకుని విచారించగా.. దృష్టి మళ్లించి చోరీలకు పాల్పడినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో సయ్యద్ అసద్, ఒమర్ ఖాన్, సయ్యద్ మొయిన్, అజర్ హుస్సేన్, మహ్మద్ ఇబ్రహీం, సయ్యద్ అబ్దుల్ మజీద్ ఉన్నారు. అరెస్టైన నిందితుల నుంచి మొత్తం 13.5 తులాల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో నాలుగు బంగారు గాజులు, మూడు బంగారు గొలుసులు, ఒక లాకెట్, మూడు ఉంగరాలు ఉన్నాయి. వీటితో పాటు రూ.7.40 లక్షల నగదును కూడా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. చోరీలకు ఉపయోగించినట్లు అనుమానిస్తున్న ఆటో, ఒక ద్విచక్ర వాహనం, ఆరు సెల్‌ఫోన్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టైన నిందితుల్లో కొందరిపై గతంలోనే వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో షీటర్ కేసులు ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది

# డబ్బులు దండుకోవడానికే నిషేధిత జాబితా

ఈ ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ తీసుకొచ్చి సీలింగ్ యాక్ట్ కింద 22ఎలో పెట్టడం ఏ రకమైన న్యాయం..ఈ ప్రభుత్వానికి కనీస అవగాహన, పాలనపై పట్టు లేదనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఏకంగా ఎయిర్‌పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు లాంటి ప్రభుత్వ భూములను కూడా 22ఎ నిషేధిత జాబితాలో పెట్టారంటే ఈ అధికారుల పనితీరు ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు. హైదరాబాద్ నగరంలో లక్షలాది ప్రాపర్టీలను రాత్రికి రాత్రి ప్రొహిబిషన్ లిస్ట్‌లో చేర్చారు. శ్రీనగర్ కాలనీ సర్వే నంబర్ 8, 9లలో గత 20 ఏళ్లుగా ఇళ్లు కట్టుకుని ప్రశాంతంగా నివసిస్తున్న ప్రజల ప్రాపర్టీలను కూడా ఇప్పుడు 22ఎలో పెట్టడం దుర్మార్గం. 30 ఏళ్ల క్రితం కొనుక్కున్న అపార్ట్‌మెంట్ ఎ÷–లాట్లను కూడా నిషేధిత జాబితాలో పెడితే ఆ ప్రజలు ఇప్పుడు ఎక్కడికి పోవాలని హరీశ్ రావు ప్రశ్నించారు. తమ ప్రాపర్టీ 22ంలో ఉందన్న విషయం చాలామంది సామాన్యులకు తెలియడం లేదు. తీరా రిజిస్ట్రేషన్ కోసం చలాన్లు కట్టి, డబ్బులు చెల్లించిన తర్వాత.. చివర్లో మీ భూమి 22ఎ లో ఉందని చెప్పి రిజిస్ట్రేషన్ ఆపేస్తున్నారు. పైగా రిజిస్ట్రేషన్ కోసం కట్టిన చలాన్ డబ్బులు కూడా వాపస్ ఇవ్వకుండా ప్రభుత్వం ప్రజల సొమ్మును నిలువునా దోచుకుంటోందని మండిపడ్డారు. గతంలో ప్రభుత్వం నుంచి అధికారికంగా ఔక్షఅ వచ్చిన భూములకు బ్యాంకులు కూడా లోన్లు ఇచ్చాయి. ఇప్పుడు అవే భూములను తీసుకొచ్చి 22ఎ లో పెట్టడంతో అటు ప్రజలు, ఇటు బ్యాంకులు ఇద్దరూ ఆగం అవుతున్నారు. బంజారాహిల్స్ హౌసింగ్ సొసైటీ లాంటి ప్రాంతాలను సైతం ప్రొహిబిషన్ లో పెట్టారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు హరీశ్ రావు. 22ఎ అనేది ఈ ప్రభుత్వానికి ప్రజలను అడ్డగోలుగా దోచుకునే ఒక ఆయుధంగా మారిందన్నారు. రెవెన్యూ శాఖలో ఏ పని కావాలన్నా, 22ం నుంచి భూమిని బయటకు తీయాలన్నా 30 శాతం కమీషన్ ఇవ్వాలనేది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. 30 శాతం కమీషన్ లేనిదే రెవెన్యూ శాఖలో ఒక్క ÷ల్ కూడా కదలడం లేదు. చివరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు కూడా 22ఎ ప్రొహిబిషన్ లిస్ట్‌లో ఉందంటే ఆశ్చర్యం కలుగుతోంది. తన సొంత ఇంటికి సెగ తగిలే సరికి ప్రభుత్వంలో హడావిడి మొదలైందన్నారు హరీశ్ రావు. మీకు చురుకు తగిలితేనే కానీ సామాన్యుల బాధలు పట్టవా.. ? స్వయంగా ముఖ్యమంత్రి పరిస్థితే ఇలా ఉంటే, ఇక రాష్ట్రంలో సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి..? వాళ్ల గోడు ఎవరు వినాలి. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉంది ఈ ప్రభుత్వ తీరని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. ముందు అడ్డగోలుగా భూములను 22ఎలో వేయడం, ఆ తర్వాత దాన్ని సరిచేయడానికి జీవోలు తెస్తాం, రివ్యూలు చేస్తాం అని డ్రామాలు ఆడటం ఎందుకు.. తప్పు జరిగినప్పుడు తక్షణమే ఆ భూములను 22ం నుంచి తొలగించాలి కానీ.. ఈ రివ్యూల పేరుతో కాలయాపన చేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏంటి..? కమీషన్ల కోసమేనా..? అసలు ఈ ప్రాపర్టీలను అందులో ఎవరు పెట్టారు? కమీషన్లు తీసుకుని ఎవరు తొలగిస్తున్నారు..? దీనిపై తక్షణమే విచారణ జరగాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 7, 2023 నుంచి భూములను ప్రొహిబిషన్ లిస్ట్ లో పెట్టిన వివరాలు ప్రభుత్వం వెంటనే వైట్ పేపర్ విడుదల చేసి నిజాలను ప్రజల ముందు ఉంచాలి. అప్పటిలోగా ఈ ఆస్తులన్నింటినీ దాని పరిధి నుంచి మినహాయించాలన్నారు .

# తెలంగాణలో సర్ జాబితా విడుదల

ఈ నేపథ్యంలో సుమారు 92 లక్షల మందికి నోటీసులు జారీ చేయనున్నట్లు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు సంబంధిత పత్రాలను సమర్పించి తమ వివరాలను నిర్ధారించు కోవాలని సూచించారు. నోటీసులు అందుకున్న వారు వీలైనంత త్వరగా స్పందించాలని కోరారు. ఏ కారణంతో నోటీసు జారీ చేశామో స్పష్టంగా తెలియజేస్తామని సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఓటు తొలగింపుపై అభ్యంతరాలు ఉన్నవారు తమ అభ్యంతరాలను సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాలు, సంబంధిత దరఖాస్తులను పరిశీలించనున్నట్లు సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. పరిశీలన పక్రియ పూర్తయిన అనంతరం అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు. సర్ పక్రియను పూర్తి చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా 2 వేల మందికి పైగా అధికారులు పాల్గొంటారని సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. ఎవరి ఓట్లు అయినా లేకపోతే ఫారం 6ఏ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ముసాయిదా జాబితాను ఎన్నికల అధికారులు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

# యువతిని హత్య చేసిన ప్రియుడు

### గర్భం దాల్చడంతో తప్పించుకునే యత్నం

### దుండగుడి కోసం పోలీసులు గాలింపు

హైదరాబాద్,ఆగస్ట్17 : హైదరాబాద్‌లోని బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువతి దారుణ హత్యకు గురైంది. ప్రియురాలిని ప్రియుడు హత్య చేసినట్లు తెలుస్తోంది. ప్రియురాలిపై అనుమానమే ఈ హత్యకు కారణమని బాలాపూర్ పోలీసులు భావిస్తున్నారు. సమాచారం అందగానే ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని, క్లూస్ టీమ్ సాయంతో ఆధారాలు సేకరిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ కేసు విచారణను పోలీసులు వేగవంతం చేశారు. నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. మృతురాలిని బిహార్‌కు చెందిన యువతిగా గుర్తించారు. స్థానికంగా ఓ ఫంక్షన్ హాల్లో మృతురాలు పనిచేస్తోంది. మృతురాలికి ప్రేమ పేరుతో బాలాపూర్‌కు చెందిన అహ్మద్ దగ్గరయ్యాడు. ఇటీవల యువతి గర్భం దాల్చింది. ఈ విషయాన్ని అహ్మద్‌కు మృతురాలు చెప్పడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగినట్లు సమాచారం. ఆమె గర్భం దాల్చడంతో తనను పెళ్లి చేసుకోవాలని అతడిని బలవంతం చేసింది. దీంతో ప్రియురాలిని అడ్డు తొలగించుకోవడానికి ప్రియుడు ప్లాన్ చేశాడు. తల్లిదండ్రులతో కలిసి యువతిని అహ్మద్ హత్య చేసినట్లు సమాచారం. నిన్న (ఆదివారం) రాత్రి మృతదేహాన్ని గోనె సంచిలో తరలిస్తుండగా స్థానికులు అనుమానించారు. వెంటనే పోలీసులకు స్థానికులు సమాచారం ఇచ్చారు.

# పరిశ్రమలతో విద్యార్థుల కనెక్ట్ చేసే యత్నం

### జాబ్ పోర్టల్ ప్రారంభించిన మంత్రి వివేక్

మెదక్,ఆగస్ట్17 : దేశంలోనే మొదటిసారిగా పరిశ్రమలను విద్యార్థులను జాబ్ పోర్టల్ కనెక్ట్ చేస్తుందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. సోమవారం జిల్లాలోని మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలోని పారిశ్రామిక ప్రాంతంలో జాబ్ పోర్టల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో వెయ్యి పరిశ్రమలు ఉన్నాయని.. స్కిల్డ్ మ్యాన్ పవర్ అవసరం ఉందని అన్నారు. జిల్లా యంత్రాంగం, పరిశ్రమల యజమానులు కలిసి చేస్తున్న మంచి ప్రయత్నం ఇది అని చెప్పుకొచ్చారు. ఈ ప్రాంతంలో, దేశంలో నిరుద్యోగం పెద్ద సమస్యగా మారిందన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశాల్లో ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. స్థానిక పరిశ్రమలకు కూడా ఉద్యోగులను, స్కిల్డ్ లేబర్‌ను అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యార్థులు కేవలం సాఫ్ట్‌వేర్ పైనే దృష్టి సారించకుండా... ఇంకా చాలా రంగాల్లో కూడా మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. సింగరేణి ప్రాంతం మందమర్రిలో జర్మన్ నేర్పిస్తున్నామని.. వారిలో బీ2 లెవల్ వచ్చిందన్నారు. వారి కోసం రూ.25 లక్షల జీతం ఎదురుచూస్తోందని తెలిపారు. వీసా ఖర్చులను కూడా సగం వరకూ ప్రభుత్వమే భరిస్తోందని తెలిపారు. విదేశాలకు వెళ్తే ఎన్నో కుటుంబాలు బాగుపడతాయని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

# బీహార్ అశోక్‌ధామ్ ఆలయంలో తొక్కిసలాట

### ఏడుగురు భక్తుల దుర్మరణం

పాట్నా,ఆగస్ట్17 : బిహార్‌లో విషాదం చోటుచేసుకుంది. లఖిసరాయ్ జిల్లాలోని అశోక్‌ధామ్ ఆలయంలో సోమవారం తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. శ్రావణమాసం సోమవారం కావడంతో ఈ శివాలయానికి భారీగా భక్తులు తరలివచ్చారు. అయితే వారి మధ్యలో ఒక ఎలక్ట్రిక్ వైర్ తెగిపడిపోవడంతో ఒక్కసారిగా భయపడిపోయారు. షాక్ కొడుతుందనే ఆందోళనతో అక్కడినుంచి బయటకు పరిగెత్తే క్రమంలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో గాయపడినవారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంపై ముఖ్యమంత్రి సమ్రాట్ చౌధరీ దిగ్భ్రాం÷–రతి వ్యక్తంచేశారు. క్షతగాత్రులకు సత్వర చికిత్స అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలు రూ.4 లక్షల పరిహారం ప్రకటించారు.భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి వచ్చారు. దానికి తగ్గట్టే మేం ఏర్పాట్లు చేశాం. భయాందోళన కారణంగా వారు పరిగెత్తడంతో బారికేడ్లు పడిపోయాయి. దాంతో ఒకరిపై ఒకరు పడిపోయారు. ఈ ఘటనకు ఎలక్టిక్ర్ వైర్ కారణంగా తెలుస్తోంది. ధ్రువీకరించుకున్న తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామని లఖిసరాయ్ డిస్టిక్ట్ర్ మేజిస్ట్రేట్ శైలేంద్ర కుమార్ వెల్లడించారు.

# ఆటో డ్రైవర్ ఇంట్లో డబ్బుల మూటలు

### ఆయుధాల కోసం వెతికితే పట్టుబడ్డ నగదు

### 3కోట్లుగా స్వాధీనం చేసుకున్న పోలీసులు

భోపాల్ : ఓ ఆటో డ్రైవర్ ఇంట్లో రూ.3 కోట్లు లభ్యమైన ఘటన మధ్యప్రదేశ్‌లోని సాగర్‌లో చోటుచేసుకుంది. ఆటో డ్రైవర్ ఇంట్లో మారణాయుధాలు ఉన్నాయని సమాచారం రావడంతో పోలీసులు సోదా చేసేందుకు వెళ్లారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున నగదు సంచులు కనిపించడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. దాదాపు ఐదు గంటల పాటు శ్రమించి నగదును లెక్కించారు. అనంతరం దానిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాగర్‌లోని గోపాల్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటో డ్రైవర్ రాజేశ్ అహిర్వార్ తన కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. అతని కుమారుడు సౌరభ్ అహిర్వార్ ఇటీవల సోషల్ మీడియాలో ఓ ఫొటోను షేర్ చేశాడు. తుపాకీతో దిగిన ఆ ఫొటో స్థానికులను భయాందోళనలకు గురి చేసింది. అతని వద్ద మారణాయుధాలు ఉన్నాయనే ప్రచారం జోరుగా సాగింది. దీంతో విషయం పోలీసులకు చేరింది. ఆటో డ్రైవర్ ఇంట్లో ఆయుధాలు ఉన్నాయన్న కారణంతో వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడి ఇంటికి చేరుకుని తనిఖీలు చేపట్టారు. ఎంత వెతికినా ఆయుధాలు లభించలేదు. అయితే, పెద్దఎత్తున నగదు సంచులు బయటపడ్డాయి. ఆటో డ్రైవర్ ఇంట్లో ఇంత పెద్దమొత్తంలో నగదు కనిపించడంతో పోలీసులు షాక్ అయ్యారు. వెంటనే నగదు లెక్కించే యంత్రాలను తెప్పించారు. సుమారు ఐదు గంటల పాటు శ్రమించి దాని విలువ రూ.3 కోట్లుగా తేల్చి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఈ నగదు ఎక్కడి నుంచి వచ్చిందని ఆటో డ్రైవర్ కుటుంబాన్ని పోలీసులు ప్రశ్నించారు. అయితే, ఆ డబ్బుతో తమకు ఎలాంటి సంబంధం లేదని వారు తెలిపారు. భోపాల్‌లో ప్రభుత్వ ఇంజనీర్‌గా పనిచేస్తున్న తమ బంధువు కుటుంబ సభ్యులదని వెల్లడించారు. కాగా, ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# కళ్యాణలక్ష్మిని నిషేధించే కుట్ర

### భూపాల్లపలిలో మాజీ ఎమ్మెల్యే ధర్నా

జయశంకర్ భూపాలపల్లి,ఆగస్ట్17 : కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిషేధించాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను నిరసిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో జాతీయ రహదారిపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిషేధించే కుట్రను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మానుకోవాలని అన్నారు. ఆ పథకాలను నిషేధిస్తే పేదింటి ఆడబిడ్డలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నాదని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

# ఆలోచన..ఆచరణ కెసిఆర్‌ది

## ప్రచారం..ఫలితం మాత్రం కాంగ్రెస్‌ది

### సనత్‌నగర్ టిమ్స్‌పై హరీష్ రావు విమర్శలు



హైదరాబాద్,ఆగస్ట్17 : ఆలోచన, ఆచరణ కేసీఆర్‌ది అయితే.. ప్రచారం కాంగ్రెస్‌ది అన్నట్లుగా ఉందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు రేవంత్ రెడ్డి నియామక పత్రాలు ఇచ్చినట్టే.. కేసీఆర్ ప్రారంభించిన టిమ్స్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవాల పేరుతో కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు. సనత్‌నగర్‌లోని టిమ్స్ హాస్పిటల్ ప్రారంభోత్సవంపై ఆయన స్పందించారు. డేట్లు, డెడ్‌లైన్లు మార్చుకుంటూ పోయి, చివరకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తున్న దవాఖానలో కూడా పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురాకపోవడం శోచనీయమన్నారు. వెయ్యి కోట్ల రూపాయలతో నిర్మించిన హాస్పిటల్‌ను కేవలం ఓపీ సేవలకే పరిమితం చేయడం సిగ్గుచేటన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పేరు మార్చినంత సులువుగా హాస్పిటల్ కట్టిన చరిత్ర మార్చలేవన్నారు. హైదరాబాద్‌కు మూడు వైపులా మూడు టిమ్స్ హాస్పిటల్స్ (అల్వాల్, సనత్‌నగర్, ఎల్బీనగర్) ఏర్పాటు చేసి, పేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలన్నది కేసీఆర్ ఆలోచన. కరోనా తర్వాత భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని, వందేళ్ల ముందు చూపుతో కేసీఆర్ ÷ఎఓ÷ాలకు రూపకల్పన చేశారన్నారు. 2022 ఏప్రిల్ 26న ఒకేరోజు మూడు ప్రభుత్వ మల్టీ స్పెషాలిటీ దవాకానలకు శంకుస్థాపన చేసి చరిత్ర సృష్టించారు. ప్రణాళిక కేసీఆర్‌ది.. శంకుస్థాపన కేసీఆర్‌ది.. నిధులు విడుదల చేసింది కేసీఆర్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ఒక్కో ఆసుపత్రి వెయ్యి పడకల సామర్థ్యంతో తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ పేరుతో నిర్మించే మూడింటి నిర్మాణానికి రూ.2,679 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో శరవేగంగా సాగిన పనులు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నత్తనడకన సాగాయి. సకాలంలో పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. మూడున్నరేళ్ల సుదీర్ఘ కాలంలో పూర్తిస్థాయి సదుపాయాలు కల్పించకుండా, కేవలం ప్రచారం కోసం నేడు ÷ఎఓ÷ా సనత్‌నగర్‌ను ప్రారంభిస్తున్నారు. కనీసం హాస్పిటల్‌కు నీటి సరఫరా కూడా కల్పించలేదు అంటే పేదల వైద్యం పట్ల వీరికి ఉన్న శ్రద్ధ ఏమిటో అర్థం అవుతుంది. కేసీఆర్ పూర్తి ఉచితంగా వైద్య సేవలు అందించాలని ఆలోచిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పేదల నుంచి ఫీజులు వసూలు చేయాలని నిర్ణయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కండ్లు తెరవండి. కేసీఆర్ ఎంతో ముందుచూపుతో మొదలు పెట్టిన టిమ్స్, వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పేదల నుంచి ఎలాంటి రుసుము వసూలు చేయకుండా పూర్తి ఉచితంగా వైద్య సేవలు అందించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

# కళ్యాణ, షాదీముబారక్ కొనసాగుతుంది

### గత ప్రభుత్వం పక్కాగా అమలు చేయలేదు

### ధర్నాలు చేసే వారు పథకలంఓ తప్పిదాలపై మాట్లాడాలి

### మీడియా సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి

హైదరాబాద్,ఆగస్ట్17 : కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి షాది, ముబారక్ గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కళ్యాణ లక్ష్మి పథకంపై వివరించారు. కళ్యాణ్ లక్ష్మి పథకం పై ఇప్పటివరకు జారీ చేసిన 8 జీవోలను ఒక పిటిషన్ హైకోర్టులో వేసిందన్నారు. అందులో భాగంగా ఈ పథకాన్ని ఆపాలని హైకోర్టు మధ్యంతర ఆదేశాలకు ఇవ్వడం జరిగింది. దీనిపై డివిజనల్ బెంచ్ కు అప్పీల్ కై వెళుతున్నాము. సానుకూల నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నాం అని మంత్రి తెలిపారు. ఈ పథంలోని లొసుగులు ఏదైనా ఉంటే అది గత ప్రభుత్వం 2014లో చేసిన పొరపాటు వల్ల తలెత్తినది. అప్పుడు సరైన రీతులో ఉత్తర్వులు ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. తమ ప్రభుత్వం త్వరలో గత ప్రభుత్వం చేసిన అన్ని తప్పిదాలను సరిచేసి ఈ పథకం కొనసాగేలా చేస్తామన్నారు. గత ప్రభుత్వం పథకం లోప భూయిష్టమైన జీవోలు ఇవ్వడం వల్లే ఈ పథకం ఇలా అయిందన్నారు. కౌంటర్ ఫైల్ చేయడానికి అధికారుల లోపమా లేదా ప్రభుత్వంలో న్యాయపరమైన అంశాలు చూసే వారి లోపమా అని విచారణ చేస్తున్నాం.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ ప్రజలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లు పేద కుటుంబాలకు అండగా నిలిచిన సంక్షేమ పథకాలని అన్నారు. పేదింటి ఆడబిడ్డ వివాహ సమయంలో కుటుంబంపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించడమే ఈ పథకాల ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఈ పథకాలను గత ప్రభుత్వం ప్రారంభించింది. రాజకీయాలకు అతీతంగా పేదల ప్రయోజనం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోంది. పేదలకు నష్టం కలగకుండా న్యాయపరంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను ప్రభుత్వం వినియోగిస్తుంది. రాజకీయ పిటిషన్లు పై ఈ పథకం ఎందుకు కొనసాగిస్తున్నారు అని స్టే ఇచ్చింది.. పథకాన్ని ఎత్తివేయలేదు..ఇది గత ప్రభుత్వ పథకం దీనిని ఎత్తివేయాలని మేము ఆలోచన చేయలేదు. గతంలో నిధులు కేటాయింపులకు సంబంధించిన ఇబ్బంది ఉన్న మేము వచ్చిన తర్వాత గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేసాం. వాళ్లు చేసిన అప్పులు.. దానిని తొలగించడానికి నిధుల సకాలంలో విడుదల చేయడానికి వ్యవస్థ ఏర్పాటు చేయలేదు.. పేద ల పిల్లల వివాహాలకు సామాజికంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి ప్రభుత్వం బాసటగా ఉండాలని ప్రభుత్వం భావిస్తుంది. 12 తారీకు స్టే విధించింది.. వచ్చే నెల 9 వరకు అవకాశం ఉన్నప్పటికీ అప్పటి వరకు వెయిట్ చేయకుండా కోర్టులో స్టే తొలగించడానికి ముందుకు పోయాం.. రోడ్ల మీద నిరసనలు చేస్తున్న నాయకులకు చెప్తున్న మీరు చేసిన జీవోల వల్లే పథకానికి ఈ పరిస్థితి వచ్చింది. అయినా మేము కొనసాగిస్తున్నాం అన్నారు. బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని అన్నారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి, పీసీసీ,మంత్రులు ,ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు , ఎంపీలు, ప్రజా ప్రతినిధులు ,బలహీన వర్గాల నాయకులు ,కుల సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మొన్ననే ట్యాంక్ బండ్ పక్కన సామాజిక ఉద్యమ నాయకుడు మహాత్మా జ్యోతిబాపూలే సావిత్రి బాయ్ పూలే విగ్రహావిష్కరణ చేసుకున్నామని మంత్రి వివరించారు.

# విద్యార్థులను కలవండి..చర్చించండి

### జార్ఖండ్ సిఎం సోరెన్‌కు రాహుల్ లేఖ

న్యూఢిల్లీ,ఆగస్ట్17 : జార్ఖండ్‌లో ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షల్లో అవకతవకలు జరిగాయంటూ విద్యార్థులు చేపట్టిన ఆందోళనపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులను స్వయంగా కలిసి వారి సమస్యలను వినాలని జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను కోరారు. ఈ మేరకు ఆగస్టు 14న సోరెన్‌కు రాహుల్ గాంధీ లేఖ రాశారు. జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ , జార్ఖండ్ స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ నిర్వహించిన నియామక పరీక్షల్లో అవకతవకలు, ప్రశ్నపత్రాల లీక్, నియామక ప్రక్రియలో పారదర్శకత లోపించిందంటూ విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. రాంచీలో కొనసాగుతున్న ఈ నిరసనలు సోమవారం నాటికి 24వ రోజుకు చేరుకున్నాయి. విద్యార్థుల ఆందోళన ఇప్పటివరకు శాంతియుతంగానే సాగుతోందని, వారి డిమాండ్లు న్యాయమైనవని రాహుల్ గాంధీ తన లేఖలో పేర్కొన్నారు (ఏఠజీసీఠజీనిట బబిబీట।నిబి ÷ఔసనీబి।బబి). గత కొన్ని నెలలుగా దేశవ్యాప్తంగా ప్రశ్నపత్రాల లీకులు, విద్యా వ్యవస్థలో అవకతవకలకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులకు కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది (ఏఠజీసీఠజీనిట ।లీజీప సనీలి). జార్ఖండ్‌లోని పరిస్థితి మరింత తీవ్రతరం కాకుండా చూడటానికి ముఖ్యమంత్రి స్వయంగా విద్యార్థులను కలిసి వారి ఆందోళనలను వినాలి. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలి' అని రాహుల్ తన లేఖలో పేర్కొన్నారు.

# టివికె మంత్రుల అవినీతి బాగోతం

### లంచాలు డిమాండ్ చేస్తున్నారన్న అన్నామలై

చెన్నై,ఆగస్ట్17 : తమిళనాడు ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ ప్రభుత్వంపై మాజీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వ టెండర్లు దక్కించుకునే కాంట్రాక్టర్ల నుంచి కొందరు మంత్రులు కమిషన్లు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. ఇందుకు సంబంధించిన ఆడియో రికార్డులు తన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. అన్నామలై తాజా వ్యాఖ్యలు తమిళనాడు రాజకీయాలను ఒక్కసారిగా వేడెక్కించాయి. చెన్నైలో నిర్వహించిన పర్యావరణ అవగాహన కార్యక్రమంలో అన్నామలై పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులపై కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి విజయ్ అవినీతికి వ్యతిరేకంగా స్పష్టమైన వైఖరితో ఉన్నారని, కానీ కొందరు మంత్రుల వ్యవహారశైలి అందుకు విరుద్ధంగా ఉందని ఆరోపించారు. గతంలో కీలక టెండర్ల విషయంలో కమిషన్ల డిమాండ్లు లేవని, ఇప్పుడు కొందరు మంత్రులు కాంట్రాక్టర్ల నుంచి వాటాలు అడుగుతున్నారని విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో తాము డబ్బులు ఖర్చు చేశామని చెబుతూ.. కాంట్రాక్టర్ల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారని అన్నామలై ఆరోపించారు. రెండు శాతం ఇవ్వాలని, మూడు శాతం ఇవ్వాలని, అవసరమైతే నాలుగు శాతం ఇవ్వాలని అడుగుతున్నట్లుగా ఆడియో రికార్డులు తన వద్ద ఉన్నాయని అన్నారు. సందర్భంగా మంత్రులు, ఉన్నతాధికారులపై ముఖ్యమంత్రి విజయ్ మరింత నిఘా పెట్టాలని అన్నామలై సూచించారు. ప్రభుత్వం అవినీతి రహిత పాలనను లక్ష్యంగా పెట్టుకున్నప్పుడు, కిందిస్థాయిలో జరుగుతున్న అక్రమాలపైనా కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. కాగా, విజయ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది కాలానికే అవినీతి ఆరోపణలు రావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

# కళ్యాణలక్ష్మిని అటకెక్కించే యత్నం

### ఇచ్చిన హామీలపై నోరుమెదపని ప్రభుత్వం

### మండిపడ్డ మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి

నిజామాబాద్,ఆగస్ట్17 : బకల్యాణలక్ష్మి అంశం హైకోర్టు పరిధిలో ఉన్న సమయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు అనేక అనుమానాలకు తావిస్తోందని హైకోర్టు నాలుగుసార్లు గడువు ఇచ్చినా ప్రభుత్వం కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రశ్నించారు. పేదింటి ఆడబిడ్డల ప్రయోజనాలకు సంబంధించిన కీలకమైన అంశంలో ప్రభుత్వం సరైన వాదనలు ఎందుకు వినిపించలేక పోయిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి సర్కార్‌పై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి మొదలైందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజాసంక్షేమం తిరిగి గాడిన పడాలంటే కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని స్పష్టం చేశారు. ఎన్నికల వేళ మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని, పింఛన్లను రూ.2000 నుంచి రూ.4 వేలకు పెంచుతామని, రూ.500లకే గ్యాస్ సిలిండర్, కల్యాణలక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైనా ఒక్క హామీని కూడా సంపూర్ణంగా నెరవేర్చలేకపోయిందని మండిపడ్డారు. వ్యవసాయంపై ఆధారపడిన గిరిజనులు, సాధారణ రైతులకు రేవంత్ సర్కార్ తీరని అన్యాయం చేస్తున్నదని ఆరోపించారు. రూ.2లక్షల రుణమాఫీ సగం మంది రైతులకు కూడా అందలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిరంతరాయంగా అందిన రైతుబంధును రూ.15 వేలకు పెంచుతామని చెప్పి ఉన్న రూ. 10వేలను కూడా సక్రమంగా ఇవ్వకుండా ఎగ్గొట్టి రైతులను ఆగం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలు ప్రతిరోజూ గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఫోన్ చేయగానే పొలాల వద్దకే ఎరువులు చేరే పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో యాప్‌ల పేరుతో రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారని ఆరోపించారు. యూరియా, ఎరువుల కోసం అన్నదాతలు రోడ్లపై నిలబడాల్సిన దుస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తంచేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరైన నిర్వహణ లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. క్వింటాలుకు 10 కిలోల వరకు తరుగు తీస్తూ రైతుల శ్రమను దోచుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో లగచర్లలో లంబాడాల భూములను కాపాడేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ నాయకులతో

# బిఆర్‌ఎసం సంక్షేమ పథకాలకు ఎసరు

### కోటగిరి తహసిల్ ముందు బిఆర్‌ఎస్ ధర్నా

నిజామాబాద్,ఆగస్ట్17 : కేసీఆర్ తెచ్చిన సంక్షేమ పథకాలను నీరు గార్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని కోటగిరి మండల బీఆర్ఎస్ నాయకులు తెల్ల రవికుమార్, మోరే కిషన్ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని తహశీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ సర్కార్ పథకాలను కొనసాగిస్తే కేసీఆర్ కు ఎక్కడ పేరు వస్తుందోనని కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. 2023 ఎన్నికల సమయంలో మహిళలకు ప్రతినెల మహాలక్ష్మి పథకం కింద రూ.2500, భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ప్రతినెల 1000 , ఆటో రిక్షా కార్మికులకు నెలనెలా 1000 పెన్షన్ ఇస్తామని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి 33 నెలలు గడుస్తున్నా వాటిని అమలు చేయలేదని విమర్శించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి విధి విధానాలను ఏడాది కిందటే రూపొందించినప్పటికీ నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలమైందన్నారు. మళ్లీ కేసీఆర్ రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు.

# ప్రజల భద్రత, రక్షణ, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం

### ఏకీకృ'త వ్యవస్థగా 'తెలంగాణ సేఫ్' తీసుకొచ్చాం

### ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ స్పష్టీకరణ

హైదరాబాద్,ఆగస్ట్17 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యతలను, ప్రజారోగ్య పరిరక్షణ దిశగా తీసుకున్న నూతన నిర్ణయాన్ని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల భద్రత, రక్షణ, సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి అంశంలోనూ చట్టం ప్రకారమే పాలన సాగిస్తూ, ప్రజలకు సంపూర్ణ జవాబుదారీతనంతో సేవలు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన సంకల్పమని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో ఆహార పదార్థాలు, నిత్యవసర ఔషధాల నాణ్యతను, భద్రతను పర్యవేక్షించేందుకు ఏకీకృత వ్యవస్థగా 'తెలంగాణ సేఫ్' తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ ను అమలులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు వేర్వేరుగా ఉన్న ఆహార భద్రత, ఔషధ నియంత్రణ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి, ప్రజారోగ్య పరిరక్షణకు ఈ నూతన అథారిటీ ద్వారా కఠిన ప్రమాణాలు అమలు చేయనున్నట్లు తెలియజేశారు. దీని ద్వారా మార్కెట్లో లభించే ఆహార పదార్థాల్లో కల్తీని నిరోధించడం, నకిలీ , ప్రమాదకర మందుల విక్రయాలకు అడ్డుకట్ట వేయడం సాధ్యమవుతుంది. క్షేత్రస్థాయిలో తనిఖీలు పెరిగి, నాణ్యతా ప్రమాణాలు పాటించని వారిపై తక్షణ చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వీలవుతుంది. ఫలితంగా పౌరులకు సురక్షితమైన ఆహారం, సమర్థవంతమైన మందులు అందుబాటులోకి వచ్చి, ప్రజారోగ్యానికి సంపూర్ణ భద్రత చేకూరుతుంది. నాణ్యమైన ఆహారం, సురక్షితమైన మందులు అందించడమే లక్ష్యంగా పనిచేసే '÷ఉ–÷ాజౌ।' సేవలను ఉపయోగించుకుంటూ, ఆరోగ్యవంతమైన, సురక్షితమైన తెలంగాణ నిర్మాణంలో రాష్ట్ర పౌరులందరూ భాగస్వాములు కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

# సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బలవన్మరణం

హైదరాబాద్,ఆగస్ట్17 : హైదరాబాద్‌లోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బోడుప్పల్ శ్రీ సాయిరామ్ నగర్‌లో విషాద ఘటన చోటుచేసుకుంది. 29 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రేగు మహేశ్ బలవన్మ రణానికి పాల్పడ్డాడు. బేగంపేటలోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న మహేశ్.. కొన్ని రోజులుగా ముభావంగా ఉంటున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## సంపాదకీయం

# సోలార్ పవర్‌లో స్వయం సమృద్ధి సాధించాలి !

దేశం అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించాలని, విదేశాలపై ఆధారపడడం మానుకోవాలని ప్రధాని మోడీ ఎర్రకోట్ నుంచి ఇచ్చిన సందేశం ఆలోచింపచేసేదిగా ఉంది. అయితే దేశాన్ని స్వయం సమృద్ధిగా నిలపాల్సిన బాధ్యత పాలకులదే. ముఖ్యంగా ఇంధన, ఆహార రంగాల్లో మనం మరింత బలం కావాల్సి ఉంది. 140 కోట్ల జనాభా కలిగిన భారత్ తన ఇంధన అసవరాల కోసం విదేశాలపై ఎక్కువగా ఆధారపడు తోంది. 88.5 శాతం ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటోంది. సహజవాయువు, పెట్రోలియం ఇలా అన్నింటికి గల్ఫ్, రష్యా, అమెరికా వంటి దేశాలే దిక్కు. అంతర్జాతీయ పరిణామాలకు భారత ఇంధన భద్రత ఒడిదొడు కులకు లోనవుతోంది. ఇటీవల హార్ముజ్ జలసంధి, ఇరాన్ అమెరికా యుద్ధం వల్ల భారత్ లో ఎల్పీజీ కొరత ఏర్పడింది. ఎక్కువ దిగుమతుల వల్ల విదేశీ మారక నిల్వలు తగ్గిపోతున్నాయి. ఒక్క యుద్ధం వస్తే ఎంతగా ఒడిదుడుకులకు లోనవుతాం. అందువల్ల సహజ వనరులను అభివృద్ధి చేసుకుంటూ పోవాలి. విదేశాల నుంచి అదేపనిగా అవసరం ఉన్నా లేకున్నా దిగుమతలును చేసుకోవడం వల్ల దేశీయంగా ధరలు పరుగులు పెడుతున్నాయి. ఈ దుస్థితి నుంచి మనం బయటపడాలి. ముఖ్యంగా ఉప్పులు, పప్పులు, నూనెలపై ఆంక్షలు విధించుకోవాలి. దేశీయంగా ఆహార ఉత్పత్తులను పెంచుకోవాలి. సేంద్రియ వ్యవసాయం తప్పనిసరి చేయాలి. ఇకపోతే గ్యాస్, పెట్ర తదితర ఉత్పత్తులపైనా అన్వేషణ సాగాలి. మన సముద్ర భాగాల్లోనే గ్యాస్ లేదా పెట్రోలియం నిల్వలు వెలుగులోకి వస్తే భారతదేశానికి ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ప్రధాని మోడీ కూడా సముద్ర మథనం గురించి చెప్పారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగిస్తూ.. సముద్ర మంథన్ ప్రాజెక్టు గురించి ప్రస్తావించారు. భారత జలాల్లో సముద్ర అడుగు భాగాల్లో ఇంధన వనరుల కోసం అన్వేషన కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యల్ని వెల్లడించారు. భారత్ తన ఇంధన అవసరాల్లో మెజారిటీ దిగుమతులపై ఆధారపడు తోంది. అయితే, గతంలో భారత్‌లో ఆఫ్‌షోర్ అన్వేషణకు సంబంధించిన ప్రాంతాల్లో దాదాపు 99 శాతం ప్రాంతాన్ని గతంలో 'నో-గో' జోన్‌లుగా ప్రకటించినట్లు, ఇప్పుడు వాటిలో చాలా ప్రాంతాలను అన్వేషణ కోసం తెరిచినట్లు ఆయన వెల్లడించారు. దీనివల్ల గ్యాస్, పెట్రోలియం వంటి ఇంధనాన్ని గుర్తించే పక్రియ మరింత వేగవంతం కానుంది. భారత్ ఇంధన నిల్వల్ని అన్వేషించేందుకు 'సముద్ర మంథన్' అనే నేషనల్ ఆఫ్‌షోర్ ఎక్స్‌ప÷-లోరేషన్ స్కీమ్ ప్రకటించింది. భారతదేశ సముద్ర తీర ప్రాంతాల్లోని బేసిన్లలో చమురు, సహజ వాయువు నిల్వలను గుర్తించి భవిష్యత్తులో ఉత్పత్తి పెంచడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. 2026 జూలై 31న కేంద్ర మంత్రివర్గం ఈ పథకానికి 2030-31 ఆర్థిక సంవత్సరం వరకు రూ.84,084 కోట్ల వ్యయం చేయాలని నిర్ణయించింది. ఈ ప్రాజెక్టులో సముద్ర అడుగుభాగంలోని భౌగోళిక నిర్మాణాలను గుర్తించేందుకు సిస్మిక్ సర్వేలు, డీప్ సీ, అల్టా డీప్ వాటర్ డ్రిల్లింగ్,సైంటిఫిక్ డ్రిల్లింగ్, సాధారణ ఆఫ్‌షోర్ మౌలిక వసతులు, చమురు-గ్యాస్ తయారీ వంటివి ఉంటాయి. ఈ పథకం ద్వారా 600 మిలియన్ మెట్రిక్ టన్నులకు పైగా ఆయిల్ ఈక్వివలెంట్ హైడ్రోకార్బన్ నిల్వలు దేశానికి సమకూర్చవచ్చని, దేశీయ ఉత్పత్తి పెరుగుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హైడ్రోకార్బన్స్ ప్రకారం భారత్‌కు తొమ్మిది ఆఫ్‌షోర్ బేసిన్లు ఉన్నాయి. ఇవి మొత్తం సుమారు 17.3 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్నాయి. ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం నో-గో ఏరియా ప్రాంతాలను 13.67 లక్షల చదరపు కిలోమీటర్ల నుంచి 24,832 చదరపు కిలోమీటర్లకు తగ్గించారు. దీని ద్వారా భారత్‌కు చెందిన 23.6 లక్షల చదరపు కిలోమీటర్ల ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్(ఇఇజి)లో సుమారు 99 శాతం ప్రాంతం అన్వేషణకు అందుబాటులోకి వచ్చింది. ఈ ఏరియాల్లో అన్వేషణ పెరుగుతుంది. అన్వేషణ పెరిగినంత మాత్రాన ఖచ్చితంగా గ్యాస్, పెట్రోలియం ఉంటుదని హామీ ఇవ్వదు. డీప్-సీ ఎక్స్‌ప్లోరేషన్ చాలా ఖరీదైనది, సాంకేతికంగా క్లిష్టమైనది, ఫలితాలు అనిశ్చితంగా ఉండే పక్రియ. అందుకే మెరుగైన భౌగోళిక డేటా, మరిన్ని డ్రిల్లింగ్ కార్యకలాపాలు, కొత్త మౌలిక వసతుల ద్వారా అన్వేషణ నుంచి ఉత్పత్తి దశకు చేరే అవకాశాలను 'సముద్ర మథన్' పెంచే ప్రయత్నం చేస్తోంది. ఈ ప్రాజెక్టు విజయవంతమైతే భారత ఇంధన అవసరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడటం తగ్గుతుంది. అదే సమయంలో బయో ఇంధనాలపైనా ప్రయత్నాలు సాగాలి. పరిశోధనలు చేపట్టాల్సి ఉంది. సోలార్ పవర్ పరిశోధనలు విస్తృతం కావాలి. దీనిలో విజయం సాధిస్తే ఇంధన కొరతను అధిగమించవచ్చు. ఈ దిశగా పరిశోధనలు పెరగాలి. సోలార్ పవర్‌ను చౌకగా ఉత్పత్తి చేసుకునే దశకు చేరుకోవాలి. అప్పుడే మనకు భవిష్యత్ సులువు కాగలదు. అతిగా విదేవాలపై ఆధారపడాల్సిన ఆగత్యం పోతుంది. దీంతో ఇంధన అవసరాలతో పాటు, విద్యుత్ సంక్షోభం కూడా తొలగనుంది.

# 'ఉపాధి' ఉసూరుమంటోంది!



జులైలో విబి జిరామ్ జి కింద 7.67కోట్ల వ్యక్తి- పని దినాలు.. గత ఏడాది ఎంజిఎన్‌ఆర్‌ఇజిలో 15.33 కోట్లు; ఉపాధి పొందిన కుటుంబాలు 51% తగ్గుదల కొత్తగా ప్రవేశపెట్టిన వికసిత్ భారత్- గారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ విబి జిరామ్ జి పథకం అమల్లోకి వచ్చిన తొలి నెలలోనే గ్రామీణ ఉపాధి కల్పనలో గణనీయమైన తగ్గుదల నమోదైంది. దీంతో కొత్త ఉపాధి హామీ పథకం అమలు, అందుబాటుపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. 2026 జులైలో ఈ పథకం కింద 7.67కోట్ల వ్యక్తి-పని దినాలు మాత్రమే నమోదయ్యాయి. 2025 జులైలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎంజిఎన్‌ఆర్‌ఇజి కింద నమోదైన 15.33కోట్ల వ్యక్తి-పని దినాలతో పోలిస్తే ఇది దాదాపు 50% తక్కువ. ఉపాధి పొందిన గ్రామీణ కుటుంబాల సంఖ్య కూడా 1.42కోట్ల నుంచి 68.94లక్షలకు తగ్గి, 51.45% క్షీణించింది. 2026 జులై 1 నుంచి విబి జిరామ్ జి, ఎంజిఎన్‌ఆర్‌ఇజి స్థానంలో అమల్లోకి వచ్చింది. ఈ పథకం కింద ప్రతి గ్రామీణ కుటుంబానికి ఏడాదికి 100 రోజులకు బదులుగా 125రోజుల ఉపాధి హామీ కల్పిస్తున్నారు. జాతీయ వార్తలు ఆంధ్రప్రదేశ్ వార్తలు ఎడిటోరియల్ సేవలు కేంద్ర ప్రభుత్వ వర్గాల ప్రకారం, ఉపాధి తగ్గడానికి ఎంజిఎన్‌ఆర్‌ఇజి నుంచి కొత్త విధానానికి మార్పు, వ్యవసాయ పనులు ముమ్మరంగా జరిగే కాలంలో ఉపాధి కల్పనకు విరామం, బీహార్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాలనుంచి వలస కార్మికుల సంఖ్య తగ్గడం వంటి అనేక కారణాలు ఉన్నాయి. కొత్త విధానం ప్రకారం, విత్తనాలు వేయడం, పంట కోత వంటి కీలక వ్యవసాయ కాలాల్లో 60రోజుల వరకు ఉపాధి పనులను నిలిపివేసే అవకాశం రాష్ట్రాలకు ఉంది. దీంతో వ్యవసాయ పనులకు కార్మికులు అందుబాటులో ఉంటారని ప్రభుత్వం భావిస్తోంది. ఎంజిఎన్‌ఆర్‌ఇజిలో ఇలాంటి నిబంధన లేదు. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మాత్రం కొత్త విధానంలోకి మార్పు సజావుగానే జరిగిందని చెబుతోంది. ఉపాధి కోరిన గ్రామీణ కుటుంబాల్లో 98 శాతానికి పైగా కుటుంబాలకు పని కల్పించినట్లు పేర్కొంది. జులైలో వాస్తవ ఉపాధి కల్పన సుమారు 9కోట్ల వ్యక్తి-పని దినాలుగా ఉందని కూడా అంచనా వేసింది. అయితే, కాలానుగుణ పరిమితులు, సాంకేతిక నిబంధనలు, పాత పథకం నుంచి కొత్త పథకానికి మారే క్రమంలో ఏర్పడిన సమస్యలు ఉపాధి గణాంకాల భారీ తగ్గుదలకు కారణమై ఉండవచ్చని విమర్శకులు అంటున్నారు. విబి జిరామ్ జి, ఎంజిఎన్‌ఆర్‌ఇజిలోని డిమాండ్ ఆధారిత విధానం నుంచి మరింత నియంత్రిత, సరఫరా ఆధారిత విధానానికి మార్పును సూచిస్తోందని కార్మిక సంఘాలు, విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. వ్యవసాయ పనులు జరిగే కాలంలో ఉపాధిపై పరిమితులు విధించడం వల్ల ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు తక్కువగా ఉన్న కార్మికులు నష్టపోయే ప్రమాదం ఉందని వారు అంటున్నారు. అలాగే డిజిటల్ ధ్రువీకరణ, సాంకేతిక ఆధారిత అమలుపై కూడా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా డిజిటల్ ధ్రువీకరణలో ఇబ్బందులు ఎదుర్కొనే గ్రామీణ కార్మికులకు ఈ నిబంధనలు సమస్యగా మారవచ్చని విమర్శకులు పేర్కొంటున్నారు. న్యాయ వ్యవస్థలో 'సబ్ ఠీక్ హై క్యా'? విబి జిరామ్ జిలో ప్రధాన మార్పుల్లో ఒకటి వార్షిక ఉపాధి హామీని 100 నుంచి 125 రోజులకు పెంచడం. అయితే, గ్రామీణాభివృద్ధిపై పార్లమెంటరీ స్థాయి సంఘం చేసిన సిఫార్సు కంటే ఇది తక్కువ. 2025 మార్చి 12న సమర్పించిన నివేదికలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ, ప్రతి కుటుంబానికి హామీ ఇచ్చే ఉపాధి దినాలను 100 నుంచి కనీసం 150 రోజులకు పెంచాలని సిఫార్సు చేసింది. గ్రామీణ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ఎంజిఎన్‌ఆర్‌ఇజిను సమగ్రంగా సమీక్షించడంతో పాటు, పనుల స్వభావాన్ని విస్తరించాలని కూడా కమిటీ సూచించింది. కొత్త విధానంలో నైపుణ్యం లేని కూలీలకు ఏకరీతి వేతన రేటును నిర్ణయించే అవకాశం ఉన్నప్పటికీ, ద్రవ్యోల్బణానికి అనుగుణంగా వేతనాలను క్రమం తప్పకుండా సవరించే స్పష్టమైన విధానం లేదని విమర్శకులు అంటున్నారు. ధరలు పెరుగుతున్న సమయంలో వేతనాలకు తగిన సూచీ ఆధారిత సవరణలు లేకపోతే గ్రామీణ కార్మికుల వాస్తవ ఆదాయం తగ్గిపోయే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఇది పేద కుటుంబాలకు సామాజిక భద్రతా వలయంగా ఉండాల్సిన పథకం ప్రభావాన్ని బలహీనపరచవచ్చని అభిప్రాయపడుతున్నారు. విబి జిరామ్ జిలో కేంద్ర-రాష్ట్రాల మధ్య నిధుల భాగస్వామ్య విధానంలో కూడా మార్పు వచ్చింది. ఈశాన్య, హిమాలయ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం 90% వ్యయాన్ని భరిస్తుంది. ఇతర రాష్ట్రాలు, శాసనసభ కలిగిన కేంద్ర పాలిత ప్రాంతాల్లో 60:40 నిష్పత్తిలో కేంద్రం- రాష్ట్రాలు వ్యయాన్ని భరించాల్సి ఉంటుంది. ఫిస్కల్ మెమొరాండం ప్రకారం, వేతనాలు, మెటీరియల్, పరిపాలనా ఖర్చులతో కలిపి ఈ పథకం వార్షిక వ్యయం రూ. 1,51,282 కోట్లుగా అంచనా. ఇందులో కేంద్రం వాటా రూ. 95,692.31 కోట్లు కాగా, రాష్ట్రాలపై సుమారు రూ. 56,000 కోట్ల భారం పడనుంది. ఆర్థిక వనరులు పరిమితంగా ఉన్న రాష్ట్రాలపై పెరిగిన వాటా అదనపు ఆర్థిక ఒత్తిడిని కలిగించవచ్చని విమర్శకులు అంటున్నారు. ూ్రీంశీ =ఖు౦ - భాగవత్ నిజాయితీ ఎంత? వర్షపాతం, వ్యవసాయ పరిస్థితులపై ఆందోళనలు కొనసాగుతున్న సమయంలో గ్రామీణ ఉపాధి తగ్గడం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. దేశంలోని సుమారు సగం జిల్లాల్లో వర్షపాతం లోటుగా నమోదైందని, ఖరీఫ్ పంటల విస్తీర్ణం 26.50 శాతం తగ్గిందని అందుబాటులో ఉన్న సమాచారం సూచిస్తోంది. వ్యవసాయంలో అనిశ్చితి పెరిగినప్పుడు గ్రామీణ కుటుంబాలకు ఉపాధి, ఆదాయ భద్రత అవసరం మరింత పెరుగుతుంది. ఈ నేపథ్యంలో వ్యక్తి-పని దినాల తగ్గుదల కొత్త పథకం గ్రామీణ కుటుంబాలకు తగిన ఆదాయ మద్దతు అందించగలదా అనే ప్రశ్నలను లేవనెత్తుతోంది. మొత్తం ఉపాధి తగ్గినప్పటికీ, మహిళల భాగస్వామ్యం గణనీయంగా ఉంది. మొత్తం వ్యక్తి-పని దినాల్లో మహిళలు సుమారు 63 శాతం వాటాను కలిగి ఉన్నారు. ఇది చట్టబద్ధంగా నిర్దేశించిన కనీసం మూడో వంతు కంటే చాలా ఎక్కువ. దీంతో మొత్తం ఉపాధి గణనీయంగా తగ్గినప్పటికీ, గ్రామీణ మహిళలకు ఈ పథకం ఇప్పటికీ ముఖ్యమైన ఉపాధి వనరుగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. విబి జిరామ్ జి తొలి నెల ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఒకవైపు ఉపాధి హామీని 100 నుంచి 125 రోజులకు పెంచింది, మహిళల భాగస్వామ్యం కూడా గణనీయంగా ఉంది. మరోవైపు వ్యక్తి-పని దినాలు, ఉపాధి పొందిన కుటుంబాల సంఖ్యలో భారీ తగ్గుదల పథకం అమలు, అందుబాటు, ప్రభావంపై ప్రశ్నలను లేవనెత్తుతోంది. జులైలో నమోదైన తగ్గుదల కేవలం కాలానుగుణ పరిస్థితులు, ఎంజిఎన్‌ఆర్‌ఇజి నుంచి కొత్త విధానానికి మార్పు కారణంగానే జరిగిందా? లేక కొత్త పథకంలో మరింత లోతైన నిర్మాణాత్మక సమస్యలు ఉన్నాయా? అన్నది రాబోయే నెలల్లో స్పష్టమవుతుంది. అంతిమంగా, కాగితాలపై ఎన్ని రోజుల ఉపాధికి హామీ ఇచ్చారన్నది కాదు.. గ్రామీణ కార్మికులు అవసరమైన సమయంలో ఉపాధిని కోరగలరా, పొందగలరా, సకాలంలో పని, వేతనాలు అందుకోగలరా అన్నదే విబి జిరామ్ జి విజయానికి అసలు కొలమానం.

## అమెరికా గగనతలంలో తప్పిన ముప్పు

### ఢీకొనేంతగా దగ్గరకు వెళ్లిన రెండు విమానాలు

### ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ చాకచక్యంతో ప్రయాణికులు సేఫ్

న్యూయార్క్ : ఆకాశంలో అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన రెండు విమానాలకు పెను ప్రమాదం తప్పింది. రెండింటికి ఒకటే నంబర్ ఉండటంతో అవి ఒకే మార్గంలోకి వచ్చి దాదాపు ఢీకొన్నంత పని అయ్యింది. అయితే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. అమెరికాలోని ఆరిజోనా రాష్ట్రం ఫీనిక్స్ ప్రాంతంలో అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన రెండు విమానాలు గాల్లో ఎదురెదురుగా వచ్చాయి. ఫీనిక్స్ స్కైహార్బర్ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన జరిగింది. అందులో ఒక బోయింగ్ విమానం షికాగో నుంచి వస్తుండగా.. మరో విమానం అప్పుడే ఫీనిక్స్ నుంచి బయల్దేరింది. రెండింటికి ఒకటే ౧÷÷-లట్ నంబర్ ఉండటం (అమెరికన్ 2482), ప్రతికూల వాతావరణంవల్ల షికాగో విమానం ఆలస్యం కావడం రెండు విమానాలు ఒకే లైన్‌లోకి రావడానికి కారణమయ్యాయి. వేర్వేరు మార్గాల్లో వెళ్లే విమానాలకు ఎయిర్‌లైన్స్ ఇలా ఒకే నంబర్ ఇవ్వడం సాధారణమే. అయితే ఒకే కాల్ సైన్ ఉన్న విమానాలు ఒకే సమయంలో ఒకే ప్రదేశంలో ఉండటం మాత్రం అరుదుగా జరుగుతుంది. షెడ్యూలింగ్ పొరపాటు కారణంగా ఇలాంటి ఘటన చోటుచేసుకుంది. అయితే ఈ అసాధారణ పరిస్థితిని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ గుర్తించారు. అరైవల్, డిపార్చర్‌లో ఉన్న విమానాలకు వెంటనే వేర్వేరు సూచనలు చేశారు. అరైవల్‌లో ఉన్న విమానాన్ని ఎక్కువ ఎత్తు తీసుకోమని, డిపార్చర్‌లో ఉన్న విమానాన్ని తక్కువ ఎత్తులో ప్రయాణించమని సూచించారు. ఆ సూచనకు తగ్గట్టుగానే పైలట్లు తమతమ మార్గాలను మార్చుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. తాను 25 ఏళ్లుగా ఈ విధులు నిర్వర్తిస్తున్నానని, ఇలాంటి పరిస్థితి ఎన్నడూ చూడలేదని కంట్రోలర్ చెప్పారు.

## అప్పుడు అర్బన్ నక్సల్స్.... ఇప్పుడేమో దిమాగీ నక్సల్స్

### ప్రధాని ఎర్రకోట్ ప్రసంగంలో ప్రస్తావనపై విమర్శలు

### మండిపడుతున్న వివిధ రాజకీయ పార్టీల నేతలు


న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్రమోడీ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ఎర్రకోట పై నుంచి దిమాగీ నక్సల్స్ అనే వ్యాఖ్యలు చేయడం ప్రతిపక్షాల్లో ఆగ్రహానికి కారణమవుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగంలో ఉపయోగించిన దిమాగీ నక్సల్ పదంపై రాజకీయ వివాదం కొనసాగుతోంది. ప్రధాని మోడీ ఈ వ్యాఖ్యపై కాంగ్రెస్, సీపీఐ, సమాజ్‌వాదీ తదితర ప్రతిపక్షాలు మండిపడ్డాయి. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ మాట్లాడుతూ.. మోదీ గతంలో తన రాజకీయ ప్రత్యర్థులను అర్బన్ నక్సల్స్ అని పిలిచారని, ఇప్పుడు దిమాగీ నక్సల్స్ అంటున్నారని విమర్శించారు. ఇది ప్రధాని నిరాశకు సంకేతమని అన్నారు. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు దిమాగీ నక్సల్స్ అంటే ఎవరో చెబుతూ సోషల్ మీడియా పోస్ట్ పెట్టారు. దీనికి కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం వ్యంగ్యంగా స్పందిస్తూ.. తాను 'దిమాగీ నక్సల్స్‌గా ఉండటానికి గర్విస్తున్నారని అన్నారు. రిజిజు ప్రకారం, దిమాగీ నక్సల్స్ అంటే.. మావోయిస్టులకు మద్దతు ఇస్తూ భారత రాజ్యాంగాన్ని తిరస్కరించే వారు, వేర్పాటువాదులకు మద్దతు ఇచ్చేవారు, ఆర్టికల్ 370కు మద్దతు ఇచ్చేవారు, దేశ ఈశాన్య ప్రాంతాన్ని భారతదేశం నుంచి వేరు చేయడానికి చికెన్ నెక్‌ను తెంచాలని కోరుకునేవారు అని అన్నారు. ఇప్పుడు దిమాగీ నక్సల్స్ అనే పదంపై సీపీఎం, కాక్రోచ్ జనతా పార్టీ సహా పలువురు కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఎర్రకోటపై నుంచి జాతిని ఉద్దేశిస్తూ ప్రసంగించిన ప్రధాని నరేంద్రమోడీ.. అడవుల్లో ఆయుధాలు పట్టుకుని పోరాడిన నక్సలైట్లను దాదాపుగా అంతం చేశామని చెప్పారు. అయితే మావోయిస్టు భావజాలంతో ఉన్న దిమాగీ నక్సల్స్ఇంకా అవకాశాల కోసం చూస్తున్నారని, హింస, అశాంతికి దారి తీసే ప్రయత్నాలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. దేశాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాలను అడ్డుకోవాలంటే అలాంటి వారిని గుర్తించి ఏకాకులు చేయాలని మోడీ అన్నారు. ఈ పదాన్ని ఉపయోగించడంపై సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ స్పందించారు. ఈ పదాన్ని ప్రభుత్వాన్ని విమర్శించే వారిని, జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేపట్టే వారిని ఉద్దేశించి చేశారని ఆయన అన్నారు. గతంలో బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లను విమర్శించే వారిని 'అర్బన్ నక్సల్స్'గా ముద్ర వేశారని, ఇప్పుడు ఇదే తరహాలో 'దిమాగీ నక్సల్స్' అనే కొత్త పదాన్ని తీసుకువచ్చారని బేబీ అన్నారు. మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా నక్సలిజాన్ని అంతం చేశామని చెబుతున్న విధానంపై బేబీ ప్రశ్నలు లేవనెత్తారు. యువకులు, యువతను పట్టుకుని న్యాయపక్రియ ముందు నిలబెట్టే బదులుగా ఎన్‌కౌంటర్లు చేస్తున్నారని ఆరోపించారు.

## ఏకాగ్రతతోనే విజయం

**వ్యవసాయాత్మికా బుద్ధిః ఏకేహ కురునందన**

### బహుశాఖా హ్యనంతాశ్చ బుద్ధయో?వ్యవసాయినామ్

'ఓ కురునందనా.. అర్జునా! ఎవరి బుద్ధి అయితే వ్యవసాయాత్మికమై, నిరంతర ప్రయత్నశీలమై ఒకే మార్గంలో లక్ష్యం వైపు కేంద్రీకరించిన దృష్టితో స్థిరంగా పయనిస్తుందో అతను ఎన్ని అడ్డంకులు ఎదురైనా, ప్రపంచం మొత్తం తనకెదురుగా నిలిచినా తన సాధనా ప్రయత్నాన్ని విడువడు. ఎవరి బుద్ధి అనేక శాఖలుగా వ్యాప్తమై స్థిర సంకల్పాన్ని సాధించదో వారు దేనినీ సాధించలేరు' అంటాడు కృష్ణుడు. వ్యవసాయాత్మకం అనడం వల్ల నిశ్చయమైనది అని భావం. సాధారణంగా మనసుగా ఉన్నది.. మనస్, బుద్ధి, అహంకారం, చిత్తముల పేర నాలుగు విధాలుగా వ్యవహరిస్తుంది. మనస్.. చంచలమై లోక వ్యవహారాలను నిర్వహిస్తుంది. బుద్ధి.. మంచి చెడులను వివేకంతో నిర్ణయిస్తుంది. అహంకారం.. నేనే అనే భావనను కలిగిస్తుంది. చిత్తం.. సంచిత కర్మఫలాలను అందిస్తుంది. పట్టుదలతో చేసే ప్రయత్నం కర్మఫలితాలనూ మారుస్తుంది. విచక్షణ జ్ఞానంతో మనసును బుద్ధి నడిపిస్తే.. కర్తవ్యాన్ని త్రికరణ శుద్ధిగా నిర్వహించడం జరుగుతుంది. నేను, నావారు అనే భావనలకు పరిమితమైన బుద్ధి.. అహంకార మమకారాలకు ఆశ్రయమిస్తూ.. చంచలత్వాన్ని పొందుతుంది. నిరంతర సాధనవల్ల బుద్ధిని ఏకమార్గంలో ప్రవేశపెడితే.. అనేకత్వం ఏకత్వానికి మారుతుంది.. ఏకాగ్రతను సాధిస్తుంది. ఏ బాహ్య ప్రలోభాలకు, ఒత్తిడులకు లొంగకుండా తన కర్తవ్యాన్ని నిర్వహించడమే 'స్వధర్మం'. వ్యక్తి నిశ్చలమైన మనసుతో స్వధర్మాన్ని అనుష్ఠించాలి. గద్ద ఎంత ఎత్తులోనున్నా, భూమిపైనున్న తన లక్ష్యంపై ఎలాగైతే దృష్టి చెదరనీయదో.. అలాగే సాధకుడు కూడా తన లక్ష్యం నుంచి దూరంగా జరగకూడదు. అనునిత్యం తనను తాను ఆత్మావలోకనం చేసుకునే వ్యక్తి మనసు, వివిధ శాఖలుగా విస్తరించే అవకాశం తక్కువ.



ఆధ్యాత్మికం

# పేదల పథకాలను రద్దు చేస్తారా?

- కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ నిధులను వెంటనే విడుదల చేయాలి
- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి
- జిల్లా కలెక్టరేట్ ముందు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత







**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలో అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన – ప్రజా ప్రభుత్వం అంటూ కల్లబొల్లి మాటలతో ప్రజలను మాయ చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల పథకాలను రద్దు చేస్తారా? అని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి విమర్శించారు. పేదల పథకాలను నిర్వీర్యం చేసే కుట్రను విరమించుకోవాలని తెలంగాణలో పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసాగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల నిధులను వెంటనే విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించి కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రారంభించారని తెలిపారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహం తల్లిదండ్రులకు ఆర్థికభారం కాకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ పథకాలను అమలు చేశారని పేర్కొన్నారు. 2014లో ప్రారంభమైన ఈ పథకాల కింద మొదట రూ.51,000 ఆర్థిక సహాయం అందించగా, అనంతరం దానిని రూ.75,116కు, ఆ తర్వాత రూ.1,00,116కు పెంచినట్లు తెలిపారు. ఈ పథకాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఎంతోమంది ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించిందన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, లబ్ధిదారులకు సకాలంలో ఆర్థిక సహాయం అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం అందించే సహాయం ఆలస్యం కావడం వల్ల కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. పెండింగ్‌లో ఉన్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఆర్థిక సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. వివాహం జరిగిన తర్వాత కూడా నెలల తరబడి పథకం డబ్బుల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలనీ కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి ఈ పథకాలను అమలు చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వంకూడా రాజకీయాలకు అతీతంగా పేద ఆడబిడ్డల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పథకాలను నిరంతరాయంగా కొనసాగించాలని కోరారు. జిల్లాలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కింద పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కోరారు. పేద ఆడబిడ్డల వివాహాలకు భరోసాగా నిలిచిన ఈ పథకాలను నిర్వీర్యం చేస్తే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ప్రజాఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగిస్తూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ టీఎస్ టీఎస్ చైర్మన్ సిరిమల రాకేష్ ,జిల్లా గ్రంథాలసంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, మార్కు లక్ష్మణ్, కొయ్యడ సతీష్ గౌడ్, వెన్నం రవీందర్ బిఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సవంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మైనారిటీ విభాగం చైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్



**కరీంనగర్ టౌన్, ఆగస్టు16(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమీక్షా సమావేశానికి ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ సచిన్ సవంత్ విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం చైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్ ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సచిన్ సవంత్‌కు కాంగ్రెస్ పార్టీ ఖండూవా కప్పి ఘనంగా సత్కరించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్‌లతో కలిసి మహమ్మద్ తాజోద్దీన్ ఈ భేటీలో పాల్గొన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతం, మైనారిటీల సంక్షేమంపై ఈ సందర్భంగా పలు విషయాలను చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణం ఉదయ్ నగర్ కు చెందిన కే.నర్సమ్మ తనకు సొంత ఇల్లు భూమి లేదని నిరుపేద వికలాంగురాలిని, తనకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ అధికారికి రాస్తూ పెద్దపల్లి లో ఉన్న ఖాళీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అలాట్ చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. సుల్తానాబాద్ మండలం, కొదురుపాక గ్రామానికి చెందిన కోంర్ర అశోక్ 4.5 సంవత్సరాలుగా పక్షపాతంతో బాధ పడుతున్నానని తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని తన భార్యకు అవుట్సోర్సింగ్ ఉద్యోగం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీ కు రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండలం కాపుల పల్లి గ్రామానికి చెందిన పి. శంకర్ వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన పి. కొమురయ్య తాను సాదా బైనమాలు దరఖాస్తు పెట్టుకున్నానని అందులో కొన్ని వివరాలు తప్పుగా ఉన్నాయని వాటిని సరిచేసి తన భూమి సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్‌కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలరాజు మృతికి నివాళులర్పించిన మాజీ జెడ్పిటిసి ఉపసర్పంచ్ బాణావత్ కొండ




**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):ఆగస్టు 17:** మధిర నియోజకవర్గ బోనకల్ మండలో సోమవారం నాడు నేరేడు బాలరాజు మృతి చెందగా వారి భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన, (మాజీ జెడ్పిటిసి) ఉప సర్పంచ్ బానోతు కొండ వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చా ప్రగాఢ సానుభూతి తెలిపారు, ఈ కార్యక్రమంలో వేమూరి ప్రసాద్. బాజీ .మున్న. సిద్దు. భూషి. పత్తిపాటి సురేష్. నవీన్ .సంపత్. షేక్ జాన్ పాషా మరియు రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

## ఫార్వర్డ్ బ్లాక్‌లో భారీగా చేరికలు..



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని బండారి కుంట 19వ వార్డుకు చెందిన పలువురు యువకులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. కుక్క శ్రావణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకుడు కొలిపాక శ్రీనివాస్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి షాక్ ఇస్తూ..19వ వార్డుకు చెందిన మహమ్మద్ షఫీ (మార్కెట్) తన యూత్ సభ్యులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నుంచి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌లో చేరారు. కొలిపాక శ్రీనివాస్ నాయకత్వంలో పార్టీ కోసం పనిచేస్తామని వారు తెలిపారు. చేరికల సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ అణగారిన వర్గాలన్నీ ఐక్యంగా నిలిస్తే రాజ్యాధికారం సాధించడం సాధ్యమవుతుందని అన్నారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుక్క కనకరాజు, పేర్క సాగర్, మెహారాజ్, కుక్క చరణ్, మాచర్ల సాగర్, పేర్క సాయి నరేష్, శ్రావణ్, సృజిత్, గనీ, విజయ్, శ్రీనాథ్, తిరుమల్, నవాబ్, ఎండీ గౌస్, ఇంతియాజ్ ఖాన్, ఎండీ అహ్మద్, ఎండీ సోను, షకీల్, ఆఫీజు, చంద్ పాషా, నవీద్ హజార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వానితో ప్రజల సమస్యలకు పరిష్కారం: ఏఎంసి చైర్ పర్సన్ తిరుమల



**భూపాలపల్లి/కాటారం/ఆగస్టు – 17:(ది క్రైమ్ న్యూస్):** ప్రజలు సమస్యలు పరిష్కారించుకోవడానికి ప్రజా పాలన ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం ఎంతో దోహద పడుతుందని కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిరుమల అన్నారు. సోమవారం కాటారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమాన్ని సందర్శించారు. అన్ని శాఖల అధికారులు హాజరుకాగా, వివిధ సమస్యలపై ప్రజలు అందించిన ఆర్జీలను గూర్చి వాకాబు చేశారు. అధికారులంతా ఆర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలని కోరారు. మండలంలో నెలకొన్న ప్రధాన సమస్యలు అసైన్ భూములకు పట్టాలు, పల్లెలో పారిశుధ్య పనులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు శాఖల అధికారులను ఆదేశించారు ఎంపీడీఓ బాబు, ఎంఆర్ఓ నాగరాజు, పలు శాఖల అధికారులు ప్రజావాణిలో పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు ఖమ్మం ధర్నాకు భారీగా తరలి ఉపాధ్యాయులు

- ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపుకోకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తాం- పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు బ్రహ్మ రెడ్డి





**మధిర ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి ఆగస్టు 17:** పి ఆర్ టి యు మధిర, ఎర్రుపాలెం మండల శాఖల ఆధ్వర్యంలో,మధిర నుండి ఖమ్మం ధర్నాకు,భారీగా కదిలిన ఉపాధ్యాయులు పి ఆర్ సి , పెండింగ్ డి ఎలు విడుదల సిపిఎస్ రద్దు పై ప్రభుత్వం,మాట నిలుపుకోకపోతే,ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం పి ఆర్ టి యు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్,బ్రహ్మారెడ్డి ఆర్ సి, పెండింగ్ డి ఎ లను విడుదల చేయాలని సిపిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, సోమవారం నాడు పి ఆర్ టి యు ఖమ్మం జిల్లా శాఖఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ వద్ద తలపెట్టిన ధర్నాకు మధిర, ఎర్రుపాలెం మండలశాఖల ఆధ్వర్యంలో నుండి భారీ సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరైనట్లు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్. బ్రహ్మారెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడి 30 నెలలు దాటిందని, మేనిఫెస్టోలో పేర్కొని, ఇప్పటివరకు కూడా హామీలు నెరవేర్చకపోవడంతో పి ఆర్ టి యు ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ ప్రకటించాల్సి వచ్చిందని,ప్రభుత్వం మాట నిలుపుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఖమ్మం ధర్నాకు మధిర మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి పోలే సుధాకర్ ఎర్రుపాలెం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మదన్మోహన్ రెడ్డి బాబురావు, జిల్లా బాధ్యులు రవికుమార్ కొమ్ము శ్రీనివాసరావు సంగిరెడ్డి, నాగరాజు మధిర ఎర్రుపాలెం మండల బాధ్యులు పిల్లి నరసింహారావు జమీర్, జ్యోతి, అనసూయ రాఘవరావు, చిన్నప్ప, మండల బాధ్యులు నేతృతంలో బయలుదేరి వెళ్లారు.

## బహుజన కులాల ప్రతినిధులతో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా కమిటీ ఎన్నిక: అధ్యక్షుడిగా నిమ్మల అంజయ్య ముదిరాజ్



**కరీంనగర్ టౌన్, ఆగస్టు17(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ కార్యాలయంలో నూతన జిల్లా కమిటీ ఎన్నిక ఘనంగా జరిగింది. జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాఘవేంద్ర ముదిరాజు, రాష్ట్ర కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ సమక్షంలో ఈ ఎన్నిక నిర్వహించారు. అన్ని బహుజన, సబ్బండ కులాలకు సమ ప్రాధాన్యత కల్పిస్తూ మొత్తం 21 మంది కార్యవర్గ సభ్యులతో కూడిన కరీంనగర్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కరీంనగర్ జిల్లా నూతన కమిటీ అధ్యక్షులు నిమ్మల అంజయ్య ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి పల్లె రాజశేఖర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుపోలే శ్రీనివాస్ యాదవ్, కవ్వంపల్లి మల్లేష్ మహారాజ్, మహ్మద్ మునోవర్ దూదేకులకార్యదర్శులు: తమ్మనవేని రాములు యాదవ్, ఆవుల శ్రీనివాస్ (మున్నూరు కాపు), గజ్జెల రవీందర్ (ఎస్సీ)సహాయ కార్యదర్శులు: చట్టేపల్లి నరేందర్ (మున్నూరు కాపు), రంగనవేణి రవీందర్ ముదిరాజ్, జెరిపోతుల నాగరాజు మహారాజ్, కోశాధికారి బోదాసు ప్రవీణ్ వడ్డెరసోషల్ మీడియా ఇన్‌చార్జ్లు కనుకుట్ల సతీష్ నేత (పద్మశాలి), బొంగిని రమేష్ గౌడ్ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రాఘవేంద్ర ముదిరాజు మాట్లాడుతూ, బహుజన కులాల ఐక్యత కోసమే ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో బీసీ, ఎస్సీ, ఎస్టీల హక్కుల సాధన కోసం, సమస్యల పరిష్కారం కోసం ఈ నూతన కమిటీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల ప్రతినిధులు, నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

### కమిషనరేట్ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీల స్వీకరణ



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. బాధితుల నుండి అందిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి చట్టపరమైన నిబంధనల ప్రకారం సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. స్వయంగా వినతులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. సమస్యలపై పారదర్శకంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతగా పరిగణించి నిర్ణీత సమయంలో పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ శాంతిభద్రతలను పరిరక్షించడంతో పాటు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ నిరంతరం కృషి చేస్తోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి పరిపాలన కె శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మధిర మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి




**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 17:** ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క మండల కేంద్రంలోని ప్రజావాణిని కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో సోమవారం నాడు మధిర మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి వెంకటేశ్వర్లు, తాహాసిల్దార్ రాంబాబు కమిషనర్ సామ్యూల్ పాల్మ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. పలుసమస్యలపై ప్రజావాణిలో తమయొక్కవిన్నతులనుఅధికారులకు అందజేశారు.

# తులం బంగారం కోసమే కళ్యాణ లక్ష్మిని ఎత్తగొట్టే కుట్ర చేస్తుంది కాంగ్రెస్ పార్టీ

## ● బిఆరెస్ మండల కన్వీనర్ అయ్యోరి రాజేష్



**ధర్మపురి, ఆగష్టు 17, (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలోని పేదింటి మహిళలు తులం బంగారం అడుగుతున్నందుకే కళ్యాణ లక్ష్మిని ఎత్తగొట్టే కుట్ర చేస్తుందని కాంగ్రెస్ పార్టీ అని బిఆరెస్ మండల కన్వీనర్ అయ్యోరి రాజేష్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం సోమవారం ధర్మపురి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలో కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం నిలిపివేసిన సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం అమలు చేసేలా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి కనువిప్పు కలుగచేయాలని వినతి పత్రం అందించారు. స్థానిక తహసీల్దార్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలనీ వినతి పత్రం ఇవ్వడం జరిగిందని బిఆరెస్ నాయకులు పేర్కొన్నారు. తదనంతరం ధర్మపురి మండల కన్వీనర్ అయ్యోరి రాజేష్ కుమార్ మీడియా తో మాట్లాడుతూ హైకోర్టు తీర్పు సాకుతో పేదింటి ఆడబిడ్డల భరోసా అయినా కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాన్ని ఎత్తివేసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తుంది అని ఆవేదన వ్యక్తంచేశారు. కళ్యాణ లక్ష్మి అంశంలో హైకోర్టులో కౌంటర్ వేయకుండా కాంగ్రెస్ కుట్ర చేసిందని ఈ సందర్భంగా రాజేష్ పేర్కొన్నారు. ముఖ్య మంత్రి, మంత్రుల అవినీతి అంశాల్లో కోట్ల రూపాయలు చెల్లించి ప్రైవేటు లాయర్లను పెట్టుకునే ప్రభుత్వం ఈ అంశంలో ఎందుకు కౌంటర్ వెయ్యలేదని బిఆరెస్ కన్వీనర్ రాజేష్ ప్రశ్నించారు. ఆడబిడ్డలు తులం బంగారం అడుగుతున్నందుకే పూర్తిగా కళ్యాణ లక్ష్మిని ఎత్తగొట్టే కుట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. హైకోర్టు తీర్పును సాకుగా చూపుతూ లక్షలాది పేద కుటుంబాలకు అండగా నిలిచిన ఈ పథకాలను ఎత్తివేసేందుకు ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కేవలం ఒక సంక్షేమ పథకం మాత్రమే కాదని, తెలంగాణ పేద కుటుంబాల ఆడబిడ్డల భవిష్యత్తు, ఆత్మగౌరవంతో ముడిపడిన కార్యక్రమాలని రాజేష్ గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడిన వెంటనే పేద కుటుంబాల్లో ఆడబిడ్డ పెళ్లి ఎంతటి ఆర్థిక భారమో గుర్తించిన కేసీఆర్ 2014 అక్టోబర్ 2న ఈ పథకాలను ప్రారంభించారని పేర్కొన్నారు. రూ. 51 వేల ఆర్థిక సహాయంతో ప్రారంభమైన ఈ పథకాన్ని దశలవారీగా రూ.75,116కు, అనంతరం రూ.1,00,116కు పెంచారని ఈ సందర్భంగా రాజేష్ గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో సుమారు 13 లక్షల మంది ఆడబిడ్డల కుటుంబాలకు రూ.13 వేల కోట్ల మేర ఆర్థిక సహాయం అందిందన్నారు. కోవిడ్ వంటి తీవ్రమైన ఆర్థిక సంక్షోభ సమయంలోనూ కేసీఆర్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి ద్వారా పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలిచిందని రాజేష్ గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కళ్యాణలక్ష్మితో పాటు ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాన్ని బలోపేతం చేయాల్సింది పోయి దానినే రద్దు చేసేందుకు ప్రయత్నిస్తోందని బిఆరెస్ మండల కన్వీనర్ అయ్యోరి రాజేష్ విమర్శించారు. కళ్యాణ లక్ష్మి కోసం ఎదురు చూస్తున్న ప్రతి ఆడబిడ్డ ఇప్పుడు ఎన్నికల హామీ ప్రకారం తులం బంగారం కూడా డిమాండ్ చేస్తుండటంతో, ఆ ప్రశ్నల నుంచి తప్పించుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసే ప్రయత్నం చేస్తోందని బిఆరెస్ నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి ఎంత దారుణంగా మారిందో అర్హులైన లబ్ధిదారులే చెబుతున్నారని ఈ సందర్భంగా బిఆరెస్ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్రంలో పెళ్లిళ్లు జరిగి చాలా కాలం గడిచినా, కొందరికి పిల్లలు పుట్టినా కూడా తమకు రావాల్సిన కళ్యాణ లక్ష్మి సహాయం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారని ధ్వజమెత్తారు. పెండింగ్‌లో ఉన్న అన్ని అర్హులైన దరఖాస్తులను వెంటనే పరిష్కరించి, ఆర్థిక సహాయాన్ని విడుదల చేయాలని బిఆరెస్ నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కళ్యాణ లక్ష్మి అంశం హైకోర్టు పరిధిలో ఉన్న సమయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై మండిపడ్డారు. నాలుగుసార్లు గడువు ఇచ్చినా ప్రభుత్వం కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని ఈ సందర్భంగా బిఆరెస్ నాయకులు ప్రశ్నించారు. పేదింటి ఆడబిడ్డల ప్రయోజనాలకు సంబంధించిన కీలకమైన అంశంలో ప్రభుత్వం సరైన వాదనలు ఎందుకు వినిపించలేకపోయిందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సంగి సత్తెమ్మ, బుగ్గారం, వెల్గటూర్, ఎండపెల్లి, ధర్మారం, గొల్లపెల్లి, పెగడపెల్లి తాజా మాజీ మండల అధ్యక్షులు గాలిపెల్లి మహేష్, చల్లూరి రాంచందర్ గౌడ్, సింహాచలం జగన్, రాచూరి శ్రీధర్, గోస్కుల జలంధర్, లోక మల్లారెడ్డి. పట్టణ కన్వీనర్ బండారి రంజిత్ సీనియర్ నాయకులు ఒడ్నాల మల్లేశం, సంగి శేఖర్, చిలువేరి శ్యామ్ సుందర్ మరియు మాజీ సర్పంచ్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు వివిధ గ్రామాల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత క్యాన్సర్ శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ కన్నం సాహెబ్

## ● గ్రామ ప్రజలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష చేయడం సంతోషకరం: మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్





**మధిర ప్రతినిధి ది క్రైమ్ న్యూస్ ఆగస్టు 17 :** మధిర మండలం తొండల గోపవరం గ్రామపంచాయతీలో సోమవారం నాడు ఉచిత క్యాన్సర్ శిబిరాన్ని ప్రారంభించిన స్థానిక సర్పంచ్ షేక్ కన్నశీ సాహెబ్ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ డాక్టర్ శ్రావణ్ కుమార్లు ఈ సందర్భంగా అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో గ్రామీణ ప్రాంతాలలో మహిళలు ఎక్కువగా క్యాన్సర్ మహమ్మారికి గురవుతున్నారని అటువంటి వారిని లక్ష్యం చేసుకుని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలకు పురుషులకు 20వేల వరకు విలువచేసే క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఉచితశీగ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ముందుకు రావడం చాలా సంతోషకరమని మహిళలు ఈ వ్యాధి గురించి డాక్టర్ కు చెప్పుకోవడానికి సిగ్గుతో భయంతో వ్యాధి ప్రారంభ దశలోనే నిర్ధారణ చేసుకోవడంలో విఫలం అవడం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతూ ఉన్నారని మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండటం కొరకు ఈ శిబిరం ఎంతగానో సహాయపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కోఆర్డినేటర్ మైకేల్ స్టాఫింగ్ నర్స్ కళ్యాణి రవళి ఈశ్వర్ చంద్ర మధు స్థానిక వైద్యాధికారులు కోట వెంకటేశ్వరరావు ఏఎన్ఎం లు భారతి నాగమణి ఆశ కార్యకర్తలు వేల్పుల విజయ షేక్ నాగూర్ బి నాగమణి స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు నరెడ్ల వెంకటరెడ్డి సూర్యదేవర వెంకటేశ్వరరావు వాసిరెడ్డి వెంకట్రావువార్డు మెంబర్లు బొబ్బిళ్ళ వీర వెంకయ్య మేడేపల్లి భవాని శివ చేబ్రోలు కృష్ణ చేబ్రోలు సాంబయ్య మేడేపల్లి మాధవరావు తలుపుల నాగేశ్వరావు ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 18న ఛలో హైదరాబాద్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

## - విగ్రహావిష్కరణ మహోత్సవం గౌడ బంధువులు జయప్రదం చేయండి





**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగష్టు 17:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 18న నిర్వహించనున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న గౌడ కుల బంధువులు పెద్ద సంఖ్యలో కదలి జయప్రదం చేయాలని కోరుతూ ఖమ్మంలో గౌడ సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్ నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘాల నాయకులు గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర బాధ్యులు అమరగాని వెంకన్న గౌడ్, సీనియర్ న్యాయవాది బిచ్చాల తిరుమలరావు గౌడ్ మాట్లాడుతూ. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గౌడ సమాజంతో పాటు అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడని అన్నారు. ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గౌడ సంఘాల ప్రతినిధులు, నాయకులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 18న హైదరాబాద్లో జరిగే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో తరలి వెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గౌడ సంఘాలన్నీ సమన్వయంతో పనిచేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు ఊడుగు శ్రీనివాస్ రావు గౌడ్, బోడపట్ల వెంకన్న గౌడ్, చిత్తలూరి రవి గౌడ్, అంబాల వెంకటేశ్వర్లు గౌడ్, మారకం లింగయ్య గౌడ్, బొల్లికొండ దర్గయ్య గౌడ్, దూసరి శ్రీరాములు గౌడ్, పోకపల్లి నాగరాజు గౌడ్, బండి నాగేశ్వరరావు గౌడ్, కుక్కల నాగేశ్వరరావు గౌడ్, బొల్లికొండ శరత్ గౌడ్, బొలగాని శ్రీనివాస్ గౌడ్,బోడపట్ల సుదర్శన్ గౌడ్, బంధం నాగేశ్వరరావు గౌడ్, వట్టికూటి ఉమాదేవి గౌడ్, తోడేటి దుర్గా ప్రసాద్ గౌడ్, గండు యాదగిరి గౌడ్, గూడిద శ్రీనివాస్ గౌడ్, టేకుమట్ల హుస్సేన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కాలనీల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధుల కేటాయింపు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## అంజనాద్రి నగర్‌లో రూ.20 లక్షలతో యుజిడి పనులకు శంకుస్థాపన



**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్)అమీన్ పూర్:** నూతనంగా ఏర్పడుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని నర్రేగూడెం అంజనాద్రి నగర్ కాలనీలో రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న యుజిడి (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ) పనులకు సోమవారం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీ, తాగునీరు తదితర సౌకర్యాలను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. నూతన కాలనీల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ వాటిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. యుజిడి పనులు పూర్తయితే కాలనీ ప్రజలకు మురుగునీటి సమస్య నుంచి శాశ్వత పరిష్కారం లభిస్తుందని, పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని ఎమ్మెల్యే అన్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలరాజు, ఇంజనీరింగ్ విభాగం డిప్యూటీ ఇంజనీర్ వెంకటరమణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పథకాలు అమలు చేయసాధకకానే కాంగ్రెస్ కట్టు కథలు: ముఖ్యమంత్రి ఏడ దొరకవట్టిండో ఈ విజయ గోపాలున్ని..?



**మానకొండూర్, ఆగష్టు17(ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి పథకంపై హైకోర్టు స్టే విధించడాన్ని బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాళ్ళపల్లి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు.మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నిరసనలలో పాల్గొని మాట్లాడుతూ.... పదేండ్లు బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాని ఫిర్యాదు ఇప్పుడే ఎందుకు వచ్చిందని,పథకాలపై రాని సోయి న్యాయవాదికి ఇప్పుడే ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు.పథకాలను అమలు చేసే ఉద్దేశం లేకనే నాడు ఓటుకు నోటు అలోచనలలో ప్రావీణ్యం ఉన్న ముఖ్యమంత్రి ఇలాంటి ఆలోచనలనలకు ఆజ్యం పోస్తున్నారని విమర్శించారు.అధికారంలోకి వచ్చినప్పటినుండీ ఒక్క హామీ అమలు చేయకపోగా తులం బంగారం దేవుడేరుగు ఉన్న హామీనీ నిలిపివేసేలా రేవంత్ రెడ్డి పథకం పన్నుతున్నారని విమర్శించారు.అసలు న్యాయవాది విజయ్ గోపాల్ ఎవరని,గత పదేండ్లలో గుర్తుకురాని ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఎందుకు వచ్చిందని,ఈ విజయ్ గోపాల్ ను పురుమాయించింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డేనని ఆరోపించారు.ఈ దిక్కుమాలిన ఆలోచన వెనక్కి తీసుకుని, తక్షణమే కళ్యాణ లక్ష్మి పథకాన్ని బందువెట్టాలన్న ఆలోచన వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని రసమయి హెచ్చరించారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, పార్టీ మహిళా నాయకురాళ్ళు,అన్ని మండలాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో నిరసనలో పాల్గొన్నారు.

## చేగుర్తి గ్రామంలో ఘనంగా జెండా ఆవిష్కరణ ఎమ్మార్పీఎస్ మహిళా కమిటీ ఎన్నిక





**కరీంనగర్ టౌన్, ఆగష్టు 17(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ రూరల్ మండలం చేగుర్తి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. దండు వరలక్ష్మి మాదిగ కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షురాలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చేగుర్తి గ్రామ నూతన మహిళా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రుద్రారం రామచంద్ర మాదిగ, కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జ్ మంద రాజు మాదిగ, దండు అంజయ్య తదితరులు హాజరై మాట్లాడారు. మాదిగల హక్కుల పోరాటంలో మహిళల పాత్ర కీలకమని వారు పేర్కొన్నారు.చేగుర్తి గ్రామ ఎమ్మార్పీఎస్ మహిళా కమిటీ అధ్యక్షురాలు ఆరెపల్లి వసంత మాదిగ,ప్రధాన కార్యదర్శి సామనపల్లి కావ్య మాదిగ,ఉపాధ్యక్షులు కాంపల్లి మాధవి, ఆరెపల్లి సుగుణ, చామనపల్లి వనిత,కార్యదర్శులు గాడిపెల్లి కనకలక్ష్మి, గాలిపల్లి సరిత, ఆరెపల్లి వసంత, కాంపల్లి రాజవ్వ, చామనపల్లి హనుమవ్వ,కమిటీ సభ్యులు కాంపల్లి లక్ష్మి, చామనపల్లి సూరమ్మ, సామనపల్లి లక్ష్మి మాదిగ, ఎలుకపల్లి మాధవి మాదిగ,ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు రాజు మాదిగ, బొమ్మకల్ అధ్యక్షురాలు సోనీ మాదిగ, రాజేశ్వరి మాదిగ, స్థానిక నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'జై మాదిగ.. జై మందకృష్ణ మాదిగ' అంటూ నాయకులు నినాదాలు చేశారు.

## నీట్ లాంగ్ టర్మ్ ఉచిత కోచింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

### పెద్దపెల్లి జిల్లా సాంఘిక సంక్షేమ గురుకులాల సమన్వయ అధికారి ఊటూరి శ్రీనాథ్



**రామగిరి, ఆగస్టు 17(ది క్రైమ్ న్యూస్):-** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో లాంగ్ టర్మ్ నీట్ శిక్షణకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పెద్దపెల్లి జిల్లా సాంఘిక సంక్షేమ గురుకులాల సమన్వయ అధికారి ఊటూరి శ్రీనాథ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. బాల, బాలికలకు వంద చొప్పున సీట్లు ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్ లో టీజీఎస్ డబ్ల్యూఆర్ ఫౌండేషన్ సీవోఈ చిలుకూరులో బాలురకు, మహేంద్ర హిల్స్ ఫౌండేషన్ సీవోఈలో బాలికలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ బైపీసీ ఉత్తీర్ణులై, నీట్-2026 రాసిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరీల విద్యార్థులు నీట్ శిక్షణకు అర్హులని పేర్కొన్నారు. ఈ నెల 22 లోగా సంబంధిత వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకోవడానికి ఎటువంటి ఫీజు అవసరం లేదని పేర్కొన్నారు. దరఖాస్తు అనంతరం ధ్రువపత్రాలను జతపర్చి దరఖాస్తు పత్రాన్ని పెద్దపల్లి జిల్లా డిసిఓ కేంద్రం అయిన మంథని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో పనివేళలో అందజేయాలని సూచించారు.

## తిరుపతి పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**సంగారెడ్డి జిల్లా(ది క్రైమ్ న్యూస్):** పటాన్ చేరు పట్టణానికి చెందిన సీసాల రాజు ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహిస్తున్న పటాన్ చేరు టూ తిరుపతి పాదయాత్రను సోమవారం ఉదయం పట్టణంలోని మహంకాళి దేవాలయం వద్ద పటాన్ చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. భక్తిశ్రద్ధలతో వరుసగా 22 సంవత్సరాలుగా తిరుపతికి పాదయాత్ర నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఆధ్యాత్మిక విశ్వాసంతో చేపడుతున్న ఈ పాదయాత్ర విజయవంతంగా సాగాలని, యాత్రికులందరికీ శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. అనంతరం కిష్టారెడ్డిపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు మాణిక్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తిరుపతి పాదయాత్రను కూడా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా యాత్రికులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారు సురక్షితంగా తిరుపతి చేరుకుని స్వామివారిని దర్శించుకోవాలని ఆకాంక్షించారు.

# పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యే మా లక్ష్యం

- తెల్లాపూర్‌లో రూ.48 కోట్లతో క్యూర్ అర్బన్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన
- ఎకరా విస్తీర్ణంలో ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే ప్రాంగణంలో విద్యాబోధన
- డిజిటల్ తరగతి గదులు, ఆధునిక ల్యాబ్‌లు, లైబ్రరీ, విశాలమైన ఆటస్థలాలతో అత్యాధునిక వసతులు..
- పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్) రామచంద్రపురం:** పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను ఉచితంగా అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని పటాన్ చేరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో ఆర్థిక స్థోమత కారణంగా ఏ విద్యార్థి కూడా నాణ్యమైన విద్యకు దూరం కాకూడదన్న ఉద్దేశంతో విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని సర్వే నంబర్ 323లో రూ.48 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న క్యూర్ అర్బన్ స్కూల్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎకరా విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ ప్రతిష్టాత్మక పాఠశాలలో ప్రీ–ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యాబోధన ఒకే ప్రాంగణంలో కొనసాగుతుందని తెలిపారు. విద్యార్థులకు చిన్ననాటి నుంచే నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం, క్రీడలు, సృజనాత్మకత వంటి అంశాల్లో సమగ్ర అభివృద్ధి కల్పించేలా పాఠశాలను తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. "పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు కార్పొరేట్ పాఠశాలల్లో లభించే స్థాయి విద్యను ప్రభుత్వ పాఠశాలలోనే అందించాలన్నదే మా సంకల్పం. విద్యార్థుల ఆర్థిక పరిస్థితి వారి భవిష్యత్తుకు అడ్డంకి కాకూడదు. ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించాలి" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అత్యాధునిక వసతులతో విద్యా కేంద్రంగా.. క్యూర్ అర్బన్ స్కూల్‌లో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, అత్యాధునిక సైన్స్ ల్యాబ్‌లు, కంప్యూటర్ ల్యాబ్‌లు, సమృద్ధిగా పుస్తకాలతో కూడిన లైబ్రరీలు, విశాలమైన ఆటస్థలాలు, ఇతర ఆధునిక విద్యా సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. విద్యతో పాటు క్రీడలు, సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సృజనాత్మకత తదితర అంశాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల సమగ్ర వికాసానికి బలమైన పునాది వేయనున్నట్లు చెప్పారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా.. తెల్లాపూర్, పరిసర ప్రాంతాల్లో వేగంగా పెరుగుతున్న జనాభా, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆధునిక ప్రభుత్వ పాఠశాల అవసరం ఎంతో ఉందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఈ పాఠశాల అందుబాటులోకి వస్తే తెల్లాపూర్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోని వందలాది మంది పేద,



మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకే ప్రాంగణంలో ప్రీ–ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యను అందించడం ద్వారా విద్యార్థులకు నిరంతర, సమగ్ర విద్యా వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనేలా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను పాఠశాలలో కల్పించనున్నట్లు చెప్పారు. పనులు వేగంగా పూర్తి చేయాలి పాఠశాల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, నిర్ణీత గడువులోగా వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఎలాంటి నాణ్యతా లోపాలకు తావులేకుండా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సోమిరెడ్డి, రాములు గౌడ్, దేవేందర్ యాదవ్, మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్





**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగష్టు17:** ప్రజావాణిలో తమ సమస్యలు తెలుపుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. రఘునాధపాలెం మండలం పాపటపల్లి గ్రామానికి చెందిన చౌడవరపు దుర్గమ్మ తన కుమారుడు తనను అనేక బాధలు పెడుతున్నారని అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కల్లూరు మండలం ఓబులరావు బంజర గ్రామానికి చెందిన భూక్యా మురళీ తాను శారీరకంగా దివ్యాంగుడినని తాను డిగ్రీ బీకాం కంప్యూటర్ చదివానని తనకు ఏదైనా ప్రభుత్వ శాఖలో ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఉపాధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొణిజర్ల మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన రైతులు సర్వేనెంబర్ 19 లో తమ పూర్వీకుల నుంచి వారసత్వంగా వ్యవసాయం సాగు చేసుకుంటున్నామని, సర్వే నెంబర్ 19 అటవీ భూమికి సరిహద్దున ఉన్నందున పట్టా పాస్ పుస్తకాలు రాలేదని, 1950 మ్యాపు ప్రకారం తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ చర్యలు తీసుకోవాలని తెలిపారు. మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సభ్యులు తమకు నాలుగు నెలలుగా పెండింగ్ ఉన్న జీతాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఎస్ ఈ మిషన్ భగీరథకు రాస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన కే. ఉపేందర్ తాను రెండు సంవత్సరాలుగా ర్యాపిడో బైక్ నడుపుకుంటున్నాని, ఎస్సీ కార్పొరేషన్ లో ఆటో కొరకు దరఖాస్తు చేసుకున్నానని చాలా పేదరికంలో ఉన్నానని తనకు ఆటో ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈవో దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# సంతాన నాగమ్మకు పూజలు ఘనం.. సౌకర్యాలు శూన్యం

● భక్తుల నమ్మకం -పాలకుల నిర్లక్ష్యం ● రోడ్డు లేదు.. నీళ్లు లేవు.. పూజారి లే(రా)డు! ● సౌకర్యాల కల్పనలో పాలకవర్గం విఫలం.

**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గూడెం గ్రామ శివారులో నక్కల వాగు ఒడ్డున వెలసిన సంతాన నాగమ్మ (నాగదేవత)కు నాగుల పంచమి సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గూడెం గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. సంతానం కోసం మొక్కుకున్న దంపతుల కోర్కెలు తీరుతున్నాయన్న విశ్వాసంతో సంతాన నాగమ్మగా ఈ దేవతకు ప్రత్యేక గుర్తింపు ఏర్పడింది. తమ కోరికలు నెరవేరాయని నమ్ముతున్న భక్తులు ఆలయ అభివృద్ధికి తమ వంతుగా విరాళాలు అందిస్తూ వస్తున్నారు. రోజురోజుకూ భక్తుల తాకిడి పెరుగుతున్నా ఆలయానికి మాత్రం కనీస వసతులు కల్పించడంలో గ్రామపాలకులు చతికిలపడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. భక్తుల భక్తి ఒకవైపు.. పాలకుల నిర్లక్ష్యం మరోవైపు అన్నట్టు తయారయింది. ఆలయం చుట్టూ ఉన్న చెత్తాచెదారాన్ని భక్తులే శుభ్రం చేసుకోవలసి రావడం పాలక వర్గానికి ఈ ఆలయం పై ఉన్న శ్రద్ధ చెప్పకనే చెబుతున్నది. నాగుల పంచమి వంటి ప్రత్యేక పర్వదినాల్లోనైనా భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. ఆలయానికి సరైన రహదారి లేక భక్తులు అవస్థలు పడుతుంటే.. తాగునీటి సౌకర్యం కూడా అందుబాటులో లేకపోవడం పాలకుల పనితీరుకు అద్దం పడుతోందని భక్తులు మండిపడుతున్నారు. గతంలో భక్తుల కోసం బోర్‌వెల్ ఏర్పాటు చేస్తామని, ఈ ఆలయం పక్కనుండి వెళ్లే గూడెం--భీమరపల్లి రహదారి నిర్మిస్తామని ఇచ్చిన హామీలు ఇదే వాగు వరదలో కొట్టుకుపోయాయా? ఏమయ్యాయని ప్రశ్నిస్తున్నారు. హామీలు కొండంత.. పనులు మాత్రం గోరంత కూడా లేవని విమర్శిస్తున్నారు. పండుగ రోజున కూడా పూజారి రా(లే)ని దుస్థితి నెలకొన్నది. నాగుల పంచమి రోజున ఆలయానికి పూజారి కూడా అందుబాటులో లేకపోవడంతో భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం



చేశారు. చివరకు భక్తులే తమకు తోచిన విధంగా అమ్మవారిని అలంకరించి,పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. భక్తులు పెరుగుతున్నారు.. నమ్మకం పెరుగుతోంది.. దాతల సహకారం పెరుగుతోంది.. కానీ ఆలయానికి సౌకర్యాలు మాత్రం పెరగడం లేదు! ఇకనైనా పాలకులు, ప్రజాప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా స్పందించి రోడ్డు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, పూజారి వంటి కనీస సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయాన్ని అభివృద్ధి చేయాలని భక్తులు కోరుతున్నారు. లేకపోతే భక్తుల నమ్మకాన్ని ఓట్ల కోసం ఉపయోగించు కోవడం తప్ప.. ఆ నమ్మకానికి విలువ ఇవ్వడం లేదనే విమర్శలు మరింత తీవ్రం కావడం ఖాయం.

# మండల స్థాయిలోనే ప్రజల సమస్యలకు పరిష్కారం..

**- రామగిరి మండల స్థాయిలో తొలిరోజు ప్రజావాణి - ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీడీవో శైలజారాణి - ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు ఆర్జీల స్వీకరణ**



**రామగిరి,ఆగస్టు 17(ది క్రైమ్ న్యూస్):** ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం "రామగిరి మండల ప్రజా పరిషత్" కార్యాలయాల్లో సోమవారం నుండి "ప్రజావాణి" కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.ప్రజల సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని రామగిరి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో శైలజారాణి, తహసీల్దార్ సుమన్ ప్రారంభించారు. ఈ "ప్రజావాణి" కార్యక్రమాన్ని ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించాలని, అన్ని శాఖల అధికారులు "ప్రజావాణి" కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి విధితమే. ఇందులో భాగంగా "రామగిరి మండల ప్రజా పరిషత్" కార్యాలయంలో "ప్రజావాణి" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో మండలంలోని వివిధ గ్రామాల్లో నుండి వచ్చిన ప్రజల నుండి అధికారులు రెవెన్యూ -4,పంచాయతీ రాజ్ -2,మొత్తం -6 దరఖాస్తు, విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. ఎంపీడీవో తేజ మాట్లాడుతూ.. గతంలో ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలంటే ప్రతి సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేదన్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి మండల కేంద్రంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇకపై రామగిరి మండల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే సంబంధిత అధికారులను కలిసి దరఖాస్తులు అందజేయవచ్చని చెప్పారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల సమస్యలను స్వీకరించి, వాటిని పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే అన్ని రకాల దరఖాస్తులను స్వీకరించి సంబంధిత శాఖలకు పంపించి పరిష్కార మార్గం చూపించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడివో శైలజారాణి, తహసీల్దార్ సుమన్,8 అఇని శ్రీఅఇవ సీఐ ప్రసాద్ రావు, రామగిరి ఎస్సై తాడవేనా. శ్రీనివాస్, ఎంపీవో సమ్మిరెడ్డి,ఎమ్ఈఓ ఏ . కొమరయ్య,ఏఈపిఆర్ ఎమ్.వరలక్ష్మి, ఏపీఎం డి . పద్మ, ఎస్ .మధు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణ షీ టీం లక్ష్యం



**రామగిరి,ఆగస్టు 17(ది క్రైమ్ న్యూస్):-**మహిళల రక్షణ షీ టీం లక్ష్యం అని షీ టీం సభ్యురాలు స్నేహలత అన్నారు. సోమవారం రామగుండం సి. పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో పెద్దపెల్లి షీ టీమ్ వారు, 8 ఇంక్లైన్ కాలనీ లోని స్పందన హై స్కూల్ విద్యార్థులకు షి టీమ్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది అందులో భాగంగా షీ టీమ్ మెంబర్ స్నేహలత మాట్లాడుతూ, గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి, టీనేజ్ గురించి, విద్యార్థులు తెలియని వారి పట్ల ఎలా ఉండాలి అని , జూశీఎంశీ యాక్ట్ గురించి, సోషల్ మీడియా ప్రభావం పిల్లలపై ఎలా ఉంది, విద్యార్థుల ప్రవర్తన నియామవాలి గురించి తెలిపారు మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై, యాంటీ డ్రగ్స్ గురించి తెలిపారు ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిఘా ఉంటుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు , అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100/112 నంబర్ కు డయల్ చేయాలని, అలాగే అన్లైన్ మోసాలకు గురైతే 1930 కి ఫోన్ చేయాలనీ, మహిళలకు ప్రయాణ సమయం లొ ట్రావెలింగ్ సేఫ్టీ అప్ టి - సేఫ్ ఆప్ వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమం లొ హెడ్ మాస్టర్ రవీందర్ రావు , ఉపాధ్యాయులు, షీ టీమ్ సభ్యులు, సురేష్, మౌనిక పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు



**రామగిరి,ఆగస్టు 17(ది క్రైమ్ న్యూస్):-** కమాన్ పూర్ మండలంలో సోమవారం నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. శ్రావణమాసం శుక్లపక్ష పంచమి సందర్భంగా నాగుల చవితి వేడుకలను నిర్వహించారు. నాగుల పంచమి హిందువులకు చాలా పవిత్రమైన పండుగ నాగదేవతను పలువురు మహిళలు పూజించారు. మండలంలో గుండారం జూలపల్లి పేరా పల్లి రొంపి కుంట, నాగారం, పెంచికలపేట, తదితర గ్రామాల్లో పుట్టల వద్ద పూజలు చేసి పసుపు కుంకుమ పువ్వులు పాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంతానం కోసం సర్పదోషం రాహువు కేతు దోషం పోవడానికి మొక్కులు మొక్కుకున్నారు. ఇంట్లో సుఖ సంతోషాలతో ఉండాలని పంటలు బాగా పండాలని పూజించారు. అలాగే మండల కేంద్రంలోని శ్రీ ఆదివార స్వామి వద్ద గల నాగసర్పం వద్ద భారీ ఎత్తున మహిళలు పూజలను నిర్వహించారు.

# కమాన్ పూర్‌లో "ప్రజావాణి"..!



**రామగిరి, ఆగస్టు 17(ది క్రైమ్ న్యూస్):** ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం "మండల ప్రజా పరిషత్" కార్యాలయాల్లో సోమవారం నుండి "ప్రజావాణి" కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ "ప్రజావాణి" కార్యక్రమాన్ని ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించాలని, అన్ని శాఖల అధికారులు "ప్రజావాణి" కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి విధితమే. ఇందులో భాగంగా "కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్" కార్యాలయంలో "ప్రజావాణి" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో మండలంలోని వివిధ గ్రామాల్లో నుండి వచ్చిన ప్రజల నుండి అధికారులు విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఇన్చార్జి ఎంపీడీవో సౌమ్య, తహసిల్దార్ ముస్త్యాల వాసంతి,ఎం ఈ ఓ ఇల్లందుల విజయ్ కుమార్, వైద్యాధికారిని సల్మా బేగం,వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ, ఎన్ పి డి సి ఎల్ ఏ ఈ తూర్పాటి స్వామి, పశువైద్యాధికారి మురళీకృష్ణ, హౌసింగ్ ఏఈ రేఖ, ఆల్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ ప్రణవ్, బీసీ సంక్షేమ శాఖ మమత, గ్రిడ్ ఏఈ నిత్య,ఏ పీ ఓ లావణ్య, ఏపీఎం పద్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ సూర్య కళ,పాల్గొన్నారు.

# విలేఖరిపై దాడి పత్రికా స్వేచ్ఛపై దాడియే

**- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్నల సుమన్ ఆగ్రహం**



**భూపాలపల్లి, ఆగస్టు - 17:(ది క్రైమ్ న్యూస్):** ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలిచే పత్రికారంగంపై, సమాజ హితమే ధ్యేయంగా పనిచేసే విలేఖరులపై భౌతిక దాడులకు తెగబడటం పత్రికా స్వేచ్ఛను నొక్కేసే కక్షపూరిత చర్య అని తెలంగాణ శ్రామిక పాత్రికేయుల సంఘం (టీయూడబ్ల్యూజే - ఐజేయూ) భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్నల సుమన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రాత్రి జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో విధి నిర్వహణలో ఉన్న విలేఖరిపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. సమాజంలో జరుగుతున్న అక్రమాలను, ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తెస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే విలేఖరులకు రక్షణ లేకపోవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.?వార్తలు సేకరించే విలేఖరులపై ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడటం అంటే ప్రజాస్వామ్య వ్యవస్థనే సవాలు చేయడమని పేర్కొన్నారు. చిట్యాల మండలంలో విలేఖరిపై దాడికి పాల్పడిన నిందితులను చట్టపరంగా వెంటనే గుర్తించి, వారిపై కఠినమైన చట్టాల కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. విలేఖరులపై వరుసగా జరుగుతున్న దాడులను అరికట్టడానికి తక్షణమే జర్నలిస్ట్ రక్షణ చట్టాన్ని అమల్లోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, బాధితుడైన విలేఖరికి పూర్తి వైద్య సహాయం అందించడంతో పాటు తగిన రక్షణ కల్పించాలని కోరారు. భవిష్యత్తులో విలేఖరులపై ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, పత్రికా స్వేచ్ఛను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ గళమెత్తాలని ఆయన పిలుపునిచ్చారు.

# మాస్ లైన్ పార్టీ నాయకుడు రాయల చంద్రశేఖర్ ఆత్మహత్య పై న్యూ డెమోక్రసీ బహిరంగ విచారణకు సిద్ధం కావాలి




**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 17:** మా పార్టీ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) పై న్యూ డెమోక్రసీ కేంద్ర,రాష్ట్ర ప్రధాన న్యాయకత్వం మా పార్టీ కేంద్ర కమిటీ కంట్రోల్ కమిషన్ మాజీ చైర్మన్, అమరుడు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అకాలంగా ఆత్మహత్య చేసుకున్న రెండు సంవత్సరాల తర్వాత 2వ వర్ధంతి సందర్భంగా, ఆత్మహత్యను ఆసరా చేసుకుని, న్యూడెమోక్రసీ నాయకత్వం న్యాయ విచారణ జరిపించాలని, మా పార్టీపై విమర్శలు చేస్తూ మాట్లాడటం, తప్పుడు ఆరోపణలు చేస్తున్న, తప్పుడు వైఖరిని అనుసరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి సి వై పుల్లయ్య ఘాటుగా విమర్శించారు. ఇప్పటికైనా న్యూడెమోక్రసీ నాయకులు వేములపల్లి వెంకట రామయ్య, పి ప్రసాద్, సాదినేని వెంకటేశ్వరరావు, ఆవునూరి మధులు నిజాయితీగల మధ్యవర్తిని పెట్టుకుని విచారణకు రావాలని ఆహ్వానిస్తున్నామనీ, సిద్ధం కావాలని కోరుతున్నామన్నారు. సోమవారం ఖమ్మంలో రామనర్సయ్య విజ్ఞాన కేంద్రం లో, జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. గుమ్మడి నరసయ్య, సి వై పుల్లయ్య హాజరై మాట్లాడుతూ ఆగస్టు 16న ఆదివారం ఖమ్మంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో రాయల చంద్రశేఖర్ జీవిత సహచరి విమల రాసిన" ఒక విప్లవ భగ్న ప్రేమికుడు" పుస్తకావిష్కరణ సభను ఏర్పాటు చేసింది, న్యూ డెమోక్రసీ ప్రధాన నాయకత్వం పాల్గొని మా పార్టీ మాసులైన్ పై విమర్శలు చేయాలని లక్ష్యంగా చేసుకున్నారన్నారు. రాయల చంద్రశేఖర్ ఆత్మ హత్యకు మా పార్టీ బాధ్యత వహించాలని బాధ్యతా రాహిత్యంతో పార్టీ న్యూడేమోక్రసి నాయకత్వం విమర్శలు చేస్తూ మాట్లాడటం విడ్డురంగా ఉందని వారన్నారు. ఉద్యమంలో ఎదుర్కొన్న ఒత్తిడి, చివరి దశలో చోటు చేసుకున్న పరిణామాలపై లోతైన సమీక్ష అవసరం అని మాట్లాడటం అంటే రాయల చంద్రశేఖర్ మృతిని రాజకీయ లబ్ధి కోసం వెంపర్లాడుతున్నట్లుగా ఉందని వారు విమర్శించారు. మాసుశ్రీఅఅ పార్టీతో చంద్రశేఖర్ కు ఏర్పడిన విభేదాలు, ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాలు ఆయనను కుంగతీసిన పరిస్థితులు ఉన్నాయని మాట్లాడటం దుర్మార్గమని వారన్నారు. వ్యక్తిని బలహీనమైన పరిస్థితులకు నెట్టడానికి ఎవరు కారణమయ్యారనే అంశాన్ని కూడా సమీక్షించాలని అనడంలో ఆంతర్యం ఏమిటని వారు విమర్శించారు. విమలపై చంద్రశేఖర్ పై వివిధ రకాలుగా నేరస్తులుగా ముద్రలేసే ప్రయత్నాలు జరిగాయని చేస్తున్న ఆరోపణలలో వాస్తవం లేదన్నారు. చంద్రశేఖర్ కుటుంబం చివరి రోజులలో చోటుచేసుకున్న పరిణామాలను సమాజం ముందుకు తీసుకు రావాల్సిన అవసరం ఉన్నదటంలో, మాసులైన్ పార్టీని దెబ్బతీయటానికి చేస్తున్న ప్రయత్నమేనని అన్నారు. చంద్రశేఖర్ మృతి తర్వాత కూడా కుటుంబంపై దాడులు కొనసాగుతున్నాయని అనడం పచ్చి అబద్ధమని, అలకలు చెందినవారు, అసంతృప్తి వాదులను వారి పంచన చేర్చుకుని,రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం సరికాదని వారన్నారు. మాస్ లైన్ పార్టీ తన వైఖరిని సమీక్షించుకోవాలని, తమలో ఎలాంటి తప్పు లేకపోతే సభకు పిలిస్తే ఎందుకు రాలేదనటం విచిత్రంగా ఉన్నదని వారన్నారు. రాయల చంద్రశేఖర్ ది ఆత్మహత్య, హత్యయని, వాస్తవాలపై వెలుగులోకి రావాలని, రాయల చంద్రశేఖర్ మృతిని ఆత్మహత్యగా కాకుండా హత్యగా అనుమానించాల్సిన పరిస్థితులు ఉన్నాయనడంలో పూర్తి అవాస్తవాలు, మాస్ లైన్ పార్టీ ఎదుగుదలను, అభివృద్ధిని చూసి ఓరవలేక చేస్తున్న విమర్శలుగా భావించాలని వారు ప్రజలను కోరారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుర్రం అచ్చయ్య, జిరామయ్య, ఆవుల అశోకులు మాట్లాడుతూ రాజకీయంగా న్యూడెమోక్రసీ పార్టీ లోపాలను ప్రక్కన పెట్టి మాసులైన్ పార్టీపై బురద జల్లాలని చూడటం సూర్యునిపై ఉమ్మేసినట్లుగా ఉందని, మీ కంట్లో నలుసు పెట్టుకొని మా కంట్లో దూలాలు వెతకటం సరికాదని వారు విమర్శించారు. అందరము నూటమాకాని పార్టీగా ఉన్నప్పుడు రాయల చంద్రశేఖరను ఇల్లందు ప్రాంతానికి రానివ్వకుండా సరిహద్దులు గీశారని, ఆయన మీద కేంద్ర కమిటీకి షికాయతులు రాస్తూ, వేధింపులకు గురి చేసినారని, వారే ఇప్పుడు చంద్రశేఖర్ని వీరుడు, సూరు డని పొగుడుతూ, మాస్ లైన్ పార్టీని బదనామ్ చేయాలని మాట్లాడటం దారుణమని వారన్నారు . దేశంలో, రాష్ట్రంలో ప్రజలనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటిని పక్కనపెట్టి, పాలకవర్గాల విధానాల మీద పోరాడాల్సిన బాధ్యతను మరచి, మాస్ లైన్ పార్టీపై అనేక అవాకులు, చవాకులు పేలడం న్యూ డెమోక్రసీ నాయకత్వానికి తగినది కాదని వారన్నారు. మాస్ లైన్ పార్టీ మీద గుడ్డి ద్వేషం పెంచుకుని, అతివాద విధానాలను అనుసరిస్తూ, వారే విప్లవ పార్టీ యని ఎదుటివారు విప్లవ పార్టీలు కాదని అతి అంచనాలు వేస్తూ,తప్పుడు వైఖరులు అనుసరించటం ఫలితంగా విప్లవో వోద్యమంలో తలలు బొప్పికట్టుకుని, అనేక అనుభవాలు సాధించినా గాని ఇంకా తెలిసి రాకపోవడం అన్యాయమని వారు ఆవేదన చెందారు. ఉమ్మడిగా న్యూడెమోక్రసి కృషి పార్టీలో ఉన్నప్పుడు ఒంటెద్దు పోకడలు, నిర్మాణ తప్పిదాలు, ఎత్తుగడల లోపాల వలన పార్టీ విస్తరణ జరగలేదని, ఆ లోపాలను ఎదుటివారి మీదకు నెట్టి, వారే అసలు సిసలైన విప్లవోద్యమ నిర్మాతలుగా చలామనీ కావటానికి ప్రయత్నించి విఫలం చెందారని వారు విమర్శించారు. 50 ఏళ్ల విప్లవోద్యమ చరిత్రలో విప్లవ పార్టీలెందుకు ముందుకు పోలేదో, అభివృద్ధి చెందలేదో,నిజాయితీగా సమీక్షించుకోవాలని, తప్పొప్పులను సరిచేసుకొని ముందుకు పోవటానికి మార్గాలేమిటో అన్వేషించాలని, ఆలోచించాలని వారు హితవు పలికారు. 2025 జూలై 16వ తేదీన ఇల్లందులో కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ మొదటి వర్ధంతి సభలో కూడా రాయల విమలను వక్తగా ఆహ్వానించామని, రాయల చంద్రశేఖర్ గురించి చాలా పాజిటివ్ గా మాట్లాడినారని, రెండవ వర్ధంతి సభలో ఆమె పార్టీ పైన అనుమానాలను వ్యక్తం చేస్తూ మాట్లాడటం విడ్డూరంగా ఉందని వారు అన్నారు. రాయల చంద్రశేఖర్ ఆత్మహత్యపై పదేపదే రాద్ధాంతం చేస్తున్న మీరు, ఇప్పటికైనా, రాయల చంద్రశేఖర్ ఆత్మహత్యపై విచారణ జరుకుటకు వేమలపల్లి వెంకటరామయ్య, పి ప్రసాద్, సాదినేని వెంకటేశ్వరరావులు నిజాయితీ, నిబద్ధత గల మధ్యవర్తిని పెట్నామని, దానికి మీరు సిద్ధం కావాలని కోరుతున్నామని వారన్నారు. భూమి బుక్తి విముక్తి కోసం వేలాదిమంది విప్లవ జన్మ ముద్దుబిడ్డలు బూటకపై ఎన్కౌంటర్లో తమ రక్తాన్ని చిందించి ప్రాణాలర్పించారని, వారి ఆశయాలను సాధించడానికి పార్టీ శ్రేణులు అవిశ్రాంతంగా పోరాడాలని పాలకవర్గాలు అనుసరిస్తున్న దారుణ ధమన నీతికి వ్యతిరేకంగా, దృఢంగా నిలబడాలని అదే అమరవీరులైన కామ్రేడ్ రాయల చంద్రశేఖర్, రాయల సుభాష్ చంద్రబోసు, డి వి కృష్ణ, మాధవన్న, ధర్మన్న, దొరన్న, ఎల్లన్న, కోటన్న, బాటన్న, లింగన్న,రాయల నాగేశ్వరరావు, పొట్ల పల్లి శ్రీశైలం, కాచినపల్లి అమరవీరులకు అర్పించే నిజమైన నివాళి యని వారు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు, బందెల వెంకయ్య, ఆర్ శివలింగం, కమ్మకొమ్మటి నాగేశ్వరరావు, టి ఝాన్సీ, కే శ్రీనివాస్, తిమ్మిడి హనుమంతరావు తదితరులు పాల్గొని మాట్లాడారు.

## హెచ్ఐవీ, ఎస్టీఐలపై అవగాహనతోపాటు సకాలంలో పరీక్షలు చేయించుకోవాలి

● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 17:** హెచ్ఐవీ, ఎస్టీఐలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండటంతో పాటు, అనుమానం ఉన్నప్పుడు సకాలంలో పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. హెచ్ఐవీ, లైంగికంగా సంక్రమించే వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, సకాలంలో పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించేందుకు చేపడుతున్న ఇండియా ఫైట్స్ హెచ్ఐవి అండ్ ఎస్టీఐ ప్రచారంలో భాగంగా రూపొందించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ హెచ్ఐవీ లేదా ఎస్టీఐలకు సంబంధించి ఏవైనా సందేహాలు, అనుమానాలు ఉన్నవారు ఆలస్యం చేయకుండా తమ ఆరోగ్య పరిస్థితిపై అవగాహన పొందాలని సూచించారు. అవసరమైన వారు సకాలంలో పరీక్షలు చేయించుకుని, వైద్యుల సూచనల మేరకు తగిన చికిత్స, సేవలు పొందాలని తెలిపారు. క్యూఆర్ కోడ్ ద్వారా గోప్యమైన స్వీయ అంచనా జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (ఎన్ ఏ సి ఓ) ఆధ్వర్యంలో బ్రేక్ ఫ్రీ ప్రచారంలో భాగంగా హెచ్ఐవీ, ఎస్టీఐలకు సంబంధించిన డిజిటల్ స్వీయ అంచనా సదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. అధికారిక ప్రచార పోస్టర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను మొబైల్ ఫోన్ కెమెరాతో స్కాన్ చేసి, వ్యక్తిగత ఆరోగ్యం, వ్యాధుల బారిన పడే ప్రమాదానికి సంబంధించిన సులభమైన ప్రశ్నలకు గోప్యంగా సమాధానాలు ఇవ్వడం ద్వారా స్వీయ అంచనా చేసుకోవచ్చని వివరించారు. స్వీయ అంచనా అనంతరం అవసరమైన నివారణ చర్యలు, ఆరోగ్య సంబంధిత మార్గదర్శకాలు, సమీపంలోని పరీక్షా కేంద్రాలు, ఇతర వైద్య సేవల వివరాలను తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు ఎలాంటి సంకోచం లేకుండా ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. 1097 జాతీయ ఎయిడ్స్ హెల్ప్‌లైన్ ద్వారా సేవలు: హెచ్ఐవీ, ఎస్టీఐలకు సంబంధించిన సందేహాలు, సమాచారం లేదా సహాయం కోసం 1097 జాతీయ టోల్‌ఫ్రీ ఎయిడ్స్ హెల్ప్‌లైన్ ను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. ఈ సేవ ద్వారా గోప్యంగా, ఉచితంగా అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వం పొందవచ్చని పేర్కొన్నారు. హెచ్ఐవీ, ఎస్టీఐలపై అపోహలు, భయాలను తొలగించి ప్రజల్లో సరైన అవగాహన కల్పించేందుకు సంబంధిత శాఖలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, వైద్యాధికారులు, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో రూ.24.18 కోట్ల ప్రభుత్వ ధాన్యం గోల్‌మాల్

● లక్ష్మి ఇండస్ట్రీస్ రైస్ మిల్లు భాగస్వాములు మధు, రవీందర్ రెడ్డి అరెస్ట్ ● 6వ తేదీన తనిఖీల్లో వెలుగుచూసిన దారిమళ్లింపు వ్యవహారం ● వివరాలు వెల్లడించిన పెద్దపల్లి డీసీపీ భూక్య రాంరెడ్డి



**సుల్తానాబాద్, ఆగస్టు 17 (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వానికి అందించాల్సిన కస్టమ్ మిల్లింగ్ బియ్యాన్ని (సి ఎమ్ ఆర్) అందించకుండా, రూ. 24.18 కోట్ల విలువైన ప్రభుత్వ ధాన్యాన్ని పక్కదారి పట్టించిన కేసులో ఇద్దరు రైస్ మిల్లు భాగస్వాములను సుల్తానాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పెద్దపల్లి డీసీపీ భూక్య రాంరెడ్డి ఈ కేసు వివరాలను వెల్లడించారు. రూ. 24.18 కోట్ల విలువైన ధాన్యం మాయం డీసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లి గ్రామంలోని వీ/ం. లక్ష్మి ఇండస్ట్రీస్ రైస్ మిల్లుకు ఖరీఫ్ 2023-24 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ. ద్వారా 10,015.636 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ కోసం అప్పగించారు. నిబంధనల ప్రకారం మిల్లు యాజమాన్యం ప్రభుత్వానికి 6,662.880 మెట్రిక్ టన్నుల జవీ= సీఎం ఆర్ బియ్యాన్ని అందజేయాల్సి ఉండగా, కేవలం 1,577.289 మెట్రిక్ టన్నులు మాత్రమే అందించారు. ఇంకా 5,020.719 మెట్రిక్ టన్నుల బియ్యం (7,493.610 మెట్రిక్ టన్నుల ధాన్యంతో సమానం) బకాయి పడ్డారు. దీని మార్కెట్ విలువ రూ. 24,18,59,070గా అధికారులు నిర్ధారించారు. అధికారుల తనిఖీలతో గుట్టురట్టు ఈ నెల 6వ తేదీన పౌర సరఫరాల శాఖ అధికారులు మిల్లులో భౌతిక తనిఖీలు చేపట్టగా, నిల్వ ఉండాల్సిన ధాన్యం స్టాక్ మిల్లు ప్రాంగణంలో ఏమాత్రం కనిపించలేదు. ధాన్యాన్ని దారి మళ్లించి దుర్వినియోగానికి పాల్పడినట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. దీనిపై పెద్దపల్లి జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ ముప్పిడి శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుల్తానాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుల అరెస్ట్ ఈ కుంభకోణంలో ప్రధాన నిందితులుగా ఉన్న రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన రైస్ మిల్లు మేనేజింగ్ పార్టనర్ రేణికుంట మధు (ఎ-1), పార్టనర్ రేణికుంట రవీందర్ రెడ్డి (ఎ-2)లను సోమవారం ఉదయం 10 గంటలకు పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తే ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తప్పవని డీసీపీ హెచ్చరించారు.

## అనాథ పిల్లలకు అండగా మేదరి మహేంద్ర బంధువుల ఐక్యత

ఆపదలో ఉన్న వారికి అండగాలి ! అనాథ పిల్లల భవిష్యత్తుకు భరోసాగాలి



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బ్రాహ్మణపల్లి రాజీవ్ గృహకల్పలోలి నివాసం ఉంటున్న లిపిల్లి కృష్ణ ఇటీవల తడికల పందిరి వేస్తూ ప్రమాదవశాత్తు మూడో అంతస్తు నుంచి కిందపడి మృతి చెందారు. ఆయన భార్య కూడా రెండేళ్ల క్రితమే మృతి చెందడంతో పిల్లలు తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలారు. ఈ విషాద పరిస్థితిని తెలుసుకున్న అబ్దుల్లాపూర్‌మెట్ మండల కమిటీ ఆధ్వర్యంలో దాతలలి సహకారంతో పిల్లలకు లిరూ.31,500లి లిఆర్థిక సహాయం అందించడం జరిగిందిలి . అంతేకాకుండా, వారి చదువు బాధ్యతను కూడా తామే తీసుకుంటామని భరోసా కల్పించారు. అలాగే ఇంటి యజమానితో మాట్లాడి, పిల్లలకు సంబంధించిన లిరూ.3 లక్షల సమస్యనులి పరిష్కరించే బాధ్యతను లిమన్నెగూడ మాజీ సర్పంచ్ సామ భీమ్ రెడ్డి స్వీకరించారు. మూడు నెలల గడువులో ఆ మొత్తాన్ని ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం... అనాథ పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించడం.. కష్టాల్లో ఉన్నవారికి చేయూతనివ్వడం... ఇదే నిజమైన మానవత్వం ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి మేదరి మహేంద్ర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లిఇందూరి చెన్నయ్యలి , లికోశాధికారి యలమల యాదగిరిలి , లిబొమ్మిడి కృష్ణ, జోగ్రిగల శంకర్, కోన వెంకటేష్, పులి యాదయ్య, తోకల యాదయ్య, తోకల లక్ష్మణ్, జీడీ రామంజు, తోకల వెంకటేష్ (మన్నెగూడ), తోకల వెంకటేష్ (ఇంజాపూర్), తోకల సురేష్ తదితరులకు హృదయపూర్వక అభినందనలు.

## దివ్యాంగుల సేవలో 'లెట్స్ మేక్ చేంజ్'.. బైబిల్ హౌస్‌లో "అన్నదాన కార్యక్రమం"




**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** సమాజంలో అండదండలు అవసరమైన నిరుపేదలు, దివ్యాంగులకు చేయూత అందించాలనే సంకల్పంతో 'లెట్స్ మేక్ చేంజ్ కమ్యూనిటీ' కార్యనిర్వాహకులు జానకి రామ్ మరియు సభ్యుల ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని హోమ్ ఫర్ ది డిసేబుల్డ్ -- బైబిల్ హౌస్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లెట్స్ మేక్ చేంజ్ ప్రతినిధులు, సభ్యులు హోమ్ ఫర్ ది డిసేబుల్డ్‌ను సందర్శించి అక్కడి దివ్యాంగులకు అవసరమైనవి అందజేశారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో మానవత్వం, సామాజిక బాధ్యత, పరస్పర సహకార స్ఫూర్తిని పెంపొందించి , కమ్యూనిటీ రహిత సమాజాన్ని నిర్మించడమే తమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. "మార్పు కోసం ఎదురు చూడకండి.. మనమే మార్పుకు శ్రీకారం చుట్టాలి" అనే సందేశంతో లెట్స్ మేక్ చేంజ్ కమ్యూనిటీ ముందుకు సాగుతోందని జానకి రామ్ చెప్పారు. ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైన విధంగా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న సహాయం కూడా అవసరంలో ఉన్నవారి జీవితాల్లో పెద్ద మార్పును తీసుకురాగలదని నిర్వాహకులు జానకి రామ్ పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లెట్స్ మేక్ చేంజ్ కమ్యూనిటీ సభ్యులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఖాజాగూడ, మల్కంచెరువులో ట్రాఫిక్‌పై జాయింట్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో రహదారి భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. సోమవారం ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఖాజాగూడ, మల్కంచెరువు ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి ట్రాఫిక్ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఖాజాగూడలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వద్ద ప్రతిపాదిత నూతన యూ-టర్న్ ప్రాంతాన్ని పరిశీలించిన జాయింట్ కమిషనర్ స్థానికులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న యూ-టర్న్‌ను మూసివేసి, సుమారు 70 మీటర్ల ముందుగా కొత్త యూ-టర్న్ ఏర్పాటు చేయాలని ట్రాఫిక్ అధికారులను ఆదేశించారు. దీంతో రాంగ్‌రూట్ ప్రయాణాన్ని నియంత్రించడంతో పాటు ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. అనంతరం మల్కంచెరువు వెనుక వైపున ఉన్న హైటెన్షన్ రోడ్డును పరిశీలించారు. తక్కువ దూరంలో రెండు యూ-టర్న్‌లు ఉండటం వల్ల ట్రాఫిక్‌లో గందరగోళం ఏర్పడి ప్రమాదాలకు అవకాశం ఉందని గుర్తించారు. సమీపంలో ఉన్న రెండు యూ-టర్న్‌లను మూసివేయాలని అధికారులకు సూచించారు. వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు, రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలను తక్షణమే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తనిఖీలో స్థానిక ట్రాఫిక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై కాంగ్రెస్ నేతల ఘాటు విమర్శలు..

**● ఖబర్దార్ మల్లారెడ్డి.. మేడ్చల్‌లో నీ భరతం పడతాం.. ● నీ కబ్జాల భాగోతం బయటకు తీస్తాం ● స్వంత ఆస్తులు, వ్యాపారాలపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలు కనిపించడం లేదా.. ● ఫీర్జాదిగూడ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు**




**బోడుప్పల్,(ది క్రైమ్ న్యూస్):** బోడిగుండు తప్ప ఆలోచించే మెదడు లేనట్లుగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మతి భ్రమించి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సోమవారం బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడ డివిజన్‌లోని బండి కన్వెషన్ హాల్‌లో పోచారం, మేడిపల్లి, ఫీర్జాదిగూడ కాంగ్రెస్ డివిజన్ల అధ్యక్షుల ఆద్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజుల క్రితం మేడ్చల్ నియోజకవర్గంలోని బొమ్మరాశిపేటలో జరిగిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చేసిన వ్యాఖ్యలపై వారు తీవ్రంగా స్పందించారు. వజ్రేష్ యాదవ్ ఎవరో తెలియదా ప్రవీణ్..? కేసీఆర్, కేటీఆర్‌లకు సింహస్వప్నం అంటూ కాంగ్రెస్ నాయకులు ఘాటుగా వ్యాఖ్యానించారు. మేడ్చల్ నియోజకవర్గంలో మూడు పర్యాయాలు ఎన్నికల్లో ఓడిపోయినా,నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాయకుడు వజ్రెష్ యాదవ్ అని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై గళం విప్పిన ప్రవీణ్‌కుమార్ ఇప్పుడు అదే విషయాలను మరిచిపోయి కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట అని విమర్శించారు. బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత ప్రవీణ్‌కుమార్ బహుజనవాదాన్ని పక్కనపెట్టి దొరల వాదానికి బానిసగా మారారని ఆరోపించారు.కాగజ్‌నగర్ ప్రజలు తిరస్కరించినా ఆయనకు ఇంకా బుద్ధి రాలేదంటూ తమ నేతలపై నోరు జారే ముందు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. **ఖబర్దార్ మల్లారెడ్డి..** మేడ్చల్‌లో నీ భరతం పడతాం. నీ కబ్జాల భాగోతం బయటకు తీస్తాం అంటూ హెచ్చరించారు. మేడ్చల్ నియోజకవర్గంలో మల్లారెడ్డి రాజకీయ ప్రాభవం క్షీణిస్తోందని, ప్రజలు తిప్పికొట్టే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు.స్వంత ఆస్తులు,వ్యాపారాలపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై కనిపించడం లేదని ఆరోపించారు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు, తాగునీరు,రహదారులు వంటి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని విమర్శించారు. మల్లారెడ్డికి సంబంధించిన కబ్జాల ఆరోపణలను ప్రజల ముందుకు తీసుకువస్తామని కాంగ్రెస్ నేతలు అన్నారు.వచ్చే ఎన్నికల్లో ప్రజల తీర్పు మల్లారెడ్డికి రాజకీయ గుణపాఠం చెప్పబోతోందని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిపైనా కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇకనైనా బుద్ధి మార్చుకొని కాంగ్రెస్ నాయకులపై వాఖ్యలు చేసేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పోచారం, పీర్జాదిగూడ, మేడిపల్లి డివిజన్ అధ్యక్షులు కర్రె రాజేష్, బండి శ్రీరాములు గౌడ్, తుంగతుర్తి రవి, మాజీ గ్రంథాలయ చైర్మన్ దర్గా దయాకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు జలెందర్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్ వంగేటి ప్రభాకర్ రెడ్డి,రంజిత్ కుమార్ రెడ్డి, ముదిగొండ రమేష్, కర్రె బలరాం,యాసారం నాగేష్,మోహన్ కుమార్,సుదర్శన్ రెడ్డి, మహ్మద్ మజార్, బర్ల నాగరాజు, మణిరాం నాయక్,సుక్క జయందర్,రాజా రాజు,మహేష్ గౌడ్, సోమయ్య, శ్రీను నాయక్, సాయిరాం గౌడ్, బొల్లిగిరి నాగరాజు,శరత్ గౌడ్,కపిల్,మహిళా అధ్యక్షురాలు ఎన్కేఎన్ దుర్గా, తండా పరమేశ్వరి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ ధర్నా

**● కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేసిన నాయకులు**





**బోడుప్పల్,(ది క్రైమ్ న్యూస్):** పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక అండగా నిలిచిన కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మేడిపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసనల్లో భాగంగా బోడుప్పల్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఈ ఆందోళన చేపట్టారు. మాజీ జడ్పీటీసీ, బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి,మాజీ మేయర్లు జక్క వెంకట్ రెడ్డి,సామల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై కోర్టులో కేసు వేయించి, హైకోర్టు తీర్పును సాకుగా చూపుతూ పేదింటి ఆడబిడ్డలకు అండగా ఉన్న పథకాలను ఎత్తివేయాలని చూస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి..పేద మహిళలకు అండగా ఉన్న కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను కొనసాగించలేకపోవడం ప్రభుత్వ వైఫల్యమని విమర్శించారు.వ్యక్తిగత కేసుల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసే ప్రభుత్వ పెద్దలు..పేద మహిళలకు సంబంధించిన ఈ పథకాల విషయంలో హైకోర్టులో సమర్థవంతంగా వాదనలు వినిపించేందుకు న్యాయవాదులను ఏర్పాటు చేయకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైందని నాయకులు విమర్శించారు.పేదల సంక్షేమానికి ఉపయోగపడే పథకాలను నిర్వీర్యం చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే న్యాయవాదులను ఏర్పాటు చేసి కోర్టులో సమర్థవంతంగా వాదనలు వినిపించాలని,కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ప్రజలు గమనిస్తున్నారని, ప్రజా వ్యతిరేక విధానాలకు తగిన సమాధానం చెప్పే రోజులు వస్తాయని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రఘు వర్ధన్ రెడ్డి, లేతకుల రఘుపతిరెడ్డి, కొత్త రవి గౌడ్, బందారం శ్రీధర్ గౌడ్, కొత్త చక్రపాణిగౌడ్, మీసాల కృష్ణ, కొడె పోచయ్య,రాజిరెడ్డి, పైల్ల ప్రభాకర్రెడ్డి, మహేష్, మహిళా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడిపల్లిలో భర్తను హత్య చేసినా భార్య: రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించిన భార్య సునీత అరెస్ట్

**● దర్యాప్తులో వెలుగుచూసిన సంచలన నిజాలు**
**● భర్త హత్య కేసును ఛేదించిన మేడిపల్లి పోలీసులు..**



హత్యకు ఉపయోగించిన చీర కర్ర



నిందితురాలు... సునీత



మృతుడు... సత్యనారాయణ

**బోడుప్పల్,(ది క్రైమ్ న్యూస్):** భర్త హత్య కేసును మేడిపల్లి పోలీసులు ఛేదించారు. భర్తను కర్రతో కొట్టి హత్య చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న భార్యను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఆగస్టు 6న మృతుడు సత్యనారాయణ (51) నైట్ డ్యూటీ ముగించుకుని మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంటికి వచ్చాడు. అదే రోజు మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో అతని భార్య సునీత (44) రోజువారీ పనులు ముగించుకుని ఇంటికి వచ్చింది. మృతుడు మద్యం సేవించడంతో భార్యా భర్తల మధ్య గొడవ జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ సమయంలో సత్యనారాయణ తన భార్యను దూషిస్తూ మానసికంగా వేధించినట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు పేర్కొన్నారు. భర్త ప్రవర్తనతో ఆగ్రహానికి గురైన సునీత అతడిని హత్య చేయాలని నిర్ణయించుకున్నట్లు పోలీసులు తెలిపారు. పథకం ప్రకారం మృతుడి చేతులు, కాళ్లను చీరతో కట్టి,సెంట్రింగ్ కర్రతో తలపై,శరీరంలోని ఇతర భాగాలపై విచక్షణారహితంగా దాడి చేసినట్లు వెల్లడించారు. తీవ్ర గాయాల కారణంగా సత్యనారాయణ స్పృహ కోల్పోయాడు. అనంతరం తన కుమారుడు నికిత్‌కు ఫోన్ చేసిన నిందితురాలు.. తన తండ్రి వాహనం నుంచి ప్రమాదవశాత్తు జారిపడి గాయపడ్డాడని తప్పుడు సమాచారం ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు.గాయపడిన సత్యనారాయణను బోడుప్పల్‌లోని మెడిస్టార్ ఆసుపత్రికి తరలించగా,వైద్యుల సూచన మేరకు గాంధీ ఆసుపత్రికి తరలించారు.అక్కడ రాత్రి 10.18 గంటలకు వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. అయితే ఘటనపై అనుమానాలు రావడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం, వైద్యుల అభిప్రాయం, సంఘటనా స్థల పరిశీలనతో పాటు సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించారు. ప్రమాదం జరిగినట్లు ఆధారాలు లభించకపోవడంతో నిందితురాలిని విచారించగా, భర్త తనను,పిల్లలను మానసికంగా వేధిస్తున్నాడని, ఆ కారణంతోనే అతడిపై దాడి చేసినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితురాలు చూపించిన ప్రదేశం నుంచి మృతుడి చేతులు, కాళ్లు కట్టేందుకు ఉపయోగించిన చీరతో పాటు దాడికి ఉపయోగించిన సెంట్రింగ్ కర్రను పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. సేకరించిన సాక్ష్యాధారాల ఆధారంగా హత్యలో నిందితురాలి ప్రమేయం నిర్ధారణ కావడంతో హత్య కేసుగా మార్చినట్లు పోలీసులు తెలిపారు. నిందితురాలిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

# భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలను నిర్వహించుకుందాం : ఆరెకపూడి గాంధీ



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకుందామని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సుమిత్రనగర్ కాలనీలో బోనాల ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఫలహారం బండి, తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, భక్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే బోనాల మహోత్సవాలను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు, ప్రజాప్రతినిధులు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, పాత్రికేయులు, మహిళా సోదరీమణులు, అభిమానులు, శ్రేయోభిలాషులకు బోనాల పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి కృప, ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని గాంధీ పేర్కొన్నారు. ఈ ఏడాది బోనాల ఉత్సవాల నిర్వహణ కోసం ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని 92 దేవాలయాలకు మొత్తం రూ.30.71 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. బోనాల ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని చెప్పారు. పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని బోనాల పండుగను జరుపుకునేలా అవసరమైన చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని గాంధీ అన్నారు. ప్రజలంతా సమష్టిగా, భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, భక్తులు, కాలనీవాసులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మెతుకును గౌరవిద్దాం

**ఆహారం వృథా చేయకుండా అవసరమైనంత మాత్రమే తీసుకోవాలి: ఘట్టమనేని బాబురావు**





**మేడ్చల్, ఆగస్టు 17( ది క్రైమ్ న్యూస్):** మనం తినే ప్రతి మెతుకు పరబ్రహ్మ స్వరూపమని, ఆహారాన్ని వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు అన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని మద్దూరి స్వరూప గార్డెన్స్‌లో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 సి జిల్లా 11వ ప్రమాణ స్వీకార మహోత్సవం జిల్లా నూతన గవర్నర్ కళ్లెం కృష్ణారెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఘట్టమనేని బాబురావు మాట్లాడుతూ ఇంట్లో వండిన ఆహారాన్ని ఒక్క మెతుకు కూడా వృథా కాకుండా చూసుకుంటామని, అదే బాధ్యతను శుభకార్యాలు, విందులు, సమావేశాల్లోనూ పాటించాలని సూచించారు. తినగలిగినంత మాత్రమే ప్లేట్‌లో వేసుకోవాలని, అవసరానికి మించి వడ్డించుకోవడం, ఇతరులకు బలవంతంగా ఆహారం వడ్డించడం వంటి వాటిని నివారించాలని కోరారు. విందులు, కార్యక్రమాల్లో పెద్ద మొత్తంలో అన్నం, ఇతర ఆహార పదార్థాలు వృథా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆహారం వృథా కావడం వల్ల ఆర్థిక నష్టంతో పాటు ఆహారాన్ని పండించేందుకు రైతులు చేస్తున్న కష్టానికి కూడా విలువ లేకుండా పోతుందని అన్నారు. ఎండా, వానలను లెక్కచేయకుండా రైతులు పండించిన పంట మన ఆహారంగా మారుతోందని, అందువల్ల ఒక్క మెతుకును కూడా వృథా చేయకుండా రైతు శ్రమను గౌరవించాలని పిలుపునిచ్చారు. ఆహార పొదుపుపై కుటుంబ స్థాయి నుంచే పిల్లలకు అవగాహన కల్పించాలని, అవసరానికి సరిపడా ఆహారం తీసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. సమాజ సేవలో భాగంగా లయన్స్ క్లబ్ సభ్యులు చేస్తున్న కార్యక్రమాలను బాబురావు అభినందించారు. తమ సొంత నిధులను ఖర్చు చేస్తూ సేవా కార్యక్రమాలను నిర్వహించడం గొప్ప విషయమన్నారు. సేవ కోసం వినియోగించే నిధులను కూడా వృథా చేయకుండా పొదుపుగా ఖర్చు చేస్తే మరింత మందికి ప్రయోజనం చేకూర్చవచ్చని సూచించారు. అనంతరం జిల్లా 320 సి నూతన గవర్నర్‌గా కళ్లెం కృష్ణారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. హాంకాంగ్‌లో జరిగిన అంతర్జాతీయ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ప్రమాణ స్వీకారం చేయగా, కాప్రాకు చెందిన అంతర్జాతీయ మాజీ డైరెక్టర్ కేజీ రామకృష్ణమూర్తి ఇన్‌స్టాలేషన్ అధికారిగా వ్యవహరించారు. మొదటి వైస్ జిల్లా గవర్నర్‌గా డాక్టర్ మండా సురేష్, రెండవ వైస్ జిల్లా గవర్నర్‌గా గుంటుక శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కళ్లెం మోహన్ రెడ్డి, కోశాధికారిగా మూలవర్తి శ్రీనివాస్, జిల్లా చీఫ్ కోఆర్డినేటర్‌గా గుడిగంటల రాములు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మాజీ గవర్నర్లు డాక్టర్ కే. హరీష్ రెడ్డి, ఇన్నారెడ్డి, సూర్యనారాయణ, వెంకటనారాయణ రెడ్డి, లయన్స్ సీనియర్లు నాగన్న దత్తు, ప్రాంతీయ చైర్మన్లు ఆర్. శ్రీనివాస్ రెడ్డి, పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, ఏ టు జెడ్ శ్రీనివాసరెడ్డి, కేసరి శ్రీనివాసరెడ్డి, పెంటయ్య గౌడ్, జోన్ చైర్‌పర్సన్లు వడ్లోజు జ్యోతిర్మయాచారి, సుమలత, రమాదేవి, విజయ్ వాణీ తదితరులు పాల్గొన్నారు.

## సమయస్ఫూర్తితో ఘోర ప్రమాదం నివారణ

**రాంపల్లి సిగ్నల్ వద్ద చెత్త బండిలో అకస్మాత్తుగా మంటలు..**
**ట్రాఫిక్ పోలీసుల చాకచక్యంతో తప్పిన పెను ప్రమాదం**



**మేడ్చల్, ఆగస్టు 17(ది క్రైమ్ న్యూస్):** రాంపల్లి సిగ్నల్ వద్ద జీహెచ్ఎంసీకి చెందిన చెత్త బండిలో సోమవారం అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. చెత్త బండి నుంచి ఒక్కసారిగా దట్టమైన పొగలు రావడాన్ని గమనించిన ట్రాఫిక్ సీఐ శివశంకర్, సిబ్బందితో కలిసి ఏమాత్రం ఆలస్యం చేయకుండా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలు చెలరేగుతున్న చెత్త బండి రోడ్డుపైనే ఉండటంతో చుట్టుపక్కల ఉన్న వాహనాలకు మంటలు వ్యాపించే ప్రమాదాన్ని గుర్తించిన పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, ప్రమాదం మరింత తీవ్రం కాకుండా చెత్త బండిని రోడ్డు పక్కకు తరలించారు. అనంతరం స్థానికుల సహకారంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. వేగంగా స్పందించడంతో మంటలు ఇతర వాహనాలకు వ్యాపించకుండా అడ్డుకోగలిగారు. ఘటన జరిగిన సమయంలో రాంపల్లి సిగ్నల్ వద్ద వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించకపోయి ఉంటే భారీ ప్రమాదం జరిగే అవకాశం ఉండేది. ముఖ్యంగా సమీపంలోని వాహనాలకు మంటలు అంటుకుని ఉంటే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని స్థానికులు తెలిపారు. ప్రమాదాన్ని గుర్తించిన వెంటనే స్పందించి మంటలు వ్యాపించకుండా చర్యలు చేపట్టిన ట్రాఫిక్ సీఐ శివశంకర్, పోలీసు సిబ్బంది సమయస్ఫూర్తిని స్థానికులు అభినందించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ చాకచక్యంగా వ్యవహరించి పెను ప్రమాదాన్ని నివారించిన పోలీసు బృందానికి స్థానికులు, వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు. చెత్త బండిలో మంటలు ఎలా చెలరేగాయన్న దానిపై సంబంధిత అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.

## లైసెన్స్ సర్వేయర్ల లైసెన్సులు రద్దు: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**భూముల రిసర్వే కార్యక్రమంలో భాగస్వామ్యం కానందుకు చర్యలు**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన భూముల రిసర్వే కార్యక్రమంలో పాల్గొనని 20 మంది లైసెన్స్ సర్వేయర్ల లైసెన్సులను రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లా పరిధిలో సర్వేలో ఆసక్తి ఉన్న 129 మంది అభ్యర్థులకు శిక్షణ అందించి, వారికి లైసెన్స్ సర్వేయర్లుగా లైసెన్సులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రిసర్వే కార్యక్రమంలో లైసెన్స్ సర్వేయర్లు భాగస్వామ్యం కావాల్సి ఉన్నప్పటికీ, విధుల్లో పాల్గొనని 20 మంది లైసెన్స్ సర్వేయర్లపై చర్యలు తీసుకుంటూ వారి లైసెన్సులను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న రిసర్వే కార్యక్రమానికి లైసెన్స్ సర్వేయర్లు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# విశ్వజ



## బ్రేక్‌ఫాస్ట్‌ను బ్రేక్ చేస్తున్నారా?


ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మిస్ చేస్తున్నారా? అయితే, మీ మానసిక ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉన్నదట. 'అల్పాహారం–మానసిక ఆరోగ్యం'పై చేసిన ఓ సర్వే.. ఈ విషయాలను వెల్లడిస్తున్నది. 'హాంకాంగ్ యూత్ ఎపిడెమియోలాజికల్ స్టడీ ఆఫ్ మెంటల్ హెల్త్' పరిశోధకులు ఓ అధ్యయనం నిర్వహించారు. ఇందుకోసం 15 నుంచి 24 ఏళ్ల వయసుగల 3,154 మందిని ఎంపిక చేశారు. వీరి రోజూవారి ఆహార అలవాట్లను పరిశీలించారు. ప్రతిరోజూ ఉదయం ఏదో ఒకటి తిన్నవారితో పోలిస్తే.. అల్పాహారం దాటవేసినవారు ఎక్కువ ఉద్రేకంతో, ఆందోళనతో, నిరాశతో కనిపించినట్లు పరిశోధకులు గుర్తించారు. అధ్యయనంలో పాల్గొన్న వారిలో 85% మంది ప్రతిరోజూ లేదా అడపాదడపా ఏదో ఒక అల్పాహారం తీసుకున్నారు. మిగిలిన 15% మంది బ్రేక్‌ఫాస్ట్‌ను పూర్తిగా దాటవేశారు. ఈ సందర్భంగా అల్పాహారం తీసుకోని వారిలో శ్రద్ధ తగ్గిపోవడం, స్వీయ నియంత్రణను కోల్పోవడం లాంటి సమస్యలను గుర్తించినట్లు అధ్యయనకారులు చెబుతున్నారు. ఇక అల్పాహారం దాటవేసేవారు తక్కువ ఉత్పాదకత కలిగి ఉన్నారని, పేలవమైన పనితీరును కనబర్చినట్లు గుర్తించారు. ఉద్యోగాలలోనూ తక్కువ సామర్థ్యం కలిగి ఉన్నారని నివేదించారు. బ్రేక్‌ఫాస్ట్‌ను దాటవేయడం వల్ల మధ్యాహ్నం వరకే నిస్సత్తువ ఆవహిస్తుందనీ, దాంతో దేనిమీదా శ్రద్ధ పుట్టదని చెబుతున్నారు. అందుకే, ఏ రకమైన ఆహారం, ఎంత పరిమాణంలో తింటారనే విషయాలతో సంబంధం లేకుండా.. ఉదయంపూట ఏదో ఒకటి తినడం మంచిదని సలహా ఇస్తున్నారు. ఇక అల్పాహారం వల్ల మానసిక ఆరోగ్య ప్రయోజనాలతోపాటు శారీరక ప్రయోజనాలు కూడా ఉన్నాయి. బ్రేక్‌ఫాస్ట్ చేసిన తర్వాత.. మధ్యాహ్నంపూట తక్కువ కేలరీలు తీసుకుంటారు. దాంతో బరువు అదుపులో ఉంటుంది. రక్తంలోనూ చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి.

## ఇల్లంటే ఓ ఎమోషన్!



కొందరికి ఇల్లు అంటే స్టేటస్ సింబల్‌గా భావిస్తారు. రిచ్‌గా కనిపించాలని అనుకుంటారు. నటి అదితి రావ్ హైదరీ మాత్రం ఇల్లంటే నాలుగు గోడల నిర్మాణం కాదనీ, ఓ ఎమోషన్ అని చెబుతున్నది. అభిరుచికి తగ్గట్టు, చిన్ననాటి జ్ఞాపకాలతో తన నివాసాన్ని ఓ అందమైన గూడుగా మార్చుకుందామె! 'నేను పనిచేసేది పొగడ్తల ప్రపంచంలో.. కానీ, నాకు నిజమైన కాంప్లిమెంట్ ఏంటో తెలుసా? ఎవరైనా నా ఇంటికి వచ్చినప్పుడు వాళ్లు చాలా కంఫర్ట్ ఫీల్ అవ్వాలి. వాళ్ల ఇల్లే అన్నట్టుగా భావించాలి! అదే నాకు ఎక్కువ సంతృప్తినిస్తుంది' అని చెప్పుకొచ్చింది అదితి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన ఇంటి గురించి చెబుతూ.. 'మీరు నమ్మరు!! చిన్నప్పుడు నాన్న నాకు ఒక అద్భుతమైన బొమ్మల ఇల్లు తయారు చేసిచ్చారు. అందులోనే బెడ్‌రూమ్‌లు, మంచాలు, చిన్న చిన్న మనుషుల బొమ్మలు, ఇంటి చుట్టూ లైట్లు, మెలికలు తిరిగిన మెట్లు ఇలా భలేగా ఉండేది. నేను ఈ ఇంటికి వచ్చినప్పుడు.. నా బొమ్మల ఇల్లే అనిపించింది' అని తన జ్ఞాపకాలను గుర్తుచేసుకుంది. 'నాకు వెంటిలేషన్ అంటే చాలా ఇష్టం. హాల్‌లో కిటికీ పక్కన కూర్చుని, అలా ఎక్కడికో చూస్తూ ఆలోచనల్లో ఉండిపోతాను. మా ఇల్లు కాస్త చిన్నదే! కానీ, చాలా సౌకర్యంగా ఉంటుంది. ముంబయి లాంటి నగరంలో చిన్న ఓపెన్ స్పేస్ ఉండటం ప్రత్యేకమే! మనం కోరుకున్న ఇంట్లో ఉన్నప్పుడు.. అనుకున్న డెస్టినీకి చేరుకున్న ఫీలింగ్ కలుగుతుంది. మనల్ని మనమే కొత్తగా కనుక్కున్నట్టు అనిపిస్తుంది. నావరకైతే ఇల్లంటే ఓ నిర్మాణం కాదు.. భావోద్వేగం' అని ఇంటితో ఉన్న బంధాన్ని పంచుకుంది అదితి.

# షుగర్ పేషెంట్స్ ఎంత సేపు నడవాలి





### - ఈ జాగ్రత్తలు తప్పనిసరి..!!

మధుమేహం. ఒక్క సారి వచ్చిందంటే జీవితాంతం జాగ్రత్తగా ఉండాల్సిందే. ప్రస్తుత కాలంలో మధు మేహ వ్యాధి గ్రస్తుల సంఖ్య పెరగటానికి అనేక కారణాలు ఉన్నాయి. సక్రమమైన జీవనశైలి, ఆహారపు అలవాట్లు పాటిస్తే డయాబెటిస్ ముప్పు తగ్గుతుందని నిపుణులు సూచిస్తున్నారు. అందు లో భాగంగా ముఖ్యంగా రోజూ వాకింగ్ చేస్తే డయాబెటిస్?తో బాధపడుతున్న వారికి ఎంతో మేలు జరుగుతుందని స్పష్టం చేస్తున్నారు. అయితే, మధుమేహం ఉన్న వారు ఎంత సేపు నడవాలి .. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే దాని పైన నిపుణులు కీలక సూచనలు చేస్తున్నారు. రక్తంలో షుగర్ లెవల్స్ అదుపులో ఉంచటం లో నడక సహకరిస్తుంది. డయాబెటిస్ బాధితులు రోజుకు కనీసం 30 నిమిషాలు నడిస్తే మంచిదని నిపుణులు చెబుతున్నారు. వారంలో 5 రోజులు, రోజుకి 30 నిమిషాలు వాకింగ్ చేస్తే మేలని పరిశోధనలు వెల్లడించాయి. అదే విధంగా క్రమం తప్ పకుండా ఏరోబిక్ వ్యాయామం చేయడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయని అధ్యయనం లో తేలింది. శరీరంలో ఒత్తిడిని పెంచే కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తి పెరిగితే రక్తంలో షుగర్ లెవల్స్ పెరుగుతాయి. యోగా, ధ్యానం, వ్యాయామం లాంటివి చేయాలని సూచిస్తున్నారు. ఎవరికైనా శారీరక శ్రమ అవసరమని, అందుకోసం క్రమం తప్పకుండా వాకింగ్ చేయాలని చెబుతున్నారు. ఫలితంగా రక్తంలో షుగర్ స్థాయిలు అదుపులో వస్తాయని వివరిస్తున్నారు. ఉదయం బ్రేక్ ఫాస్ట్ .. లంచ్.. డిన్నర్ తరువాత కనీసం పది నిమిషాలు నడిస్తే రక్తంలో షుగర్ లెవల్స్ అదుపులోకి వస్తాయని వెల్లడిస్తున్నారు. వాకింగ్ చేసేటప్పుడు గంటకు మూడు నుంచి నాలుగు మైళ్ల మితమైన వేగంతో నడిస్తే ఇన్సులిన్ స్థాయిలు పెరగడంతోపాటు గుండె సంబంధిత సమస్యలు అదుపులో ఉంటాయి. అయితే, వాకింగ్ వేళ పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. జాయింట్లపై ఒత్తిడి పడకుండా ఉండాలంటే సమాంతరంగా ఉన్న నేలపై నడక కొనసాగించాలని చెబుతున్నారు. ఆ తర్వాత మెట్లు ఎక్కడం, దిగడం చేయాలని తెలిపారు. వాతావరణం అనుకూలంగా ఉన్నప్పుడు ఉదయం లేదా సాయం త్రం వేళల్లో వాకింగ్?కు ప్రత్యేక సమయం కేటాయించుకోవాలి. వాకింగ్ చేయడం వల్ల రక్త ప్రసరణ పెరిగి చర్మానికి ఆక్సిజన్, పోషకాలు సరిగ్గా అందుతాయని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా ముఖంలో నీరసం పోయి సహజ కాంతితో ఉండేలా చేస్తుందని వెల్లడిస్తున్నారు.

# స్టీల్ డబ్బాల్లో వద్దు..




ప్లాస్టిక్ డబ్బాల వినియోగం ఆరోగ్యానికి హానికరం. అందుకే, ఆహార పదార్థాల నిల్వకోసం స్టీల్ పాత్రలనే ఎక్కువగా వాడుతున్నారు. కానీ, కొన్ని పదార్థాలు స్టీల్‌తో రసాయన చర్య జరుపుతాయని నిపుణులు చెబుతున్నారు. అలాంటి వాటిని స్టీల్ పాత్రల్లో స్టోర్ చేయొద్దని సూచిస్తున్నారు. టమాటాల్లోని సహజ ఆమ్లాలు.. ఉక్కుతో చర్య జరుపుతాయి. దాంతో, ఆహార పదార్థాల రుచితోపాటు పోషకాలు కూడా దెబ్బతింటాయి. కాబట్టి, టమాటా వంటకాలను స్టీల్ డబ్బాల్లో నిల్వ చేయకపోవడమే మంచిది. సిరామిక్ బౌల్, గాజు కంటెయినర్లు వాడుకోవచ్చు. అసిడిక్ లక్షణాలు ఉండే పచ్చళ్లను కూడా స్టీల్ డబ్బాలకు దూరంగా ఉంచాలి. మామిడి, నిమ్మ, ఉసిరి, చింతపండులో ఉండే ఆమ్ల లక్షణాలు.. దీర్ఘకాలంలో స్టీల్‌తో రసాయన చర్య జరుపుతాయి. ఫలితంగా పచ్చళ్ల రుచి మారడంతోపాటు ఓ రకమైన మెటాలిక్ టేస్ట్ కూడా వస్తుంది. పచ్చళ్లు కూడా త్వరగా పాడవుతాయి. అందుకే, పచ్చళ్లకు స్టీల్ డబ్బాల కన్నా.. గాజు పాత్రలు, సిరామిక్ జాడీలే మంచివి. ఇక కట్ చేసిన పండ్లు, ఫ్రూట్ సలాడ్ వంటివి కూడా.. స్టీల్ గిన్నెల్లో పెట్టడం మంచిది కాదట. వాటిని ఎక్కువ సమయంపాటు స్టీల్ కంటెయినర్లలో ఉంచితే.. నీటిశాతం పెరుగుతుంది. రుచి కూడా దెబ్బతింటుంది. బదులుగా.. గాజు పాత్రల్లో ఉంచితే ఫ్రెష్‌గా ఉంటాయి. సిట్రస్ జాతికి, స్టీల్‌కు పడనే పడదు. అందుకే, నిమ్మపండ్లతో చేసే లెమన్ రైస్, లెమన్ జ్యూస్ కూడా స్టీల్ డబ్బాల్లో స్టోర్ చేయొద్దు. మామిడికాయలు, చింతపండుతో తయారైన పదార్థాలను స్టీల్ డబ్బాలో నిల్వ చేసినా.. వాటి రుచి తగ్గుతుంది. ఇక పెరుగులోనూ సహజసిద్ధమైన ఆమ్ల లక్షణాలు ఉంటాయి. కాబట్టి, పెరుగును స్టీల్ డబ్బాల్లో ఎక్కువ సమయంపాటు పెడితే.. దాని రుచితోపాటు టెక్చర్ కూడా మారుతుంది. పెరుగును సిరామిక్, గాజు పాత్రల్లో నిల్వ చేయడమే ఉత్తమం.

# మార్కెట్

## సౌత్ ఇండియాలో ఆషాఢం సేల్స్

### ఆర్ఎస్ బ్రదర్స్‌లో ఆఫర్లే ఆఫర్లు

హైదరాబాద్ : కొనుగోలుదారులను ఆకట్టుకోవడంలో ఎప్పుడూ ఆర్ఎస్ బ్రదర్స్ ముందుంటుంది. ఆషాఢ మాసాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రకటించిన 'సూపర్ ఆషాఢం కేజీ సేల్' క్యాప్షన్‌తో ప్రకటించిన ప్రత్యేక ఆఫర్లకు కస్టమర్ల నుంచి భారీ స్పందన లభిస్తున్నది. అన్ని రకాల వస్త్రాలపై 70 శాతం వరకు తగ్గింపు ధరతో అందిస్తున్నది. సంస్థ అందిస్తున్న పలు ఆఫర్లు రూ.3,695 ధర కలిగిన అలంకారీ ప్రింట్ చీరను కొనుగోలు చేసిన వారికి రెండో చీరను రూ.39కే అందిస్తున్నది. అన్ని రకాల లేడీస్ వేర్, మెన్స్ వేర్, కిడ్స్ వేర్‌పై ఆకర్షణీయమైన ధరకే విక్రయిస్తున్నది. 22 క్యారెట్ కలిగిన బంగారు ఆభరణాల కొనుగోలుపై ప్రతీగ్రాముకి రూ.200 తగ్గింపునిస్తున్నది. పాత బంగారం ఎక్సేంజ్‌పై గ్రాముకు రూ.100 అదనంగా పొందవచ్చును. కేజీ వెండి వస్తువులపై రూ.5 వేల తగ్గింపునిస్తున్నది.




# టీసీఎస్‌లో భయం.. భయం..

### కొత్త పాలసీతో ఎంప్లాయీస్‌లో గుబులు

### ముగిసిన 35 రోజుల బెంచ్ పాలసీ డెడ్‌లైన్

### లేఆఫ్‌లు, డిమోషన్లపై పెరుగుతున్న ఆందోళన

### కేంద్రం జోక్యానికి ఉద్యోగ సంఘాల లేఖ



ఆడుతూ పాడుతూ పని, ఆకర్షణీయ వేతనాలు, విలాసవంతమైన జీవితం. ఇదీ.. ఐటీ రంగంలో కొలువుల తీరు. అయితే నిన్నమొన్నటిదాకా ఇలా ఉండచ్చేమోగానీ.. ఇప్పుడు మాత్రం సీన్ రివర్సైంది. కొరవడిన ఉద్యోగ భద్రత, జీతాల్లో కోతలు, ఒత్తిడితో కూడిన జీవనం. ఇదీ.. ఐటీ రంగ ఉద్యోగుల ప్రస్తుత పరిస్థితి. సాంకేతిక మార్పులు, పెరుగుతున్న పోటీ, పడిపోతున్న ఆదాయం ఇలా.. ఎన్నెన్నో అంశాలు ఐటీ కంపెనీలను ప్రభావితం చేస్తున్నాయి. ఈ క్రమంలోనే టీసీఎస్ ఓ కొత్త పాలసీని తీసుకొచ్చింది. ఇప్పుడిది అటు ఉద్యోగుల్లో, ఇటు పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది. న్యూఢిల్లీ దేశీయ ఐటీ రంగ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) తెచ్చిన కొత్త పాలసీ ప్రకంపనల్ని సృష్టిస్తున్నది. గత నెల జూన్ 12న అమల్లోకి వచ్చిన ఈ విధానంలో 35 రోజుల బెంచ్ పాలసీ డెడ్‌లైన్ తాజాగా ముగిసింది. దీంతో సంస్థ ఉద్యోగులకు గుబులు పట్టుకుంటున్నది. వేలాది ఉద్యోగులు తమ భవిష్యత్తుపై అనిశ్చితిని చూడాల్సి వస్తున్నది మరి. కిందిస్థాయి నుంచి పైస్థాయి వరకు అన్ని విభాగాల్లో పనిచేసే ఉద్యోగులకు ఈ పాలసీ వర్తిస్తుండటం గమనార్హం. ఏమిటీ కొత్త పాలసీ? ఏ ప్రాజెక్టులో భాగస్వామి కాకుండా ఏడాదిలో గరిష్ఠంగా 35 రోజుల కంటే ఎక్కువ రోజులు సంస్థలో పనిచేసే ఏ ఉద్యోగీ ఉండరాదు. అలా ఉన్నైట్టైతే వారి ఉద్యోగం రిస్క్‌లో పడ్డట్టే. ఫ్రెషైర్లైతే ఉద్యోగాల్ని కోల్పోయే ప్రమాదం ఉంది. అలాగే పైస్థాయి ఉద్యోగులైతే కిందిస్థాయికి దిగజారే వీలున్నది. సీనియర్ ఉద్యోగులకు పదోన్నతులు దక్కకపోవచ్చు. వేతనాలు, ఇతర అలవెన్సుల్లో కోతలుపడే అవకాశాలూ లేకపోలేదు. ఇక ఏడాది కాలవ్యవధిలో ప్రతీ ఉద్యోగి నేరుగా క్లైయింట్ లేదా ప్రాజెక్టుతో కనీసం 225 రోజులు తప్పక పనిచేయాల్సి ఉంటుంది. మిగతా సమయాన్ని ఇంటర్నల్ టాస్క్‌లు, శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, ఏఐ–క్లౌడ్ టెక్నాలజీ వంటి కొత్త సాంకేతికతల్ని అందిపుచ్చుకోవడం, ఇతర కార్యకలాపాల కోసం వెచ్చించవచ్చు. ఉద్యోగులేమంటున్నారు? కొత్త పాలసీతో తాము విపరీతమైన ఒత్తిడిలోకి వెళ్లిపోతున్నామని టీసీఎస్ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'వినియోగం ఆధారంగా ఉద్యోగుల్ని హేతుబద్ధీకరించడం ఇదే తొలిసారి. ఉద్యోగాల తొలగింపునకే ఇది దారితీయగలదు' అని సోషల్ మీడియా వేదిక రెడిట్‌లో ఓ టీసీఎస్ ఉద్యోగి పేర్కొన్నారు. అలాగే 'టీసీఎస్‌లో నేను ఇటీవలే చేరాను. జావాలో శిక్షణ పొందుతున్నాను. కానీ నెల రోజులు కూడా కాకముందే అందుకు భిన్నం గా సపోర్టింగ్ ప్రాజెక్టులో చేరాలన్న ఒత్తిళ్లు వస్తున్నాయి' అని మరో ఉద్యోగి చెప్తున్నారు.



## వేగంగా ఆర్ఎంయూ పనులు

### 2026 మార్చిలో రైల్వే బోగీల యూనిట్ ప్రారంభం

కాజీపేట : కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలో నిర్మిస్తున్న రైల్వే మల్టీ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ (ఆర్ఎంయూ) పనులు వేగంగా జరుగుతున్నాయని, వచ్చే మార్చి నాటికి ప్రారంభించాలనుకుంటున్నట్టు దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ వెల్లడించారు. జీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ఆయన కాజీపేటకు వచ్చారు. ఈ పర్యటనలో భాగంగా రైల్వే సర్క్యులేటింగ్ ఏరియా, అమృత్ భారత్ పథకం పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. అయోధ్యపురం శివారులో నిర్మిస్తున్న ఈ యూనిట్‌ను సందర్శించి సంబంధిత అధికారులతో పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. షెడ్డులో నిర్మాణ పనులను పరిశీలించి, వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణ పనులు ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తవుతాయని, వెంటనే ట్రయల్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. 160 ఎకరాల స్థలంలో రూ.716 కోట్లతో నిర్మిస్తున్న ఈ యూనిట్‌లో తొలి ఏడాది 600 బోగీలు, ఆ తర్వాత ఏడాదిలో 2,400 బోగీలు తయారుకానున్నాయి.

# ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్‌కు పటిష్ట ఏర్పాట్లు

## ● సైబరాబాద్ పోలీస్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో నిర్వాహకుల సమన్వయ సమావేశం

**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని సైబరాబాద్ పోలీస్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, మారథాన్ నిర్వాహకులు నిర్ణయించారు. ఆగస్టు 30న జరగనున్న మారథాన్ సందర్భంగా ట్రాఫిక్ నిర్వహణ, రహదారుల పరిస్థితి, పార్కింగ్, రన్నర్ల భద్రత తదితర అంశాలపై సోమవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సంయుక్త సమావేశం నిర్వహించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం. రమేష్ ఐపీఎస్, ట్రాఫిక్ సంయుక్త పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్, కూకట్‌పల్లి జోన్ డీసీపీ రీతిరాజ్ ఐపీఎస్, శేరిలింగంపల్లి జోన్ డీసీపీ చె. శ్రీనివాస్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ అమిత్, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మయాంక్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ షేక్ రఫీక్ జానీ, ఇతర పోలీస్ అధికారులు, ట్రాఫిక్ అధికారులు, మారథాన్ నిర్వాహకులు పాల్గొన్నారు. మారథాన్‌లో సుమారు 30 వేల మంది పాల్గొనే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఆగస్టు 30న ఉదయం 4.30 గంటలకు పీపుల్స్ ప్లాజా నుంచి పూర్తి మారథాన్, హాఫ్ మారథాన్ ప్రారంభమై గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో సుమారు ఉదయం 10 గంటలకు ముగియనున్నాయి. ఈ మారథాన్ మార్గం కేబుల్ బ్రిడ్జి వద్ద సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి ప్రవేశించనుంది. **ఆగస్టు 29న 5కే పరుగు..** ఆగస్టు 29న శనివారం నిర్వహించే 5కే పరుగు కార్యక్రమంలో సుమారు 6 వేల మంది పాల్గొననున్నారు. దివ్యాంగుల పరుగు ఉదయం 6.30 గంటలకు ప్రారంభం కానుంది. 5కే పరుగు హెచ్ఐసీసీ నుంచి బయలుదేరి బయోడైవర్సిటీ మీదుగా గచ్చిబౌలి, నోవాటెల్ ప్రాంతంలో ముగియనుంది. **ఆగస్టు 30న ప్రధాన మారథాన్..** పూర్తి మారథాన్ 42 కిలోమీటర్ల మేర పీపుల్స్ ప్లాజా నుంచి ఉదయం 4.30 గంటలకు ప్రారంభమవుతుంది. నెక్లెస్ రోడ్, రాజ్‌భవన్ రోడ్, మోనోరైల్ సర్కిల్, జూబ్లీ చెక్‌పోస్ట్, రోడ్ నంబర్ 45, ఫిల్మ్‌నగర్, షేక్‌పేట, నార్సింగి, ఓఆర్ఆర్ జంక్షన్, బయోడైవర్సిటీ మీదుగా గచ్చిబౌలి స్టేడియానికి చేరుకుంటుంది. 21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్ కూడా ఇదే మార్గంలో కొనసాగుతుంది. అయితే నెక్లెస్ రోడ్, స్టేడియం ప్రాంతంలోని కొన్ని మార్గాలను మినహాయించి గచ్చిబౌలి స్టేడియంలో ముగుస్తుంది. 10కే పరుగు ఉదయం 7.30 గంటలకు హైటెక్ సిటీ నుంచి ప్రారంభమై లెమన్ ట్రీ జంక్షన్, బయోడైవర్సిటీ మీదుగా గచ్చిబౌలి స్టేడియానికి చేరుకుంటుంది. **రన్నర్ల భద్రతపై ప్రత్యేక దృష్టి..** మారథాన్ సమయంలో ఫ్లైఓవర్లు, అందమైన ప్రదేశాల వద్ద రన్నర్లు సెల్ఫీలు, ఫొటోల కోసం ఆగకుండా మార్షల్స్ ద్వారా క్రమశిక్షణ పాటించేలా చర్యలు తీసుకోనున్నారు. రన్నర్లను గుర్తించేందుకు రంగుల ఆధారిత గుర్తింపు సంఖ్యలను ఉపయోగించనున్నారు. ఒకేసారి భారీ సంఖ్యలో రన్నర్లు ప్రారంభమయ్యే ప్రాంతాల్లో రద్దీ ఏర్పడకుండా దశలవారీగా పరుగు ప్రారంభించే విధానం అమలు చేయనున్నారు. గచ్చిబౌలి ఫ్లైఓవర్ వంటి కీలక ప్రాంతాల్లో వివిధ విభాగాల రన్నర్లు ఒకే మార్గంలో కలిసే అవకాశం ఉండటంతో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టనున్నారు. రహదారులపై నీటి ప్యాకెట్లు, శక్తివర్ధక పదార్థాల కవర్లు పడేయకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అవి రహదారిపై పడితే జారిపడే ప్రమాదం ఉన్నందున పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులు స్పష్టం చేశారు. **ముగింపు ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు..** పూర్తి, హాఫ్ మారథాన్‌కు చెందిన సుమారు 8 వేల మంది రన్నర్లు టిమ్స్ గేట్ వైపు నుంచి బౌల్డర్ హిల్స్ పార్కింగ్ ప్రాంతానికి వెళ్లేలా ఏర్పాట్లు చేయనున్నారు. 10కే పరుగు రన్నర్ల కోసం గచ్చిబౌలి స్టేడియంలోని ఈతకొలను ప్రాంతం వద్ద ప్రత్యేక ముగింపు ప్రదేశాన్ని ఏర్పాటు చేయనున్నారు. వారు గేట్ నంబర్ 2 ద్వారా బయటకు వచ్చి షటిల్ బస్సుల ద్వారా హైటెక్స్‌లోని పార్కింగ్ ప్రాంతానికి చేరుకునేలా చర్యలు చేపట్టనున్నారు. రూట్లలో అవసరమైన సూచిక బోర్డులు, డిజిటల్ సమయ ప్రదర్శనలు, రంగుల ఆధారిత బారికేడ్లు ఏర్పాటు చేయనున్నారు. రహదారుల పరిస్థితిని పూర్తిస్థాయిలో పరిశీలించి గుంతలు, దెబ్బతిన్న ప్రాంతాలను ముందుగానే మరమ్మతు చేయాలని నిర్ణయించారు. **65 షటిల్ బస్సులతో రవాణా..** రన్నర్ల రవాణా కోసం సుమారు 65 షటిల్ బస్సులను అందుబాటులో ఉంచనున్నారు. నిర్ణీత పార్కింగ్ ప్రాంతాల నుంచి రన్నర్లను ప్రత్యేక బస్సుల ద్వారా తరలించనున్నారు. మారథాన్ మార్గాల్లో ఇష్టానుసారంగా వాహనాలు నిలిపివేయకుండా ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోనున్నారు. అధికారిక వాహనాలకు ట్రాఫిక్ పోలీసుల ద్వారా జారీ చేసే ప్రత్యేక అనుమతి పత్రాలు, గుర్తింపు స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. రన్నర్లను దింపే వాహనాలు వెంటనే మార్గం నుంచి వెళ్లిపోయేలా ప్రత్యేక రవాణా మార్గాలను ఏర్పాటు చేయనున్నారు. మారథాన్ జరుగుతున్న మార్గాల్లో ఉబర్, ఓలా, ర్యాపిడో, జొమాటో, స్విగ్గీ వంటి వాహన సేవలను అనుమతించబోమని అధికారులు తెలిపారు. **సమాచార ప్రసారానికి ప్రత్యేక ప్రణాళిక..** రన్నర్లు, ప్రజలకు మారథాన్ మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు, తాగునీరు, ఆహారం, వైద్య సహాయ కేంద్రాలు తదితర వివరాలను సులభంగా అర్థమయ్యే విధంగా ప్రచారం చేయనున్నారు. సామాజిక మాధ్యమాలు, ప్రత్యేక వాట్సాప్ సమాచార మార్గాల ద్వారా వివరాలను అందించడంతో పాటు డ్రోన్ దృశ్యాలతో రూపొందించిన మార్గదర్శక వీడియోలను కూడా విడుదల చేయనున్నారు. రన్నర్లు వెళ్లిపోయిన ప్రాంతాల్లో భద్రతా వాహనాలు, శుభ్రత వాహనాల వెనుక భాగంలో రహదారులను దశలవారీగా సాధారణ రాకపోకలకు తెరిచేలా చర్యలు చేపట్టనున్నారు. మారథాన్ సందర్భంగా ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా వెంటనే స్పందించేందుకు సైబరాబాద్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తామని పోలీస్ అధికారులు తెలిపారు. మారథాన్‌ను సురక్షితంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు.




# డ్రగ్స్ నిర్మూలనకు 10 కోట్ల ప్రతిజ్ఞలు

## - బ్రహ్మకుమారీస్ 'వ్యసన ముక్తి' ఉద్యమం ప్రారంభం - మేడ్చల్--మల్కాజిగిరి కలెక్టరేట్‌లో ఘనంగా ప్రారంభించిన అధికారులు

**మేడ్చల్, ఆగష్టు 17(ది క్రైమ్ న్యూస్):** డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో చేపట్టిన 'వ్యసన ముక్తి' మహా ప్రచార ఉద్యమం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ఘనంగా ప్రారంభమైంది. మాదకద్రవ్యాలతో పాటు మద్యం, గుట్కా, పొగాకు, గంజాయి తదితర వ్యసనాలను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖతో కలిసి దేశవ్యాప్తంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్, బ్రహ్మకుమారీస్ సైలెన్స్ రిట్రీట్ సెంటర్ డైరెక్టర్ బీకే రాజ్‌కుమారి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఆగస్టు 6 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు ప్రజలకు వ్యసనాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడంతో పాటు వాటికి దూరంగా ఉండేందుకు అనుసరించాల్సిన మార్గాలను వివరిస్తున్నారు. ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకునే విధానాలను ప్రజలకు తెలియజేస్తున్నారు. డ్రగ్స్, పొగాకు, మద్యం, గుట్కా, గంజాయి తదితర పదార్థాలతో పాటు మొబైల్ ఫోన్‌కు బానిసత్వం వంటి ఆధునిక వ్యసనాలకు కూడా దూరంగా ఉండేలా అన్ని వర్గాల ప్రజలతో ప్రతిజ్ఞలు చేయిస్తున్నారు. ఈ నెల 20వ తేదీ నాటికి దేశవ్యాప్తంగా 10 కోట్ల మందితో వ్యసనాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు బీకే రాజ్‌కుమారి తెలిపారు. బ్రహ్మకుమారీస్ సేవా కేంద్రాల్లో ప్రజలకు ఉచితంగా ధ్యానం, కౌన్సెలింగ్ తదితర సేవలను అందిస్తూ వ్యసనరహిత, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. యువతతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంస్థల ప్రతినిధులు ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, పాఠశాలలు, కళాశాలలు, స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున ఈ అవగాహన ఉద్యమంలో పాల్గొని ప్రజలను వ్యసనాల నుంచి దూరం చేయడానికి కృషి చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. సమష్టి కృషితో తెలంగాణతో పాటు దేశాన్ని డ్రగ్స్, ఇతర వ్యసనాల రహితంగా తీర్చిదిద్దవచ్చని వారు పేర్కొన్నారు.



# రాత్రుళ్లు చపాతీలు తినవచ్చా.? ఆరోగ్య ప్రయోజనాలెన్నో తెలిస్తే.!



ఉరుకుల పరుగుల జీవితంలో భాగంగా ప్రజల లైఫ్ స్టైల్ రోజురోజుకూ మారుతూ వస్తోంది. ఇలా మారడం మూలంగా పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం చాలా మందిని పట్టి పీడిస్తున్న సమస్య అధిక బరువు. రెగ్యులర్ డైట్‌లో క్యాలరీలు ఎక్కువ కావడం, శారీరిక శ్రమ లేకపోవడం.. అలాగే టైంకి సరిగ్గా తినకపోవడం.. ఇవి జరుగుతున్నాయ్. ఇక ఇలా ఉంటే మీ ఆరోగ్యానికే ప్రమాదమని అంటున్నారు వైద్య నిపుణులు. ఇదిలా ఉండగా.. చాలామంది రాత్రుళ్లు అన్నం బదులుగా జొన్న రొట్టెలు, రోటీ లేదా చపాతీలు లాంటివి తింటుంటారు. రాత్రిపూట ఎక్కువగా వైట్ రైస్ బదులే.. ఈ చపాతీలు తినడానికే ప్రాధాన్యత ఇస్తారు. ఎందుకంటే.! చపాతీలను తయారు చేసే గోధుమపిండిలో విటమిన్ బీ, ఇ, కాల్షియం, ఐరన్, జింక్, సోడియం, పోటాషియం, మెగ్నిషియం వంటివి పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి కావాల్సినంత శక్తిని ఇస్తాయి. పైగా వైట్ రైస్ కంటే త్వరగా చపాతీలు జీర్ణం అవుతాయి. ఇక చపాతీలను కాల్చేటప్పుడు తక్కువ నూనె వేసి కాల్చితే.. అన్నంతో పోలిస్తే క్యాలరీలు కూడా తక్కువ ఉంటాయి. రెండు లేదా మూడు చపాతీలు తింటేనే మనకు కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. దీని వల్ల మన బరువు కూడా కంట్రోల్‌లో ఉంటుంది. అయితే రాత్రిపూట అప్పుడే చేసుకుని చపాతీలు తినడం కంటే.. నిల్వ ఉన్న చపాతీలు తినడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. మిగిలిపోయిన చపాతీలు తినడం వల్ల బ్లడ్ ప్రెషర్ లెవెల్స్ సమతుల్యంగా ఉండటమే కాకుండా కడుపునొప్పి సమస్య కూడా ఉండదని అంటున్నారు. గ్యాస్, కాన్స్టిపేషన్, ఎసిడిటీ వంటి సమస్యలు దూరం అవుతాయట. డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుందట. పాలల్లో నానబెట్టుకుని తీసుకునే చపాతీలతో కూడా ఇన్నే ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయన్నారు. కాగా, మీరు ఏదైనా డైట్ ఫాలో అయ్యే ముందు కచ్చితంగా మీ డాక్టర్‌ను సంప్రదించండి.. పై వార్త కేవలం పలు అధ్యయనాలు ఆధారంగా ప్రచురితం చేసింది మాత్రమే.

# వీటిని మీ డైట్‌లో చేర్చుకుంటే.. ఖచ్చితంగా బరువు తగ్గుతారు..

భారతీయ వంటకాల్లో ఉపయోగించే మసాలాలు చాలా ఫేమస్. వీటిని కేవలం వంటలకు మాత్రమే కాకుండా..ఇతరఆరోగ్యప్రయోజనాలుకూడాఉన్నాయి. పూర్వం మందులు సరిగ్గా లేనప్పుడు..వీటినే చికిత్సకు ఉపయోగించేవారు. ఈమసాలాల్లో లవంగాలు కూడా ఒకటి. లవంగాలను పలు రకాల ఆహార పదార్థాల్లో ఉపయోగిస్తూ ఉంటారు. లవంగాల్లో ఎన్నో ఆరోగ్య కరమైన పోషకాలు ఉన్నాయి. వీటితో అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. లవంగాల్లో పలు రకాల యాంటీ ఆక్సిడెంట్లు కూడా లభ్యమవుతాయి. లవంగాలు తీసుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. దీని వల్ల పలు రకాల సీజనల్ వ్యాధులతో పోరాడే శక్తి లభిస్తుంది. లవంగాలతో నోటి ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరచుకోవచ్చు. దంతాలు, చిగుళ్ల సమస్యలు, నోటి దుర్వాసన తగ్గించుకోవచ్చు.లవంగాల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతో... శరీరంలోని ఫ్రీ రాడికల్స్ సమస్యను తగ్గించుకోవచ్చు. వీటితో క్యాన్సర్, గుండె జబ్బులు, డయాబెటీస్ వంటి వాటిని కంట్రోల్ చేయవచ్చు.లవంగాలతో ముఖ్యంగా బరువు కూడా తగ్గొచ్చు. వెయిట్ లాస్ అయ్యేందుకు చాలా రకాలుగా లవంగాలను యూజ్ చేయవచ్చు. రాత్రి పడుకునే ముందు గ్లాస్ నీటిలో రెండే లేదా మూడు లవంగాలను వేసి.. ఉదయం తాగాలి. అదే విధంగా లవంగాలను పొడిలా చేసుకుని.. గోరు వెచ్చని నీటిలో కలిపి అయినా తీసుకోవచ్చు. లవంగాలతోటీకూడా తయారు చేసుకుని తాగవచ్చు. ఇలా ఎలా తీసుకున్నా వెయిట్ లాస్ అవుతారు.



# జయ జయహే తెలంగాణ వందేమాతరం నృత్యాలకు రికార్డు..




**హైదరాబాద్, (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 17:** తెలంగాణ కళా జాగృతి ఫౌండేషన్, సంగీతిక కళానిలయం సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన 'తెలంగాణ తల్లికి వందనం--భరతమాతకు అభివందనం' కార్యక్రమం లలిత కళాతోరణంలో ఘనంగా జరిగింది. వేలాది మంది చిన్నారులు ఒకే వేదికపై ఒకేసారి 'జయ జయహే తెలంగాణ', 'వందేమాతరం' గీతాలకు నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. దీంతో ఈ కార్యక్రమాన్ని ట్రెడిషనల్ బుక్‌ఆఫ్ రికార్డ్స్ సంస్థ రికార్డుగా గుర్తించింది. వందేమాతరం గీతానికి 150 ఏళ్లు, భారత స్వాతంత్ర్యానికి 80 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులు దేశభక్తి, తెలంగాణ స్ఫూర్తిని చాటుతూ నృత్య ప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో భాగంగా పెయింటింగ్ పోటీలు నిర్వహించగా చిన్నారులు ప్రతిభను ప్రదర్శించారు. తొలిసెషన్‌లో సుమారు50 జాతీయ గీతాలను ఆలపించగా, అనంతరం మరో 40 గీతాలకు చిన్నారులు నృత్యాలు చేశారు. వందలాది వీణలతో అందించిన సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్య అతిథి దైవజ్ఞ శర్మ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చిన్నారుల్లో దేశం, రాష్ట్రం పట్ల భక్తి, అభిమానం పెంపొందిస్తాయన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులు దరువు ఎల్లన్న, దరువు అంజన్న కార్యక్రమాన్ని అభినందించారు. నిర్వాహకులు అనిత ప్రియదర్శిని, పద్మా వెంకటేష్‌తో పాటు సహకరించిన రాందాస్‌ను సన్మానించారు. చిన్నారులకు శిక్షణ అందించిన సంగీత, నృత్య గురువులను అతిథులు శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న వేలాది మంది చిన్నారులు, కళాకారులకు నిర్వాహకులు సర్టిఫికెట్లు అందజేశారు.

# సందయ్యకుంట సమీపంలో భారీ షెడ్డు నిర్మాణం?

## బహదూర్‌పల్లిలో సుమారు 1,000 గజాల విస్తీర్ణంలో నిర్మాణం.. అనుమతులపై స్థానికుల సందేహాలు...



**కుత్బుల్లాపూర్ (ది క్రైమ్ న్యూస్) దుండిగల్, ఆగస్టు 16:** దుండిగల్ సర్కిల్ పరిధిలోని బహదూర్‌పల్లి సర్వే నంబర్ 62లో, సందయ్యకుంట సమీపంలోని ఇండస్ట్రియల్ ప్లాట్ వెనుక సుమారు 1,000 గజాల విస్తీర్ణంలో భారీ షెడ్డు నిర్మాణం జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనికి మున్సిపాలిటీ, హెచ్ఎండీఏ నుంచి అనుమతులు ఉన్నాయా? లేదా? అనే విషయంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. కుంటకు సమీపంలో నిర్మాణం జరుగుతుండటంతో ఇది ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలోకి వస్తుందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను తేల్చాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిర్మాణంపై టౌన్ ప్లానింగ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదని వారు ఆరోపిస్తున్నారు. కుత్బుల్లాపూర్ పరిధిలో అనుమతులు లేకుండా షెడ్లు, బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. కుంటకు సమీపంలో నిర్మాణాలు కొనసాగితే భవిష్యత్తులో వర్షాకాలంలో వరదనీటి ప్రవాహానికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా? నిబంధనలకు అనుగుణంగానే పనులు జరుగుతున్నాయా? అనే అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతున్నారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు స్పందించి, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నట్లు తేలితే తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# హైదరాబాద్ రన్--2026 సజావుగా నిర్వహణకు సమన్వయ సమావేశం



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** హైదరాబాద్ రన్--2026ను ప్రశాంతంగా, సురక్షితంగా, సజావుగా నిర్వహించేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో సోమవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగిన ఈ సమావేశంలో రన్‌కు సంబంధించిన భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, రూట్ల ఏర్పాట్లు, బందోబస్తు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) సన్‌ప్రీత్ సింగ్, డీసీపీ ట్రాఫిక్--1 సంక్రాంతి రవికుమార్, అదనపు డీసీపీ ట్రాఫిక్--1 జి. హనుమంతరావు, ఏసీపీ కె. చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సీఎస్సీ సీఈఓ నవేద్ ఖాన్, మాదాపూర్ ట్రాఫిక్ డివిజన్ అధికారులు, ఎన్ఎండీసీ హైదరాబాద్ రన్నర్స్ నిర్వాహకులు పాల్గొన్నారు. హైదరాబాద్ రన్--2026లో భాగంగా 42 కిలోమీటర్ల పూర్తి మారథాన్, 21 కిలోమీటర్ల అర్ధ మారథాన్, 10 కిలోమీటర్ల రన్, 5 కిలోమీటర్ల రన్ నిర్వహించనున్నారు. ఈ పోటీలు ఆగస్టు 29, 30 తేదీల్లో జరగనున్నాయి. 21, 42 కిలోమీటర్ల మారథాన్‌లు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పీపుల్స్ ప్లాజా నుంచి ప్రారంభం కానున్నాయి. 5, 10 కిలోమీటర్ల రన్‌లు మాదాపూర్‌లోని హైటెక్స్ ప్రదర్శన కేంద్రం నుంచి ప్రారంభమై సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గచ్చిబౌలిలో ఉన్న జి.ఎం.సి. బాలయోగి అథ్లెటిక్ స్టేడియంలో ముగియనున్నాయి. రన్ మార్గాల్లో ట్రాఫిక్ నిర్వహణ, వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా మార్గాల ఏర్పాటు, పోలీస్ సిబ్బంది బందోబస్తు, భద్రతా చర్యలు, రన్నర్లకు అవసరమైన సౌకర్యాలపై అధికారులు చర్చించారు. ప్రజలు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు, బారికేడ్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని సమీక్షించారు. హైదరాబాద్ రన్--2026 విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ అన్ని అవసరమైన ఏర్పాట్లు చేపడుతోంది.

# ఆంధ్రప్రదేశ్

## వర్షాభావం వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

ఏలూరు, ఆగస్టు 17 : వర్షాభావం వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, డాక్టర్ ఎమ్ ఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అనుసరించి అన్ని పంటలకు మద్దతు ధరలు ప్రకటించి, చట్టబద్ధత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి రాయాంకుల లక్ష్మణరావు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు కౌలు రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మార్పు రావాలి మార్పు కోరాలి అనే కార్యక్రమం సందర్భంగా రెండు సంఘాల ఏలూరు జిల్లా సమితుల ఆధ్వర్యంలో సోమవారం నాడు కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ధర్నా కార్యక్రమానికి ఏపీ కౌలు రైతు సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ను వెంకట్రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు, వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వలె మన రాష్ట్రంలో కూడా 2 లక్షల రూపాయల వరకు రైతుల రుణాలను మాఫీ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. పెరిగిన సాగు ఖర్చులకు అనుగుణంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి పంట రుణాలు ఇవ్వాలని, ఎలాంటి హామీలు లేకుండా కౌలు రైతులకు ఆర్బిఐ నిబంధనల ప్రకారం రెండు లక్షల వరకు పంట రుణాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. పకృతి వైపరీత్యాలు వల్ల నష్టపోయిన రైతులకు గత మూడు సంవత్సరాల పంటల బీమా పరిహారం బకాయిల సుమారు 4400 కోట్లను వెంటనే చెల్లించాలని, ఉచిత పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించాలని వారు విజ్ఞప్తి చేశారు. వర్షాభావం వల్ల నష్టపోయిన రైతులకు గత రెండేళ్ల ఇన్పుట్ సబ్సిడీ బకాయిలు 1200 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, రైతులకు ఇస్తున్న అన్ని రైతులు కౌలు రైతులకు వర్తింపచేయాలని వారు కోరారు. ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు రైతులందరికీ సబ్సిడీ కి అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. మొత్తం 25 డిమాండ్లతో వినతి పత్రాన్ని నాయకులు కలెక్టర్ కు సమర్పించారు. రైతుల ధర్నా కార్యక్రమానికి ఏఐటీయూసీ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్ డాంగే, రైతు మరియు కౌలు రైతు సంఘాల నాయకులు కె. ఆనందరావు, కూచిపూడి నాగేశ్వరరావు, పంతగాని తిరుపతిరావు, మల్లిపూడి రంగారావు, ఎస్ నాగార్జున రావు, కే రామకృష్ణ, చందమాల వెంకటరత్నం, మేటకట్ల అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## తహసిల్దార్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు

ఏలూరు, ఆగస్టు 17 : గ్రామీణ పేదలకు సామాజిక న్యాయం-ఆత్మగౌరవం కల్పించాలని కోరుతూ ఆగస్టు 21వ తేదీ న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి కే ఎం యు) ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలకు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల గురవయ్య బండి వెంకటేశ్వరరావు వ్యవసాయ కార్మికులకు పిలుపునిచ్చారు. మార్పు రావాలి--మార్పు తేవాలి అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈనెల 21న జరిగే ఆందోళన కార్యక్రమాలను మండలాలలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కార్యకర్తలు పేద ప్రజల సమీకరించి పెద్ద ఎత్తున చేయాలని వారు కోరారు. పేద ప్రజలకు సాగుభూములు పంచాలని, దశాబ్దాల తరబడి సాగు చేస్తున్న భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని, పోడు భూములకు పట్టాలివ్వాలని, వి ఎస్ ఎస్ లో కేటాయించిన భూములను వైఎస్ఆర్ సభ్యులకు వ్యక్తిగత హక్కుపత్రాలు ఇవ్వాలని, గ్రామీణ ప్రాంతాలలో ఇంటి స్థలం లేని పేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. 2005లో సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్ జి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం కోరుతుందని గురవయ్య వెంకటేశ్వరరావు తెలిపారు.

## భోగాపురం ఎయిర్‌పోర్టుకు తొలి విమానం రాక

### ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు

అమరావతి,ఆగస్ట్17 : భోగాపురం అల్లూరి సీతారామరాజు ఎయిర్‌పోర్టులో విమాన సర్వీసులు ప్రారంభం కావడంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా స్పందించారు. చరిత్రాత్మక ఘట్టానికి భోగాపురం వేదికైందన్నారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో నేటి నుంచి కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. హైదరాబాద్ నుంచి తొలి ఇండిగో విమానం భోగాపురం విమానాశ్రయానికి చేరుకుందన్నారు. తొలి విమానం రాకతో ఏపీ.. కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఉత్తరాంధ్రకు మెరుగైన విమాన కనెక్టివిటీ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. భోగాపురం విమానాశ్రయం.. రాష్ట్రంలో కొత్త అవకాశాలకు బాటలు వేస్తోందని సీఎం చెప్పుకొచ్చారు. యువత ఆశలు, ఆకాంక్షలకు ఈ విమానాశ్రయం రెక్కలు తొడుగుతుందని.. విద్య, ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలకు మరింత ఊతమిస్తుందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం ఎయిర్‌పోర్టు కీలకంగా మారనుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చరిత్రాత్మక కొత్త ఆరంభమని.. ఉత్తరాంధ్రకు కొత్త గేట్‌వేగా అవతరించనుందని తెలిపారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభంతో ఏపీ కొత్త శకానికి నాంది పలికిందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఎమ్మెల్సీ నాగబాబు

### ఉత్తర్వులు జారీచేసిన ఎపి ప్రభుత్వం

అమరావతి,ఆగస్ట17 : ఏపీ గ్రీనింగ్, 'రీఫారెస్టేషన్' (పునరటవీకరణ) కార్యక్రమాల నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఎమ్మెల్సీ కొణిదెల నాగేంద్రబాబును ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు పర్యావరణ, అటవీ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జీవో ఆర్టీ నంబర్ -93 ద్వారా ఈ నియామక ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ గ్రీన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనం, అడవుల విస్తరణకు చర్యలు చేపడుతున్నట్లు ఏపీ ప్రభుత్వం తెలిపింది. జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ గ్రీన్ డెవలప్‌మెంట్ ఏజెన్సీల ద్వారా ఆయా కార్యక్రమాలను అమలు చేయనుంది. ఆంధ్రప్రదేశ్ భౌగోళిక విస్తీర్ణంలో ఫారెస్ట్, ట్రీ కవర్‌ను 2047 నాటికి 50 శాతానికి పెంచడమే లక్ష్యంగా ఏపీ సర్కార్ చర్యలు చేపడుతోంది. ఏపీ గ్రీన్ గవర్నింగ్ బోర్డు, ఎగ్జిక్యూటివ్ కమిటీ, జిల్లా గ్రీన్ డెవలప్‌మెంట్ ఏజెన్సీల పాలక మండళ్లను ఏర్పాటు చేసింది. రాష్ట్ర గ్రీన్ లక్ష్యాల అమలు, సమన్వయం, పర్యవేక్షణలో ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్‌పర్సన్ కీలక పాత్ర పోషించనున్నారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా కొణిదెల నాగేంద్రబాబును నియమించిన ఏపీ సర్కార్.. ఆయనకు కేబినెట్ హోదా కల్పించింది.

# అత్యంత పారదర్శకంగా డీఎస్సీ నిర్వహణ

### డిఎస్సీ అంటే అర్థం తెలియని వారి అర్థరహితీ విమర్శలు

### 148 రోజుల్లోనే డీఎస్సీ ఉద్యోగాల భర్తీ పక్రియ పూర్తిచేశాం

### ఇక నుంచి ఏటా ఉపాధ్యాయ నియామకాలు

### అసెంబ్లీలో డిఎస్సీపై నిర్వహణపై మంత్రి లోకేశ్ వివరణ



అమరావతి,ఆగస్ట్17 : డీఎస్సీ నిర్వహణ అత్యతం పారదర్శకంగా, పటిష్ఠంగా నిర్వహించామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. డిఎస్సీ అంటే తెలియని వారు, ఐదేళ్ల అధికారంలో ఉండగా నిర్వహించని వారు డిఎస్సీపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. సోమవారం నాడు అసెంబ్లీలో డిఎస్సీపై మంత్రి వివరణ ఇచ్చారు. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. మెగా డీఎస్సీ-2025పై అసెంబ్లీలో మంత్రి లోకేశ్ మాట్లాడారు. డీఎస్సీని చాలా బాధ్యతగా తీసుకుని నిర్వహించామని పేర్కొన్నారు.'ఏటా డీఎస్సీని నిర్వహిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చాం. మొత్తం 148 రోజుల్లోనే డీఎస్సీ నియామకాలు పూర్తి చేశాం. విద్యా వ్యవస్థలో తెదేపా ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు అమలు చేసింది. టీచర్ల నియామకాలు, బదిలీలు పారదర్శకంగా ఉండాలని సీఎం భావించారు. మా ప్రభుత్వం టీచర్లను సింగపూర్, ఫిన్‌లాండ్‌లకు పంపింది. గతంలో వైకాపా ప్రభుత్వం టీచర్లను మద్యం దుకాణాల ముందు నిలబెట్టింది' అని మంత్రి లోకేశ్ అన్నారు. మంత్రి లోకేశ్.. మాట్లాడుతూ ఇక నుంచి ఏటా డీఎస్సీ నిర్వహిస్తామన్నారు. డీఎస్సీ నియామకాలపై ప్రతిపక్ష పార్టీకి తాను సమాధానం ఇవ్వడం లేదన్న మంత్రి.. డీఎస్సీని ఎలా నిర్వహించాం, ఎలాంటి నిబంధనలు పాటించి నియామకాలు చేపట్టామో రాష్ట్ర ప్రజలకు చెప్పాల్సి ఉందన్నారు. అందుకే.. మెగా డీఎస్సీపై ఉన్న నిజాలు తెలియజేస్తూ ఆ సమాచారాన్ని సభ్యులకు పుస్తక రూపంలో పంపామని మంత్రి లోకేశ్ తెలిపారు.'కూటమి ప్రభుత్వం డీఎస్సీని బాధ్యతగా భావించింది. 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాం. ఈ పోస్టులకు 3,36,300 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకున్నారు. 148 రోజుల్లోనే డీఎస్సీ ఉద్యోగాల భర్తీ పక్రియ పూర్తిచేశాం. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నో సంస్కరణలు పాఠశాలల్లో తీసుకువచ్చాం. టీచర్ రిక్రూట్‌మెంట్ చేయకుండా పాఠశాలలు అభివృద్ధి చెందవు. మహిళలకు డీఎస్సీలో 33శాతం రిజర్వేషన్ తీసుకువచ్చాం. తెలుగుదేశం పార్టీ హయాంలోనే లక్షా 80వేల మంది టీచర్లను నియమించాం.' అని మంత్రి లోకేశ్ తెలిపారు. '2019 నుంచి 24 వరకూ ఒక్క టీచర్ ఉద్యోగ నియామకం కూడా జరగలేదు. వైసీపీ హయాంలో 12 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు పాఠశాలలకు వెళ్లిపోయారు. కూటమి ప్రభుత్వం.. టీచర్లను ట్రైనింగ్ కోసం సింగపూర్, ఫిన్లాండ్ పంపితే.. వైసీపీ హయంలో మద్యం షాపుల ముందు కాపలా పెట్టారు.' అని గత ప్రభుత్వ విధానాలను మంత్రి లోకేశ్ ఎండగట్టారు. 'డీఎస్సీ కోసం 42వేల ప్రశ్నలు తయారు చేశాం. డీఎస్సీకి ఎంపికైన వారికి నియామక ఉత్తర్వులు ఇచ్చాం. నియామకాలపై అనేక స్థాయిల్లో వచ్చిన గ్రీవెన్స్‌ను పరిష్కరించాం. భిన్నాభిప్రాయాలతో 336 కేసులు నమోదు చేశారు. డీఎస్సీ పరీక్షను టీసీఎస్ ఐయాన్ ఎ÷-లాట్ ఫాం ద్వారా నిర్వహించాం. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను డిస్ట్రిక్ట్ యూనిట్‌గా చేశాం. వర్టికల్, హారిజంటల్ రిజర్వేషన్లతో నియామకాలు చేపట్టాం. టీచర్ క్వాలిఫికేషన్‌లో టెట్ మ్యాండేటరీ చేశాం. టీసీఎస్ ఐయాన్ ద్వారా నోటిఫికేషన్‌ను పారదర్శకంగా నిర్వహించాం. ఎస్సీ వర్గీకరణ పూర్తిచేసి, ఉపకులాలను గ్రూప్‌లో సెట్ చేసిన తరువాతే డీఎస్సీ నిర్వహించాం. గతంలో 29 స్పోర్ట్స్ కేటగిరీలు ఉంటే.. 65 స్పోర్ట్స్ కేటగిరీలకు పెంచాం. కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే స్పోర్ట్స్ కోటా పెంచాం.' అని మంత్రి లోకేశ్ క్లారిటీ ఇచ్చారు. 'కొందరికి డీఎస్సీ అంటే అర్థం కూడా తెలియదు. వాళ్లే పేపర్ లీక్ అని మాట్లాడుతున్నారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్ పక్కాగా జరిగాకే ఉద్యోగాలిచ్చాం. ఏడాది తర్వాత డీఎస్సీలో అక్రమాలంటూ వైసీపీ ఆరోపిస్తోంది. మీ ఆరోపణలకు ఆధారాలు చూపండి. డీఎస్సీపై టీమ్ 11వి అనవసర ఆరోపణలు' అంటూ మంత్రి లోకేశ్ కొట్టిపారేశారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛ ఉంది. వ్యవస్థను ఎవరైనా ప్రశ్నించవచ్చు. భిన్నాభిప్రాయాలు ఉన్నవారు కోర్టుల్లో 336 కేసులు దాఖలు చేశారు. వర్టికల్, హారిజంటల్ రిజర్వేషన్ అమలు చేయాలని కోర్టు స్పష్టంగా చెప్పింది. డీఎస్సీలో ఇలాంటి రిజర్వేషన్ అమలు దేశ చరిత్రలోనే తొలిసారి. పారదర్శకంగా మేం నియామకాలు చేపట్టాం. అందుకే వేల మంది ఉపాధ్యాయులు స్వచ్ఛందగా బయటకు వచ్చి ప్రభుత్వానికి అండగా నిలిచారు ' అని లోకేశ్ అన్నారు. డీఎస్పీపై జగన్ టీమ్ 11 అనవసర ఆరోపణలు చేస్తోంది. కులం, మతం పేరుతో వైకాపా రాష్ట్రంలో చిచ్చు పెడుతోంది. గొడ్డలి పార్టీ అధ్యక్షుడు సభకు రాలేదు. జగన్ అనే వ్యక్తి అంబేద్కర్ రాజ్యాంగాన్నే ప్రశ్నిస్తున్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో రిజర్వేషన్లు తీసుకువచ్చారు. వర్టికల్, హారిజంటల్ రిజర్వేషన్లను పారదర్శకంగా నిర్వహించాలనే లక్ష్యంతో ఉన్నాం. ప్రెస్‌మీట్లు ఎందుకు.. జగన్ సభకు ఎందుకు రాలేదు. తేదీ, సమయం ఖరారు చేయండి.. చర్చకు నేను సిద్ధం. సభలోపలనైనా.. వెలుపలనైనా.. ఎక్కడైనా నేను సిద్ధం. నేనేమీ పారిపోవట్లేదు.. మీలాగా నాపై సీబీఐ కేసులు లేవు.. బెయిల్‌పై లేను. సభకు వచ్చి చర్చించాలని సవాల్ విసురుతున్నా' అని లోకేశ్ అన్నారు.

# గిరిజనులను భయపెట్టేందుకు ప్రతిపక్షం అబద్ధపు ప్రచారం

### 1/70 చట్టం రద్దు చేస్తామనడం పూర్తిగా అవాస్తవం

### గిరిజనుల భూములను కాపాడటం ప్రభుత్వ బాధ్యత: మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

అమరావతి ఆగష్టు,17 : గిరిజనుల భూముల రక్షణకు కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మరియు స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టం చేశారు. 1/70 చట్టాన్ని రద్దు చేస్తామంటూ ప్రతిపక్షం చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని తెలిపారు. గిరిజనులను మభ్యపెట్టి, భయపెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి మాట్లాడుతూ.. గిరిజనుల భూ సంరక్షణ కోసం అమల్లో ఉన్న 1/70 చట్టాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. గిరిజనులు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, వారి భూములకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అసెంబ్లీలో గిరిజనుల సమస్యలపై ప్రశ్నలు వేసి, సమాధానాలు వినేందుకు సభకు రాకుండా బయట గిరిజనులను రెచ్చగొట్టడం ఎంతవరకు సమంజసమని మంత్రి ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో చర్చకు రావాలని సూచించారు."టీచర్లు పాఠాలు చెప్తాం.. గుణపాఠాలు కూడా నేర్పుతాం" అంటూ ర్యాలీలు చేస్తున్న వైసిపి పార్టీ నాయకులు ముందుగా తమ గత పాలనను గుర్తు చేసుకోవాలి అని మంత్రి వ్యాఖ్యానించారు.ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని చెప్పడం చిన్నపిల్లలకు చాక్లెట్ ఇవ్వకపోతే మారాం చేసినట్టుగా ఉందని మంత్రి ఎద్దేవా చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గిరిజన సంక్షేమంపై తీవ్ర నిర్లక్ష్యం జరిగిందని మంత్రి ఆరోపించారు. ఐటీడీఏలను నిర్వీర్యం చేయడంతో పాటు గిరిజనుల కోసం అమలవుతున్న 18 పథకాలను నిలిపివేశారని విమర్శించారు."గురివింద గింజ తన కింద నలుపు ఎరుగదు అన్నట్టు వైసీపీ నాయకులు వ్యవహరిస్తున్నారు" అని మంత్రి అన్నారు. గిరిజనుల సంక్షేమం గురించి మాట్లాడే ముందు గత ప్రభుత్వ హయాంలో గిరిజనులకు జరిగిన అన్యాయాన్ని గుర్తు చేసుకోవాలని సూచించారు.జీవో నెం.3 విషయంలో కూడా వైసీపీ వైఖరిపై మంత్రి ప్రశ్నలు సంధించారు. గిరిజనులు ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని నమ్మకుండా ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని కోరారు.

## భవన నిర్మాణ కార్మికులకు మళ్లీ భరోసా

- 'మన మిత్ర' యాప్ ద్వారా కార్మికుల నమోదుకు అవకాశం
- అసెంబ్లీలో మంత్రి వాసంశెట్టి సుభాష్ వివరణ

అమరావతి, ఆగస్ట్ 17 : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తి భరోసా కల్పిస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంఖ్య ఎందుకు పెరగడం లేదన్న అంశంపై శాసనసభలో మంత్రి వివరణ ఇచ్చారు. 2018-19 నాటికి రాష్ట్రంలో సుమారు 15 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని మంత్రి తెలిపారు. అయితే గత ప్రభుత్వ హయాంలో 1214 మెమో ద్వారా భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమ పథకాలను రద్దు చేయడంతో నమోదు ప్రక్రియ ఒక్కసారిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. 2024లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను తిరిగి పునరుద్ధరించి, వారి జీవితాల్లో కొత్త వెలుగులు తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలతో గత రెండు నెలల్లోనే 6,777 మంది కార్మికులు కొత్తగా నమోదు చేసుకున్నారని వెల్లడించారు.భవన నిర్మాణ కార్మికులు అంటే కేవలం నిర్మాణ రంగంలో పనిచేసేవారే కాదని మంత్రి స్పష్టం చేశారు. రోడ్ల నిర్మాణ పనుల్లో 90 రోజులకు పైగా పనిచేసే కార్మికులు కూడా నమోదు చేసుకునేందుకు అర్హులని, అలాగే మైనింగ్ రంగంలో పనిచేసే కార్మికులు కూడా భవన నిర్మాణ కార్మికుల పరిధిలోకి వస్తారని వివరించారు. అర్హులైన కార్మికులు సులభంగా నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం 'మిత్ర' యాప్ ద్వారా కూడా అవకాశం కల్పించిందని తెలిపారు.భవన నిర్మాణ కార్మికుల నుంచి వసూలు చేసే సెస్ మొత్తంలో 10 శాతం నిధులను స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలకు ఖర్చు చేయాల్సి ఉందని మంత్రి పేర్కొన్నారు. అయితే 2019 - 24 మధ్య వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సెస్‌లో 10 శాతం నిధులను స్కిల్ డెవలప్‌మెంట్‌కు ఖర్చు చేయకపోగా, ఆ నిధులను ఇతర అవసరాలకు మళ్లించిందని అసెంబ్లీ వేదికగా మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు. కార్మికుల సంక్షేమాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే.. కూటమి ప్రభుత్వం తిరిగి సంక్షేమ పథకాలను పట్టాలెక్కించి, అర్హులైన ప్రతి కార్మికుడికి ప్రయోజనం అందేలా చర్యలు చేపడుతోందని మంత్రి స్పష్టం చేశారు

## కరువు మండలాల్లో గ్రామీణ ఉపాధి హామీ పనులు కల్పించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ డిమాండ్.

ఏలూరు, ఆగస్టు 17 : జిల్లావ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం నాడు జిల్లా డ్వామా పీడీ కార్యాలయం లో జిల్లా డ్వామా పిడి వెంకట సుబ్బారావు కు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కృష్ణ డెల్టాలో ఐదు మండలాలు ఏలూరు, పెదపాడు, దెందులూరు, భీమడోలు,పెదవేగి మండలాలకు వ్యవసాయం లేక, ఉపాధి పనులు లేక పేదలు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనుల కోసం దూరప్రాంతాలకు వలసలు పోతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. వలసల నివారణ కోసం తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టం నేడు నిర్వీర్యంగా మారే ప్రమాదం ఏర్పడిందన్నారు. కైకలూరు నియోజకవర్గం నాలుగు మండలాల్లోనూ చేపలు, రొయ్యిలు చెరువులు విచ్చలవిడిగా పెరగడంతో పనులు లేక, వరి వ్యవసాయం లేక, ఉపాధి కోసం పేదలు ఎదురుచూపులు చూస్తున్నారని తెలిపారు. వేలాది కుటుంబాలు అర్ధాకాలితో బ్రతకాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. డెల్టా ప్రాంతంలో ఉపాధి పనులు 125 రోజులు కల్పించాల్సి ఉండగా సరాసరి అత్యధిక గ్రామాల్లో 15 నుండి 30 రోజుల మధ్య జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. మహంకాళిరావు పాల్గొన్నారు.

## 50 ఏళ్లలో గ్రూప్-1 లాంటి స్కామ్ చూడలే

### అసెంబ్లీలో దీనిపై చర్చిస్తాం: సిఎం చంద్రబాబు

అమరావతి,ఆగస్ట17 : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్ -1 అక్రమాలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. తన రాజకీయ జీవితంలో ఇంతటి తప్పిదాన్ని చూడలేదన్నారు. సోమవారం ఏపీ అసెంబ్లీ లాబీల్లో తనను కలిసిన మీడియా ప్రతినిధులతో సీఎం చిట్‌చాట్ చేశారు. తన 50 ఏళ్ల రాజకీయ జీవితంలో గ్రూప్ -1 లాంటి స్కాం చూడలేదని వ్యాఖ్యానించారు. ఆ కుంభకోణంలో ఎంతోమంది మెరిట్ విద్యార్థులు బలి అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అసెంబ్లీలో చర్చిస్తామని అన్నారు. బుధవారం సభలో అన్ని విషయాలు చర్చిస్తామని సీఎం పేర్కొన్నారు. డీఎస్సీలో మహిళా టీచర్లు ఎక్కువమంది ఉన్నారని ప్రస్తావించారు. ఆదివారం విజయవాడలో ఉపాధ్యాయులు నిర్వహించిన ఆందోళనలో వారు బాగా మాట్లాడారని తెలిపారు. ఆత్మాభిమానంతోనే ఆత్మగౌరవం కాపాడుకునేందుకు అంతమంది టీచర్లు వచ్చారని అన్నారు. వారి ఆత్మగౌరవాన్ని వైసీపీ నేతలు దెబ్బతీస్తోండటంతో సహించలేక రోడ్డు ఎక్కారని చెప్పారు. మహిళా టీచర్లకు డీఎస్సీతో, ఆ పక్రియతో ఓ ఎమోషనల్ బాండింగ్ ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## మంత్రుల సరదా సంభాషణ


### మంత్రి సత్యకుమార్‌పై లోకేశ్ సెటైర్లు

అమరావతి,ఆగస్ట17 : ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాల ప్రారంభంలో మంత్రుల మధ్య జరిగిన సరదా సంభాషణ ఆసక్తికరంగా మారింది. ఏపీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ యాదవ్ కమలం పార్టీ కండువాతో శాసనసభలోకి వచ్చారు. ఈ క్రమంలో ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సరదాగా స్పందించారు. 'సత్యగారూ.. మీకెందుకండి ప్రత్యేకంగా పార్టీ కండువా? మీరు బీజేపీ అని లోకమంతా తెలుసు కదా!' అంటూ సరదాగా లోకేశ్ చమత్కరించారు. లోకేశ్ వ్యాఖ్యలకు సీనియర్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కూడా సరదాగా జత కలిశారు. 'అవును సర్.. జాతీయ స్థాయిలో ప్రముఖ నేతల్లో సత్యగారు కూడా ఒకరు' అంటూ సత్యకుమార్‌ను ప్రశంసించారు. దీంతో అక్కడి వాతావరణం మరింత ఆహ్లాదకరంగా మారింది. నంతరం లోకేశ్ మరోసారి సత్యకుమార్‌ను చమత్కరించారు. 'మా పార్టీ వారికి కూడా క్రమశిక్షణ గురించి నేర్పించండి' అంటూ సత్యకుమార్‌ను ఉద్దేశించి లోకేశ్ సరదాగా వ్యాఖ్యానించారు. ఈ సమయంలో పక్కనే ఉన్న టీడీపీ ఎమ్మెల్యే ఒకరు 'పార్టీ ఫస్ట్, సర్!' అని స్పందించారు. దీనికి సత్యకుమార్ యాదవ్ చిరునవ్వుతో సమాధానం ఇచ్చారు. 'నేషన్ ఫస్ట్.. పార్టీ నెక్ట్స్.. సెల్ఫ్ లాస్ట్!' అని ఆయన పేర్కొన్నారు. సత్యకుమార్ చెప్పిన ఈ మాటలు అక్కడున్న మంత్రులు, ఎమ్మెల్యేలను ఆకట్టుకున్నాయి. దీంతో శాసనసభ ప్రాంగణంలో నవ్వులు పూశాయి. సరదా సంభాషణలో రాజకీయ పార్టీల మధ్య ఉన్న స్నేహపూర్వక వాతావరణం, నేతల మధ్య ఉన్న అనుబంధం స్పష్టంగా కనిపించింది. బీజేపీ జాతీయ కార్యదర్శిగా సత్యకుమార్ రాజకీయ ప్రాధాన్యాన్ని అచ్చెన్నాయుడు ప్రస్తావించారు. అయితే, లోకేశ్ తనదైన శైలిలో చమత్కరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్యంగా 'నేషన్ ఫస్ట్.. పార్టీ నెక్ట్స్.. సెల్ఫ్ లాస్ట్!' అనే సత్యకుమార్ వ్యాఖ్య చర్చనీయాంశంగా మారింది. శాసనసభ సమావేశాలు సాధారణంగా రాజకీయ చర్చలు, విధానపరమైన అంశాలతో సాగుతుండగా, ఈ సమయంలో చోటుచేసుకున్న ఈ సరదా సంభాషణ మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య నవ్వులు తెప్పించింది.



## గోగితా చిక్వాడ్జే దర్శకత్వంలో..
# వారణాసి మేకింగ్ వీడియో

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మహేశ్ బాబు, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ వంటి స్టార్ కాస్ట్‌తో తెరకెక్కుతున్న ఈ గ్లోబల్ అడ్వెంచర్‌పై రోజుకో ఆసక్తికరమైన వార్త బయటకు వస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మేకింగ్‌పై ఓ ఇంట్రెస్టింగ్ విషయం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రాజమౌళితో పాటు మరో దర్శకుడు కూడా 'వారణాసి' ప్రాజెక్ట్‌లో భాగమయ్యారనే వార్త ఆసక్తిని పెంచుతోంది. అయితే ఆయన ప్రధాన సినిమాకు దర్శకత్వం వహించడం లేదు. 'వారణాసి' ఎలా రూపుదిద్దుకుంటోంది? రాజమౌళి టీమ్ ఎలాంటి కష్టపడుతోంది? నటీనటులు ఎలాంటి వర్క్‌షాప్స్‌కు హాజరయ్యారు? భారీ సెట్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు ఎలా తెరకెక్కుతున్నాయి? వంటి అంశాలను చూపించే ప్రత్యేక మేకింగ్ డాక్యుమెంటరీని రూపొందించే బాధ్యతను ఆయన తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేకింగ్ డాక్యుమెంటరీ కోసం జార్జియాకు చెందిన దర్శకుడు గోగితా చిక్వాడ్జేను ఎంపిక చేసినట్లు సమాచారం. డాక్యుమెంటరీ చిత్రీకరణలో అనుభవం ఉన్న ఆయన.. 'వారణాసి' ప్రీ-ప్రొడక్షన్ దశ నుంచే తన కెమెరాలతో ఈ ప్రయాణాన్ని రికార్డ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నటీనటుల వర్క్‌షాప్స్, పాత్రల కోసం వారు చేస్తున్న ప్రత్యేక శిక్షణ, భారీ సెట్స్ నిర్మాణం, షూటింగ్ ప్రక్రియ, యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ వంటి అనేక కీలక అంశాలను ఈ డాక్యుమెంటరీలో చూపించనున్నట్లు సమాచారం. సాధారణంగా సినిమా విడుదలకు ముందు లేదా షూటింగ్ చివరి దశలో మేకింగ్ వీడియోలను రూపొందిస్తుంటారు. కానీ 'వారణాసి' విషయంలో మాత్రం సినిమా రూపకల్పన ప్రారంభమైనప్పటి నుంచే మేకింగ్‌ను డాక్యుమెంట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో రాజమౌళి ఆలోచనా విధానం, ప్రీ-ప్రొడక్షన్‌లో ఆయన చేసే ప్లానింగ్, నటీనటుల ప్రిపరేషన్, భారీ స్థాయిలో విజువల్స్‌ను రూపొందించే విధానం వంటి విషయాలను ప్రేక్షకులు మరింత దగ్గరగా చూసే అవకాశం ఉంటుంది. రాజమౌళి సినిమాల మేకింగ్‌కు ప్రత్యేకమైన క్రేజ్ ఉంటుంది. 'బాహుబలి' చిత్రానికి సంబంధించిన మేకింగ్ కంటెంట్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే 'ఆర్‌ఆర్‌ఆర్'కు సంబంధించిన మేకింగ్ వీడియోలు, షూటింగ్ విశేషాలు కూడా సోషల్ మీడియాలో భారీగా వైరల్ అయ్యాయి.




## పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తున్న
# విశ్వనాథ్ అండ్ సన్స్

సూర్య హీరోగా నటించిన తాజా చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్' తెలంగాణ బాక్సాఫీస్ వద్ద ఊహించని రీతిలో దూసుకెళ్తోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకున్న ఈ సినిమా.. తొలి వీకెండ్‌లోనూ అదే జోరును కొనసాగించింది. ముఖ్యంగా నైజాం ఏరియాలో ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి భారీ స్పందన లభిస్తోంది. వీకెండ్‌లో భాగంగా ఆదివారం మూడో రోజు నైజాం ప్రాంతంలో 'విశ్వనాథ్ అండ్ సన్స్' రూ.5.2 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. దీంతో తొలి మూడు రోజుల్లో నైజాంలో ఈ సినిమా మొత్తం రూ.14 కోట్ల గ్రాస్ మార్కును అందుకుంది. మొదటి మూడు రోజుల్లోనే ఈ స్థాయి వసూళ్లు రావడం సినిమాపై ఉన్న క్రేజ్‌ను తెలియజేస్తోంది. దేశవ్యాప్తంగా ఈ చిత్రానికి అత్యుత్తమంగా స్పందించిన ప్రాంతంగా నైజాం నిలిచినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. వీకెండ్‌లో భారీ వసూళ్లు సాధించిన 'విశ్వనాథ్ అండ్ సన్స్'.. సోమవారం నాటికి జీఎస్టీ మినహాయించి బ్రేక్ ఈవెన్ టా÷-గ్గ్÷ట్‌ను అందుకునే అవకాశం ఉందని సమాచారం. ఇదే జోరు వర్కింగ్ డేస్‌లోనూ కొనసాగితే నైజాం డిస్ట్రిబ్యూటర్లకు మంచి లాభాలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే కథ, సూర్య నటన, వెంకీ అట్లూరి దర్శకత్వం సినిమాకు ప్రధాన బలంగా నిలుస్తున్నాయి. విడుదలకు ముందు ఉన్న అంచనాలకు తగ్గట్టుగానే సినిమా ప్రేక్షకుల నుంచి మంచి స్పందనను అందుకుంటోంది. దీంతో రోజురోజుకూ థియేటర్లలో ఆక్యుపెన్సీ పెరుగుతున్నట్లు తెలుస్తోంది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో సూర్యకు జోడీగా మమితా బైజు నటించారు. సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. మొత్తానికి తొలి మూడు రోజుల్లోనే నైజాంలో రూ.14 కోట్ల గ్రాస్ సాధించిన 'విశ్వనాథ్ అండ్ సన్స్'.. రాబోయే రోజుల్లో ఎలాంటి వసూళ్లను నమోదు చేస్తుందో చూడాలి.

# రాముడి సుగుణాలు కనిపించాలంటే

## రావణుడి పాత్ర బలంగా ఉండాల్సిందే: యశ్

కన్నడ స్టార్ యశ్ ప్రస్తుతం 'టాక్సిక్', 'రామాయణ' చిత్రాలతో వార్తల్లో నిలుస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'రామాయణ' గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. రావణుడి పాత్రకి ఎందుకు ఓకే చెప్పారో వెల్లడించగా.. ఆ సమాధానం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. రాముడి మంచితనాన్ని, సుగుణాలను చూపించాలంటే రావణుడి పాత్రలో బాగా నటించాలి. నేను విలన్ పాత్రలకు న్యాయం చేయగలను. మంచి పాత్రలు చేసినా నావంతు ప్రయత్నం తప్పకుండా చేస్తాను. 'రామాయణ' కోసం మేమంతా ఇగోని పక్కన పెట్టాం. బెస్ట్ టీమ్‌తో కలిసి పనిచేస్తున్నాం. రామాయణం గురించి ప్రతి ఒక్కరికీ తెలిసే ఉంటుంది. నేను చిన్నప్పుడు మా తాత చెబితే ఒకలాగా ఊహించుకునే వాడిని. టీవీలో, సినిమాల్లో చూసిన తర్వాత ఆ ఊహ మారింది. అందరికీ తెలిసిన కథైనప్పటికీ దాన్ని కొత్తగా చూపించగలగాలి. అలా అని మతపరమైన భావాలను దెబ్బతీయకూడదు. ఇది చాలా కష్టమైన పని. నా స్నేహితుడు నమిత్ మల్హోత్రా ఈ సినిమా కోసం బాగా రిస్క్ తీసుకుంటున్నారు. ప్రేక్షకులు దీన్ని ఆదరిస్తారని నమ్ముతున్నానని యశ్ పేర్కొన్నారు. నితీశ్ తివారి దర్శకత్వంలో ముస్తాబైన ఈ బహుభాషా చిత్రంలో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్ నటించగా.. సీత పాత్రను సాయిపల్లవి పోషించారు. యశ్ ఇందులో రావణుడి పాత్ర పోషిస్తూనే నమిత్ మల్హోత్రాతో కలిసి నిర్మించారు. ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుండగా.. 'రామాయణ: పార్ట్ 1' ఈ దీపావళికి విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ఇటీవల ట్రైలర్‌ని విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇక, యశ్ మరో సినిమా 'టాక్సిక్'.. ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించిన ఈ మూవీలో కియారా అద్వాణీ, నయనతార, రుక్మిణీ వసంత్, హ్యూమా ఖురేషీ, తారా సుతారియా తదితరులు కీలక పాత్రలు పోషించారు.





# డిసి ఆద్యంతం అద్భుతంగా ఉంది

## నటుడు మహేశ్ బాబు రివ్యూ

లోకేశ్ కనగరాజ్, వామికా గబ్బి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'డీసీ' ఇటీవల విడుదలైన ప్రశంసలు అందుకుంటోంది. తాజాగా స్టార్ హీరో మహేశ్ బాబు 'డీసీ' చిత్రానికి శుభాకాంక్షలు తెలిపారు. ఎక్స్ వేదికగా తన రివ్యూ ఇచ్చారు. చాలా వినూత్నమైన, అద్భుతమైన చిత్రం. చాలా బాగుంది. ప్రతి అంశం నచ్చింది. ఈ సినిమా కోసం వర్క్ చేసిన వారందరికీ అభినందనలని పోస్ట్ పెట్టారు. ఈ పోస్ట్‌ను దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ రీషేర్ చేస్తూ మహేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 'మీ పోస్ట్ నిజంగా చాలా సంతోషాన్నిచ్చింది. మీరు డీసీని చూడటం, దీన్ని అభినందించడం చాలా ప్రత్యేకంగా అనిపిస్తోంది. మీ ప్రేమకు, కామెంట్స్‌కు ధన్యవాదాలు' అని రిప్లై ఇచ్చారు. దర్శకుడిగా తనదైన ముద్రవేసిన లోకేశ్ కనగరాజ్‌లో నటుడు కూడా ఉన్నారు. పలు చిత్రాల్లో ఆయన తళుక్కున మెరిశారు. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రమే 'డీసీ'. ఇటీవల విడుదలై పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. 'డీసీ' చూశాను. సినిమాను ప్రేమించే ప్రతి ఒక్కరూ ఈ చిత్రాన్ని తప్పకుండా చూడాలి. చిత్రబృందానికి అభినందనలు. దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ చాలా గొప్పగా తీశారు. అనిరుధ్ నిజంగా అద్భుతం చేశారు. లోకేశ్ కనగరాజ్ హీరో పాత్రలో ఒదిగిపోయారని అల్లు అర్జున్ ప్రశంసించారు.



## చిరంజీవి పాత్రను ఎలివేట్ చేసేలా బాబీ సినిమా

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మరో క్రేజీ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి మరోసారి కలిసి పనిచేస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. చిరంజీవి కెరీర్‌లో 158వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ మూవీకి సంబంధించిన తాజా అప్‌డేట్ ఇప్పుడు మెగా అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. భారీ యాక్షన్ షెడ్యూల్‌లో భాగంగా కీలకమైన పోరాట సన్నివేశాలను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్స్ రామ్,లక్ష్మణ్ మాస్టర్స్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ఫైటర్లతో ఈ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. సినిమాలో యాక్షన్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉండటంతో ఈ సన్నివేశాలను అత్యంత భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. చిరంజీవి అభిమానులను ఆకట్టుకునేలా యాక్షన్ ఎపిసోడ్స్‌ను డిజైన్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇక ఈ సినిమా నుంచి మరో క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. ప్రస్తుతం జరుగుతున్న యాక్షన్ షెడ్యూల్ పూర్తయిన తర్వాత వచ్చే వారం నుంచి స్పెషల్ సాంగ్ షూటింగ్ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఈ పాటలో చిరంజీవి పూర్తిగా స్టైలిష్ లుక్‌లో కనిపించనున్నారట. ఈ స్పెషల్ సాంగ్ కోసం మెగాస్టార్ లుక్‌ను ఇప్పటికే లాక్ చేసినట్లు సమాచారం. చిరంజీవి ఎనర్జీకి తగ్గట్టుగా పాటను డిజైన్ చేస్తున్నారని, తెరపై ఆయన స్టైలిష్ అవతార్ అభిమానులను మెస్మరైజ్ చేయడం ఖాయమని చిత్ర వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో చిరంజీవి పాత్రను దర్శకుడు బాబీ చాలా ప్రత్యేకంగా డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. మెగాస్టార్ పాత్రలో పలు రకాల వేరియేషన్స్ ఉంటాయని సమాచారం. ఇప్పటివరకు చిరంజీవిని చూడని ఓ కొత్త కోణంలో ప్రేక్షకులకు చూపించాలనే ఉద్దేశంతో బాబీ ఈ కథను సిద్ధం చేసినట్లు టాక్. అదే సమయంలో సినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్‌కు కూడా పెద్దపీట వేస్తున్నట్లు తెలుస్తోంది. యాక్షన్, ఎమోషన్, ఫ్యామిలీ డ్రామాతో పాటు చిరంజీవి స్టైల్, కామెడీ, మాస్ ఎలిమెంట్స్‌ను మేళవించి కథను రూపొందిస్తున్నట్లు సమాచారం.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDl: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDl: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com